

అహ్మదాబాద్: గాంధీ ఆశ్రమంలో రాట్నంపై నూలు వడుకుతున్న నటి హ్యూమా ఖురేషి

ఆంధ్రప్రభ

Estd 1938
www prabhanews com
Journalism first!

సంపుటి: 56 • సంచిక: 127 • గురువారం 17 ఆగస్టు 2017 • హైదరాబాద్ ✱ పేజీలు: 10+12 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం | శ్రీ హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి: బహుళ దశమి, ఉ. 11.03 వరకు, అనంతరం ఏకాదశి; నక్షత్రం: మృగశిర రా. 10.30 వరకు, అనంతరం ఆరుద్ర; అమృతకాలం: మ. 2.20 నుండి 3.50 వరకు; వర్జ్యం: ఉ. 6.51 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుండి 10.50 వరకు, తదుపరి మ. 3.05 నుండి 3.57 వరకు ; రాహుకాలం: మ. 1.30 నుండి 3.00 వరకు; యమగండం: ఉ. 6.00 నుండి 7.30 వరకు

చకచకా... ఉద్యోగాలు!



నెలరోజుల్లో 12వేల పోస్టుల భర్తీ

ఉద్యోగ తెలంగాణ ఆవిష్కారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శంఖారావం పూరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఇచ్చిన హామీకి అనుగుణంగా.. మర్నాడే ఆయన ఉద్యోగ నియామకాలపై నిశిత దృష్టి పెట్టారు. సమీక్ష జరిపారు. అటు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి, ఇటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. నెలరోజుల్లోగా 12వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆదేశాలిచ్చారు. మొత్తం మీద 84వేల ఖాళీల భర్తీకి క్రమపద్ధతిలో నోటిఫికేషన్లు రావాలని హుకుం జారీ చేశారు. అందుకోసం వారంవారం సమీక్షలు జరిపి, పురోగతి సాధించాలని సూచించారు. ఆ సమీక్ష అయిన కొద్దిసేపటికే టీఎస్‌పీఎస్సీ స్పందించింది. మొత్తం 2,345 పోస్టుల భర్తీకి గాను... ఏకంగా తొమ్మిది నోటిఫికేషన్లు జారీ చేసింది. తెలంగాణ నిరుద్యోగికి ఇవన్నీ శుభవార్తలే!!

మొత్తం 84 వేలు భర్తీ చేయాలి

త్వరగా మొదలు పెట్టండి

- విద్యాశాఖ భర్తీల ప్రణాళిక బాధ్యత కడియం శ్రీహరికి
- వారంవారం సీఎస్ వద్ద సమీక్షించాలని టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు
- ఉద్యోగ నియామకాల కోసం శాఖల వారీ కార్యాచరణ
- అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు
- ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం
- న్యాయసమస్యలకు దూరంగా నోటిఫికేషన్లు జారీ చేయండి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నెల రోజుల్లోగా 12వేలకు పైగా పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించారు. అనంతరం మిగతా నోటిఫికేషన్లు జారీ చేసే ప్రక్రియపై దృష్టి పెట్టాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా 84వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నందున శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించవలసిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి నేతృత్వంలోని అధికార యంత్రాంగమంతా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ప్రతి వారానికోసారి వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం కావాలని సూచించారు. అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు నియామకాల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల విద్యాలయాల సంస్థల్లో వేలాది పోస్టులను భర్తీ చేయాల్సి ఉన్నందున వెంటనే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి బాధ్యతలు అప్పగించారు. ఇదే అంశంపై టీఎస్‌పీఎస్సీ చైర్మన్, ప్రధాన కార్యదర్శిలతో పాటు వివిధ కీలక శాఖల ముఖ్య కార్యదర్శులతో బుధవారం సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి

➪ 2వ పేజీలో...

9 నోటిఫికేషన్లు విడుదల..!

2,345 ఖాళీలు భర్తీ చేయనున్న టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖతోపాటు అటవీ శాఖలో ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్సీ) బుధవారం నోటిఫికేషన్లను జారీ చేసింది. వైద్య, ఆరోగ్య శాఖలోని 331 పోస్టులకు ఈ నెల 22 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అటవీ శాఖలోని 2014 పోస్టుల భర్తీకి 21 నుంచి సెప్టెంబర్ 12 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. వైద్య, ఆరోగ్య శాఖ, అటవీ శాఖలోని పోస్టుల భర్తీకి రాత పరీక్షల తేదిలను కూడా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. వీటితోపాటు విద్యార్హతలు ఇతర రిజర్వేషన్లను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. రెండు శాఖల్లోని పోస్టులకు కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సిబిఆర్‌టి) ద్వారా పరీక్షలను నిర్వహిస్తారు. పరీక్షలకు వారం రోజుల

➪ 2వ పేజీలో...

కర్ణాటకలో ఇందిర క్యాంటిన్లు



భోజనం బహు భేష్

- రూ. 10కే లంచ్, రూ. 5కే టిఫిన్ బాగు
- బెంగుళూరులో ఇందిర క్యాంటిన్లు ప్రారంభించి భోజనం చేసిన రాహుల్

3 లో

ఒబామా వ్యాఖ్యలపై లైక్‌ల సునామీ



9

ద్వేషం వద్దు.. ప్రేమే ముద్దు

- పుట్టేటప్పుడు ఎవరూ ఇతరులను ద్వేషిస్తూ జన్మించలేదు
- రంగు, మతం ఆధారంగా వివక్ష చూపటం పుట్టుకతో వచ్చింది కాదు
- ఒబామా ట్వీట్‌కు 29 లక్షల లైక్‌లు 11 లక్షల రీట్వీట్‌లు, 46 వేల కామెంట్లు



నంద్యాల ఉప ఎన్నిక

మహా ఖరీదు!

- పదవీకాలం ఏడాదిన్నరే అయినా సరే హోరాహోరీ
- శృతిమించిన ఎన్నికల ప్రచారం
- వందల కోట్లలో వ్యయం
- నోరెళ్లబెడుతున్న పరిశీలకులు

3 లో

11 ప్రాజెక్టులకు సత్వర మోక్షం



- సాగునీటి ప్రాజెక్టులకు మరింత ఊతం
- నాబార్డు రుణాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.9,020 కోట్ల నిధుల సమీకరణకు ఆస్కారం

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: అనుకున్న సమయానికల్లా సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రాం (ఏఐబీపీ) కింద ఎంపిక చేసిన 99 కీలక సాగునీటి ప్రాజెక్టులతో పాటు ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై)లో భాగంగా చేపట్టిన పలు ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం నాబార్డు ద్వారా 6 శాతం వడ్డీతో రుణాలు అందజేయనుంది. ఇందులో భాగంగా 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ. 9.020 కోట్లు 'ఎక్స్‌ట్రా బడ్జెటరీ రిసోర్సెస్' రూపంలో సమీకరించుకునేందుకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బాండ్లను జారీ చేయడం ద్వారా ఈ నిధులను సమీకరించనున్నారు. పీఎంకేఎస్‌వై పథకంలో తెలంగాణ రాష్ట్రం నుంచి 11 ప్రాజెక్టులున్నాయి. అవి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఫేజ్-2, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్, రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్, పెద్ద వాగు, రాలి వాగు, మత్తడివాగు, కొమురం భీం, పాలెం వాగు, గొల్లవాగు పథకాలు. యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (ఎఐబిపి)లో తలపెట్టిన భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల పథకాలకు తగినంత నిధుల లభ్యత లేక పనులు ముందుకు సాగడం లేదు. 2016-17

➪ 2వ పేజీలో...

సియర్రా లియోన్‌లో ప్రకృతి ప్రకోపం



కొండచరియలు విరిగిపడి

600మంది సజీవ సమాధి

- 500 మృతదేహాలు వెలికితీత
- మృతుల్లో 109 మంది చిన్నారులు
- గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపు
- రంగంలోకి రెడ్‌క్రాస్ సహాయక బృందాలు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- మూడు రోజుల్లో రెండో విపత్తు

9 లో



బోరుబావి నుంచి బాలుణ్ణి బయటకు తీసిన దృశ్యం. (ఇన్‌సెట్‌లో) బాలుడు

మృత్యుంజయుడు

- 10 గంటలు బోరుబావిలో మృత్యువుతో పోరాటం
- క్షణక్షణం ఉత్కంఠ మధ్య సహాయక చర్యలు
- ఫలించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం కృషి
- మృత్యువాత నుంచి బయటపడ్డ రెండేళ్ల చంద్రశేఖర్

8 లో



కుక్క రంగు మారింది!

కాలుష్యమే కారణం

ముంబై: ముంబై సబర్బన్‌లో రంగు మారిన కుక్కలు కనిపిస్తున్నాయి. నవీ ముంబైలోని తలోజా పారిశ్రామిక ప్రాంతంలో అనేక కుక్కలు ఈమధ్య నీలి రంగు చర్మంతో రోడ్ల మీద తిరుగాడుతున్నాయి. నిజానికి వాటి సహజ రంగు అది కాదు. కాని అవన్నీ కొత్త రంగులో సరికొత్తగా కనిపిస్తుంటే అక్కడి స్థానికులు వింతగా చూస్తున్నారు. అక్కడికి సమీపంలోని కసాడి నదిలోని కాలుష్యాల వల్ల వీటి చర్మం రంగు మారిపోయినట్టు చెబుతున్నారు. అక్కడి పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ కంపెనీలు వివిధ రంగుల రసాయన ద్రావణాలను కసాడి నదిలోకి వదులుతున్నాయి. దాంతో ఆ నదిలోని నీరంతా కలుషితమయింది. అదే నీటిలోని అక్కడి కుక్కలు దిగడం..తాగటం చేస్తున్నాయని.. దాని ఫలితంగానే కుక్కల చర్మం రంగు మారిందని జంతు సంరక్షణ విభాగపు అధికారులు చెప్పారు. ఇలా రసాయన వ్యర్థాలను వదులుతున్న ఫ్యాక్టరీల మీద చర్య తీసుకోవాలని మహారాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదులు కూడా అందాయి. కొన్ని సందర్భాల్లో కుక్కలు ఆ ఫ్యాక్టరీల ఆవరణల్లోకి వెళ్లి అక్కడ కనిపించే వ్యర్థాలను తింటున్నాయి. దాంతో కొన్ని కుక్కలు చూపు కోల్పోతున్నాయి. మనుషులే కాకుండా జంతువులు, పక్షులు కూడా ఇలాంటి రసాయన వ్యర్థాల బారిన పడుతున్నాయి.

ఏడాదిలోగా ఇంటింటికీ నీళ్లిస్తాం



నల్లా ఆన్ చేస్తున్న మంత్రి కేటీఆర్

- ఓఆర్ఆర్ శివారు ప్రాంతాలకు కేటీఆర్ హామీ
- అదనంగా లక్షన్నర నల్లా కనెక్షన్ల ఏర్పాటు
- పది లక్షల మందికి లబ్ధి
- తాగునీటి ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ

3 లో

ఔరా..!



ఉత్తర కొరియా అణుదాడి హెచ్చరికలు

అమెరికన్ల బంకర్ల బాట

- భూగర్భంలో నివాసాలకు ప్రాధాన్యం
- నిర్మాణ సంస్థలకు పెరిగిన గిరాకీ
- ప్రపంచ దేశాల ఆంక్షలు బేఖాతర్ చేస్తూ ఉత్తర కొరియా క్షిపణుల పరీక్షలు



కాలిఫోర్నియా: ప్రపంచ దేశాల ఆంక్షలను, అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ వరుస క్షిపణి పరీక్షలు చేస్తున్న ఉత్తర కొరియా తీరుతో అమెరికా ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అమెరికా సరిహద్దు ప్రాంతాల్లో ఉత్తర కొరియా ఎప్పుడు న్యూక్లియర్ బాంబులు వేస్తుందోనన్న భయంతో ప్రజలు బంకర్ల బాటపట్టారు.బాంబుపేలుళ్లు జరిగినా ఎలాంటి హానీ కలగకుండా భూగర్భంలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో తమ ప్రాణాలకు రక్షణ కరువైందన్న భావనలో ఉన్న అమెరికన్లు బంకర్లను

➪ 2వ పేజీలో...



ప్రభుత్వ విప్ గొంగిడి సునీత కూతురు వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు దంపతులు, చిత్రంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, జగదీష్‌రెడ్డి, ఎంపి వినోద్ ఇతర ప్రముఖులు.

లీగల్ సమస్యల్లేకుండా నోటిఫికేషన్లు



- నియామక ప్రక్రియ వేగవంతం
- శాఖల్లో స్పష్టమైన ఖాళీలు సేకరించాలి
- ఖాళీలపై నోటిఫికేషన్లు జారీ చేయాలి
- సీఎస్, టీఎస్‌పీఎస్సీ అధికారులతో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి భేటీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలో 84 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన మరుసటి రోజే సర్కార్ కార్యాచరణను ప్రారంభించింది. ఉద్యోగ నియా మకాలు, వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలపై ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి అధికారులతో సమీక్షనిర్వహిం చారు. వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే ప్రభుత్వానికి అంది ంచేలా చూడాలని కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. స్పష్టమైన ఖాళీల వివరాలు ఉండి విధి విధానాలు రూపొందించి ఉంటే వాటి నియామకానికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫి కేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియను ప్రారంభించేలా చూడాలన్నారు. నియామకాల భర్తీ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌తో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, కార్యదర్శి వాణి ప్రసాద్, ఉన్నత విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి అధర్ సిన్హా, న్యాయశాఖ కార్యదర్శి నిరంజన్‌రావుతో బుధవారం సచివాలయంఆలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. న్యాయ పరమైన అడ్డంకులు నోటిఫికేషన్లు జారీ చేసి వెంటనే ఉద్యోగాలను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారని అందు కనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కడియం అధికారులకు సూచించారు. వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడం కోసం న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా త్వరగా నోటిఫికేషన్లు ఇవ్వడానికి గల మార్గదర్శకాలను రూపొందించాలని సూచించినట్టు సమాచారం. నోటిఫికేషన్లు జారీ చేసిన అనంతరం ఎదురవుతున్న న్యాయ పరమైన ఇబ్బందులతోపాటు ఇతర సమస్యలను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత 10 జిల్లాలను కాస్త 31 జిల్లాలుగా విభజించిన నేపథ్యంలో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఉమ్మడి 10 జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ చేయాలా? లేకపోతే 31 జిల్లాల వారీగా ఇవ్వాలా అనే అంశంపై న్యాయశాఖ తగిన ప్రతిపాదనలు, సలహాలను వెంటనే ప్రభుత్వానికి అందజేయాలన్నారు. శాఖల వారీగా ఖాళీల భర్తీ వివరాలను జాప్యం లేకుండా వెంటనే గుర్తించి ప్రభుత్వానికి అందించేలా చూడాలన్నారు. ఖాళీల భర్తీ కోసం విద్యార్హతలు, రోస్టర్ పాయింట్లను కూడా రూపొందించాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని శాఖలు ఆయా శాఖల్లో ఖాళీలను గుర్తించాయని వెంటనే వాటి వివరాలతోపాటు, నియామకానికి సంబంధించిన విధి విధానాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అందజేయాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వా ప్రధాన కార్యదర్శి అన్ని శాఖల నుంచి ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా ఖాళీల వివరాలను, విధి విధానాలను తెప్పించుకొనేలా చూడాలన్నారు. అందుకు అన్ని శాఖలు సహకరించి నియామక ప్రక్రియను వేగవంతం చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఖాళీల వివరాలను ప్రకటించిన నేపథ్యంలో వాటి నియామకానికి సంబంధించి విధి విధానాలను రూపొందించి వెంటనే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అందజేయాలని సూచించారు.

చకచకా ఉద్యోగాలు!

(మొదటిపేజీ తరువాయి)

దిశానిర్దేశం చేశారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇప్పుడున్న ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని, కొత్త ఉద్యోగాల ప్రక్రియను కూడా మొదలు పెట్టాలని స్పష్టం చేశారు.


రాష్ట్రంలో ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడానికి కొన్ని ప్రతీప శక్తులు కాచుకుని కూర్చున్నాయని, ఉద్యోగ నియాకమాల ప్రక్రియను కూడా కోర్టు కేసుల ద్వారా అడ్డుకుంటున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులకు అవకాశం లేకుం డా నోటిఫికేషన్లు జారీ చేయాలన్నారు. అంతకు ముందుగానే న్యాయశాఖ అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకో వాలన్నారు. ఎవరైనా కోర్టుల్లో కేసులు వేస్తే వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో ముందుగానే ఊహించి జాగ్రత్తలు పాటిం చాలని కేసీఆర్ అధికార యంత్రాంగానికి మార్గనిర్దేశం చేశారు.

టీఎస్‌పీఎస్సీ ద్వారా ఇప్పటికే 58 నోటిఫికేషన్లు విడుదల చేశామని, నియామక ప్రక్రియ కొనసాగుతోందిని ఈ సందర్భంగా ఘంటా చక్రపాణి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు. 5వేల మందికి పైగా వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు జరిగాయని తెలిపారు. మరో నెల రోజుల్లోనే 12వేలకు పైగా నియామకాల ప్రక్రియ ముగుస్తుందన్నారు. న్యాయపరమైన వివాదాలు కొలిక్కి వచ్చినందున త్వరలోనే గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలను ప్రకటిస్తామని చెప్పారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో 84వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉన్నందున పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురుతర బాధ్యత పోషించాలని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా వారికి సూచించారు. కమిషన్‌కు పనిభారం పెరిగినందున అందులో కొత్తగా 90మంది ఉద్యోగులను నియమించుకోవడానికి అంగీకారం తెలిపారు.

సీఎంతో భేటీ అనంతరం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి, కమిషన్‌కార్యదర్శి వాణప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, న్యాయ శాఖ కార్యదర్శి నిరంజన్‌రావు, జీఏడీ ముఖ్య కార్యదర్శి అధర్ సిన్హా తదితరులు ప్రత్యేకంగా సమావేశమై ఉద్యోగ నియామకాలపై చర్చించారు. శాఖల వారీగా పోస్టుల భర్తీకోసం వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది ఏర్పడే ఖాళీలపై కూడా ముందుగానే వివరాలు సేకరించి నియామక ప్రక్రియకు సిద్ధం చేయాలని కడియం శ్రీహరి అధికారులకు సూచించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు లక్షా 12వేలకు పైగా ఉద్యోగాలను నియమించాలన్న లక్ష్యాన్ని సమర్ధవంతంగా ఛేదించాలన్నారు.

వర్షాలతో రైతుల్లో ఉత్సాహం

- వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఇటీవల కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ పంటలను బలోపేతం చేశాయని, రైతుల్లో ఉత్సాహాన్ని నింపాయని వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్థసారధి అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో ఎరువుల అవసరాలు, అందుబాటులో ఉన్న ఎరువుల స్థితిగతులపై వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎం.జగన్మోహన్, ఐఏఎస్, హాకా, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. యాసంగి పంటలకు విత్తనాలు, ఎరువుల అవసరాలు, క్షేత్రస్థాయిలో వాటి అందుబాటుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకూడదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. యాసంగి పంటలకు పంటల వారీగా అంచనాలను, అవసరాలను, ప్రతిపాదనలను ప్రభుత్వానికి సత్వరమే పంపాలని కమిషనర్‌ను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలు, ఎరువులు ఇతర ఉత్పాదకాల విషయంలో కొరత అనేది లేకుండా చూడాలని పార్థసారధి కోరారు.

9 నోటిఫికేషన్లు విడుదల..!

(మొదటి పేజీ తరువాయి)

ముందు నుంచి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అటవీ శాఖలోని పోస్టుల భర్తీకి జనరల్ కేటగిరికి చెందిన అభ్యర్థులకు వయోపరిమితిని పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత తొలిసారిగా నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో తమకు కూడా అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించాలని ప్రభుత్వానికి నిరుద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పోస్టుల వివరాలు

నోటిఫికేషన్	కేటగిరి	పోస్టులు	దరఖాస్తులు	పరీక్ష
40/2017	సివిల్ అసిస్టెంట్ సర్జన్స్	205	22నుంచి సెప్టెంబర్ 15 వరకు	అక్టోబర్ 22
41/2017	డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్	10	22నుంచి సెప్టెంబర్ 15 వరకు	అక్టోబర్ 08
42/2017	ట్యూటర్స్ ఇన్ డిఎంఈ	65	22నుంచి సెప్టెంబర్ 15 వరకు	అక్టోబర్ 14
43/2017	రేడియోలాజికల్ లెక్చరర్స్	06	22నుంచి సెప్టెంబర్ 15 వరకు	అక్టోబర్ 08
44/2017	సివిల్ అసిస్టెంట్ సర్జన్	43	22నుంచి సెప్టెంబర్ 15 వరకు	అక్టోబర్ 08
45/2017	అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్	02	22నుంచి సెప్టెంబర్ 15 వరకు	అక్టోబర్ 08
46/2017	ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్	67	21 నుంచి సెప్టెంబర్ 12 వరకు	అక్టోబర్ 14
47/2017	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్	90	21 నుంచి సెప్టెంబర్ 12 వరకు	అక్టోబర్ 22
48/2017	ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్	1857	21 నుంచి సెప్టెంబర్ 12 వరకు	అక్టోబర్ 29

అమెరికన్ల బంకర్ల బాట

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించుకుంటున్నారు. దీంతో బంకర్లు నిర్మించే వారికి గిరాకీ పెరిగిపోయింది. బాంబు పేలుళ్లను సైతం తట్టుకునే 10 నుంచి 50 ఫీట్ల బంకర్ ధర లక్షా 10వేల అమెరికన్ డాలర్లు పలుకుతోంది. వినియోగదారులకు అనుకూలంగా బంకర్లు నిర్మిస్తే వీటి ధర మరింత పెరుగుతోంది.

బంకర్లు నిర్మించేముందే దానిలో ఉంచేఫర్నీచర్, ఇతర సామాగ్రిని కూడా వాళ్లే సమకూరుస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక ఛార్జీలు వేస్తు న్నారు. ఇప్పటి వరకు టెక్సాస్,ఒరెగాన్, వాషింగ్టన్ ఇతర ప్రాంతాలకు డజన్ల సంఖ్యలో బంకర్లను అమ్మినట్లు నిర్మాణ సంస్థ ప్రతినిధి తెలిపారు.

భయంతోనే బంకర్లు కొంటున్నాం : అమెరికన్లు

అమెరికా-కొరియా మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోనే తాము భూ గర్భంలో బంకర్లు ఏర్పాటు చేసుకుంటున్నామని అమెరికన్లు తెలిపారు.

రెండు దేశాల మధ్య వైరం ముదురుతున్నట్లు వార్తలు గుప్పుమనడంతో డబ్బున్న వాళ్లంతా భూగర్భ నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. బంకర్లలో ఉంటడం తమకు సురక్షితమని భావించే ఈ నిర్ణ యం తీసుకున్నట్లు అమెరికన్లు చెబుతున్నారు.అమెరికా హె చ్చరికలను ఉత్తరకొరియా లెక్కచేయకుండా క్షిపణి ప్రయో గాలు చేయకుండా ప్రవర్తిస్తుండటం..అమెరికాకు చెందిన గువామ్ దీవిపై క్షిపణి ప్రయోగిస్తామని హెచ్చరించడం ఉద్రిక్తలకు దారితీసింది. ఈనేపథ్యంలో అమెరికన్లు భద్రకు అధిక ప్రాధాన్య తనిస్తున్నారు. డబ్బు ఖర్చయిన బతికుంటే చాలన్న భావనతో బంకర్లవైపు పరుగులు తీసున్నారు.

హైదరాబాద్ కలెక్టర్‌గా యోగితా రాణా



హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా యోగితా రాణా నియమితులయ్యారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న రాణాను హైదరాబాద్ కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. హైదరాబాద్ కలెక్టర్‌గా ఉన్న రాహుల్ బొజ్జా దీర్ఘకాలం శిక్షణ నిమిత్తం విదేశాలకు వెళ్ళడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జి కలెక్టర్‌గా జాయింట్ కలెక్టర్‌గా ప్రశాంతిని నియమించింది. నిజామాబాద్ జిల్లా నుంచి రాణాను బదిలీ చేయడంతో ఆ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాణాను ప్రభుత్వం ఉత్తమ కలెక్టర్‌గా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.




న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో నోబెల్ గ్రహీత కైలాస్ సత్యార్థి మర్యాదపూరక భేటీ.

11ప్రాజెక్టులకు సత్వర మోక్షం

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరంలో పిఎమ్‌కెఎస్‌వై - ఎఐబిపి లో భాగంగా నిర్మాణంలో ఉన్న 99 ప్రాజెక్టులను గుర్తించి వాటిని 2019 డిసెంబర్ కల్లా దశల వారీగా పూర్తి చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పి ంచారు. ఈ పథకాలకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు నాబార్డ్‌లో ఒక ప్రత్యేక లాంగ్ టర్మ్ ఇరిగేషన్ ఫండ్ (ఎల్‌టిఐ ఎఫ్)ను ఏర్పాటు చేస్తామని 2016-17 బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు.

2016-17 సంవత్సరంలో నాబార్డు రూ. 9,086.02 కోట్లను లాంగ్ టర్మ్ ఇరిగేషన్ ఫండ్ రూపంలో భాగంగా వివిధ ప్రాజెక్టుల కు విడు దల చేసింది. ఇందులో రూ. 2,414.16 కోట్లు పోలవరం ప్రాజెక్టు కోసం విడుదల చేయగా, మిగతా రూ. 6,671.86 కోట్లు ఇతర రాష్ట్రాలు, కేంద్ర జల సంఘం సమీక్షా సమావేశాలలో అందించిన సమాచారం మేరకు, 18 ప్రాజెక్టులు దాదాపుగా పూర్తయ్యే స్థితిలో ఉన్నాయి. 2017-18లో మరో 33 ప్రాజెక్టులు పూర్తి అయ్యే అవకాశాలున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉండగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ప్రాజెక్టులు పూర్తయిన తరువాత సేద్యపు నీటి వినియోగం దాదాపు 76 లక్షల హెక్టార్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇది దేశ వ్యవసాయ రంగ ముఖచిత్రాన్ని గణనీయంగా మార్చుతుందని ప్రభుత్వం చెబుతోంది. పంటలు పండించే విస్తీర్ణం పెరగడం, పంటల పద్ధతిలో మార్పు, అగ్రో ప్రాసెసింగ్, ఇంకా తదితర అనుబంధ కార్యకలాపాల వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని వెల్లడించింది. తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు రానున్నాయి. గతసంవత్సరం వివిధ జిల్లాలో జరిగిన జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ కమిటీ (దిశ) సమావేశాలలో కేంద్రాన్ని క్రిషి సంచాయ్ యోజన కింద ప్రాజెక్టులకు నిధులు కావాలని కోరుతూ తీర్మాణాలు ప్రవేశపెట్టారు. సంవత్సరం తరువాత కేంద్రం స్పందించడంతో నిధుల విడుదలకు మోక్షం లభించినట్లయింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లా భౌగోళికంగా కీలక స్థానంలో ఉంది. ఈ జిల్లా సాగునీటి అభివృద్ధి జిల్లాకే కాకుండా కింద జిల్లాలకు కూడ చాలా అవసరం. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ వరదకాలువ, శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టు, కాళేశ్వరం ఎత్తిపోతల పథకంత, డాక్టర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ఎత్తిపోతల పథకం, చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు స్టేజ్ -1, 2 లో ఉద్దేశించిన సాగునీటి విస్తీర్ణానికి వాడుతున్న నీటి విస్తీర్ణానానికి మధ్య స్థిరీకరించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుల పూర్తికి, శ్రీరాంసాగర్ స్టేజ్-2 స్థిరీకరణకు మొత్తం 3,773 కోట్లు ఖర్చవుతుందని 2016లో ప్రభు త్వం అంచనావేసింది. ఇందులో 25 శాతం అంటే 943 కోట్లను కేంద్ర సహాయం కింద ఆర్జించడం జరిగింది. క్రిషి సంచాయ్ యోజన కింద ఈ నిధులు త్వరలో విడుదలయ్యే అవకాశం ఉంది. వరదకాలువ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రాణహిత నీటిని తరలించే పథకానికి శ్రీకారం చుట్టింది. క్రిషి సంచాయ్ యోజన కింద ఈ ప్రాజెక్టుకు కూడ కేంద్రం వాటాను కోరే అవకాశాలు ఉన్నాయి.



కీలక పథకాలకు విడుదల చేయడమైంది. అంతేకాక రూ. 924.9 కోట్లు బడ్జెటరీ ప్రొవిజన్ ద్వారా కేంద్ర సహాయం రూపంలో ఇచ్చారు. 2016-17లో రూ. 2,187 కోట్లు నాబార్డ్ సమీకరించింది. 2017-18 లో ఎల్‌టిఐఎఫ్ ద్వారా రూ. 29,000 కోట్ల వరకు అవసర మవుతాయని అంచనా వేసింది. ఇందులో 'ఎక్స్‌ట్రా బడ్జెటరీ రిసోర్సెస్' రూపేణ రూ. 9,020 కోట్లు సమీకరించుకునేందుకు ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా తెలుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాజెక్టులకు నిధుల సమస్య లేకుండా సకాలంలో పూర్తయ్యే అవకాశం ఏర్పడింది.

కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు

ప్రధాన మంత్రి క్రిషిసంచాయ్ యోజన పథకం కింద తెలంగాణ జిల్లాల్లో నిధులు విడుదలకానున్న 11 ప్రాజెక్టుల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇందిరమ్మ వరద కాలువ, ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాల పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఫేజ్ -2 లు ఉన్నాయి. ఇవే కాకుండా వివిధ జిల్లాల పరిధిలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల పథకం, బీమా ఎత్తిపోతల పథకం, పెద్దవాగు, రాలివాగు, మత్తడి వాగు, కొమురం భీం, పాలం వాగు, గొల్లవాగు పథకాలు ఉన్నాయి. కేంద్ర కేబినేట్ కేటాయించిన అదనపు నిధులతో

ఎండుతున్న పంటలు

- వర్షంకోసం ఎదురుచూపులు • అప్పులతో సాగు



పెద్దమందడి, కెఎన్ఎన్ : వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు గొల్ల గోపి సర్వే నెం. 978లో 15 ఎకరాలలో ఆముదం, కందిపంట సాగు చేయడంతో వర్షాలు లేకపోవడంతో ఎండిపోతున్నాయి. దాదాపు రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టామని చేతికొచ్చిన పంట నేలపాలయ్యిందని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం లేక కొంత పురుగుతో పంటనష్టం జరిగిందని రైతు తెలిపారు. వ్యవసాయాధికారి సూచనల మేరకు కంది పంట సాగు చేశామని పురుగు పట్టడంతో పిచికారి చేశామని రైతు తెలిపారు. పెద్దమందడి మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో 16 వేల 800 ఎకరాలు పంటలు సాగుచేయడం జరిగిందని ఎవో మల్లయ్య తెలిపారు. ఇప్పటికి 80 శాతం వర్షాలు లేక ఎండిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. వర్షాలు రాకపోతే ఆరు పంటలు మొత్తం ఎండిపోతాయని ఆయన అన్నారు. 3384 ఎకరాలు మొక్కజొన్న, 339 ఎకరాలు ఆముదం , 479 ఎకరాలు పత్తి, 180 వేరుశనగ, కంది 3399 ఎకరాలు , జొన్న 1180 ఎకరాలు సాగుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయిన కూడా పంట ఎండిపోవడం జరిగిందని రైతు వాపోయాడు. వివిధ గ్రామాలలో రైతులు మొక్కజొన్న, పత్తి, జొన్న, సాగు చేయగా ఎండిపోయిందని రైతుల ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కరవు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని రైతులు ఆరోపించారు.


కన్వర్షన్‌లో కరప్షన్

- డిగ్రీ కాలేజీ కోర్సు మార్పులో అవినీతి
- రూ. కోటిమేర అక్రమాలు
- చేతివాటం ప్రదర్శించిన ఉన్నత విద్యామండలి అధికారి
- విచారణకు ఆదేశం
- రిటైర్ అయినా.. తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్న అధికారి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: డిగ్రీ కాలేజీల్లోని కోర్సుల మార్పు (కన్వర్షన్)లో భారీగా అవినీతి జరిగిం దని కాలేజీ యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. కాలే జీల నుంచి రూ. 1.20 కోట్ల మేరకు అవినీతికి పాల్ప డినట్టు యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. ఆరోపిం చడమే కాదు ఏకంగా ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి సైతం ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విచారణకు ఆదేశించారు. కన్వర్షన్ ప్రక్రియను చేపట్టిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారి జులైలో పదవీ విరమణ చేశారు. ఇప్పుడు ఆ అధికారి తిరిగి ఉన్నత విద్యామండలిలో కొనసాగడం కోసం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

కోర్సుల మార్పుకు 400 కాలేజీలు దరఖాస్తు

కోర్సుల మార్పు కోసం రాష్ట్రంలో ఉన్న 400 ప్రైవేటు కాలేజీలు ఉన్నత విద్యామండలికి దరఖాస్తు చేసుకున్నాయి. వాటిలో ప్రధానంగా బీఏ నుంచి బీకామ్‌కు, బీఏ నుంచి బీఎస్సీకి మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకున్నాయి. బీఏ కోర్సులో చాలా తక్కువమంది చేరుతున్న నేపథ్యంలో బీఏ నుంచి బీకామ్, బీఏ నుంచి బీఎస్సీకి మార్చుకుంటూ ఆయా కాలేజీల యాజమాన్యాలు ఉన్నత విద్యామండలికి దరఖాస్తు చేసుకున్నాయి.



బీఏలో ఒకే గ్రూప్, ఒకే సెక్షన్ ఉన్న వారు కాకుండా రెండు సెక్షన్లు ఉన్న వారు కోర్సు మార్పుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కోర్సు మార్పును ఉన్నత విద్యా మండలి ఆమోదించి, అనుమతి ఇస్తే ఆయా యూని వర్సిటీలు వాటిని అంగీకరిస్తాయి. అందుచేత కోర్సు మార్పు నకు ప్రైవేటు కాలేజీలు ఉన్నత విద్యామండలికి దరఖాస్తు చేసుకున్నాయి. కోర్సుల అనుమతి ఇవ్వాల్సిన ఉన్నత విద్యా మం డలి అధికారి అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

రూ. 5 వేల నుంచి రూ. 40,000 వరకు వసూలు

కోర్సు మార్పునకు ఉన్నత విద్యామండలికి చెంది న అధికారి ఆయా కాలేజీల ఆదాయాన్ని, పేరును బట్టి అమౌంట్‌ను వసూలు చేశారు. చిన్న కాలేజీలు అయితే రూ. 5 వేలు వరకు వసూలు చేశారు. పెద్ద కాలేజీలు, పేరున్న కాలేజీలు, విద్యార్థులు ఎక్కువగా ఉన్న కాలే జీ లకు ఎక్కువ మొత్తంలో రూ. 20,000 నుంచి రూ. 40, 000 వరకు వసూలు చేసినట్టు కాలేజీల యాజ మా న్యాలు చెబుతున్నాయి. యావరేజ్‌గా రూ. 5,000 నుం చి రూ. 40,000 వరకు వసూలు చేశారు.

డబ్బుల వ్యవ హారాన్ని కొన్ని కాలేజీల యాజమాన్యాలు ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్యకు ఫిర్యాదు చేశారు. ఇదే అధికారిపై గతం లోనూ అవినీతి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో విచారణ జరిపి నివేదిక ఇవ్వా లని ఉన్నత విద్యామండలికి లేఖ రాసినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

మళ్లీ రావడానికి ప్రయత్నిస్తున్న అధికారి

ఉన్నత విద్యామండలిలో అకడమిక్ విభాగం బాధ్యతలను నిర్వహిస్తున్న సదరు అధికారి గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా అదే విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జులైలో పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన అధికారి తిరిగి ఉన్నత విద్యామండలిలో కొనసాగడం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆ అధికారిని రెగ్యులర్ అధికారిగా కొనసాగించడం కుదరదు కాబట్టి, అతన్ని కన్సల్టెంట్‌గా నియమించుకునే అవకాశం ఉన్నత విద్యామండలికి ఉంది.

ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు ఇలా కన్సల్టెంట్లుగా కొనసాగుతున్నారు. వారి మాదిరిగానే తిరిగి ఉన్నత విద్యా మండలిలో కొనసాగడానికి ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. కన్సల్టెంట్‌గా తిరిగి కొనసాగిస్తే పాత విభా గంలో అన్ని పనులను చక్కబెడుతూ కొత్తగా వచ్చే అధికారితో నామ మాత్రంగా విధులు నిర్వర్తించే అవకాశం ఉంటుందని, కాలేజీ యాజమాన్యాలు, యాజమాన్య సంఘాలు ఆరోపిస్తున్నాయి.




వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టండి

దక్షిణ కొరియా టెక్స్‌టైల్స్ దిగ్గజాలను కోరిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వరంగల్‌లోని కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ప్రధాన పెట్టుబడిదారులుగా ఉండాలని దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధుల బృందాన్ని ఐటిశాఖ మంత్రి కేటీ రామారావు కోరారు. కొపాతీ చైర్మన్, యంగ్‌వన్ కార్పొరేషన్ అధినేత కిహాక్ సుంగ్, ఆయన బృందంతో మంత్రి బుధవారం సమావేశమయ్యారు. వరంగల్ జిల్లాలో అభివృద్ధి చేస్తున్న కాకతీయ పార్కు స్వరూపం, సౌకర్యాలను కొరియా బృందానికి ఆయన వివరించారు. దాదాపు రెండువేల ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న టెక్స్‌టైల్ పార్కు, దేశీయ పరిశ్రమలతో పాటు అంతర్జాతీయ పరిశ్రమలకు వేదిక కాబోతోందన్నారు. ఈ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే కంపెనీలకు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేనన్ని ప్రోత్సాహకాలు ఇస్తామని కేటీఆర్ అన్నారు. అంతేగాక ఆయా కంపెనీలు కోరుకున్న విధంగా పార్కులో మౌలిక సదుపా యాలు కల్పిస్తామని చెప్పారు. టెక్స్‌టైల్ పార్కులోని పరిశ్రమ ల అవసరాల కోసం ఇక్కడి కార్మికుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఓ శిక్షణా సంస్థను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో అనేక అంతర్జాతీయ కంపెనీలకు తెలంగాణలో నైపుణ్యం కలిగిన కార్మికులు అందుబాటులో ఉంటారని కేటీఆర్ వారికి చెప్పారు. దీంతోపాటు తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక విధానం, ప్రాధాన్యతల గురించి కొరియా ప్రతినిధి బృందానికి మంత్రి వివరించారు. వరంగల్ పార్కులో అవసరమైతే దక్షిణ కొరియా కంపెనీలకు ప్రత్యేకంగా కొంత స్థలాన్ని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.
టెక్స్‌టైల్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తమను ఆకట్టుకుందన్న కిహాన్ సుంగ్ అన్నారు. పార్కుకు అవసరమైన విద్యుత్, కార్మికుల లభ్యత, ప్రోత్సాహకాలను అడిగి తెలుసుకున్నారు.
వరంగ ల్‌లో విమాన సౌకర్యం గురించి మంత్రిని ఆరా తీశారు. దీనిపై స్పందించిన మంత్రి అంతర్జాతీయ స్థాయి యాంకర్ ఇన్వెస్టర్‌లను దృష్టిలో ఉంచుకుని కేంద్రంతో మాట్లాడి త్వరలోనే ఎయిర్‌స్ట్రిప్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిశాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, టెక్స్‌టైల్ శైలజా రామయ్యర్‌తో పాటు ఇతర అధికారులు కూడా ఉన్నారు. రెండు రోజుల పర్యటన కోసం తెలంగాణకు వచ్చిన దక్షిణ కొరియా టెక్స్‌టైల్ ప్రతినిధి బృందం మంత్రితో సమావేశం తర్వాత పరిశ్రమల శాఖ, టిఎస్-ఐఐసి, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ శాఖల అధికారులతో భేటీ అయ్యింది. గురువారం ఒకరోజు మెగా టెక్స్‌టైల్ పార్కుతో పాటు స్థానికంగా ఉన్న పరిశ్రమలను ఈ బృందం పరిశీలిస్తుంది.

హిజ్‌బుల్ ఇక ఉగ్రవాద సంస్థ: అమెరికా



వాషింగ్టన్: పాక్ కేంద్రంగా పని చేస్తున్న హిజ్‌బుల్ ముజాహిద్దీన్ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్‌ని అంతర్జాతీయ ఉగ్రవాదిగా రెండు నెలల క్రితం ప్రకటించిన అమెరికా ఇప్పుడు ఆ సంస్థను విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.ఆ సంస్థ ఆస్తులు,నిధులను స్తంభింపజేసింది. కాశ్మీర్‌లో హిజ్‌బుల్ కార్యకలాపాలు పెరిగిన నేపథ్యంలో అమెరికా ఈ చర్య తీసుకుంది.ఈ సంస్థకు అమెరికాలోనూ,ఇతర దేశాల్లోనూ బ్యాంకుల్లో ఉన్న నిధులను స్తంభింపజేస్తున్నట్టు ప్రకటించింది. గతంలో మాదిరిగా ఈ సంస్థ నిధులు ఎక్కడపడితే అక్కడ దాచుకోవడానికీ, వాపస్ తీసుకోవడానికీ వీలు లేదు. కాశ్మీర్ ప్రజల వాణిని ఈ సంస్థ ప్రతిబింపజేస్తోందంటూ పాక్ నాయకులు ఇప్పటికే పలు సందర్భాలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ రెండేళ్ళ క్రితం కాశ్మీర్‌లో ఎదురు కాల్పుల్లో మరణించిన హిజ్‌బుల్ కమాండర్ బుర్హాన్ వనీని అమరజీవిగా అనేక సందర్భాల్లో అభివర్ణించారు.అతడి స్థానే కమాండర్‌గా నియమితుడైన ఉగ్రవాది ఇటీవల ఎదురు కాల్పుల్లో మరణించాడు.ఈ సంస్థను ఆర్థికంగా బలహీన పర్చడం కోసమే అమెరికా విదేశాంగ శాఖ ఈ తాజా ప్రకటన చేసింది.

నంద్యాల ఉప ఎన్నిక మహా ఖరీదు!

- పదవీకాలం ఏడాదిన్నరే
- అయినాసరే.. హోరాహోరీ
- శృతిమించిన ప్రచారం
- సానుభూతిపవనాలతో తెదేపా
- రాజకీయ విలువల కోసం వైకాపా
- వందల కోట్లల ఎన్నికల వ్యయం
- నోరెళ్లబెడుతున్న పరిశీలకులు





నంద్యాల నుంచి ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల ఉపఎన్నిక దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంతవరకు దేశంలో ఏ ఉపఎన్నికపైనా దేశంలో చర్చలుజరగలేదు. ఇంతగా ఆకర్షించిన ఎన్నికల ప్రచారం కూడా ఇదివరెకన్నడూ సాగలేదు. ఇది కేవలం ఒక అసెంబ్లీ స్థానం కోసం జరుగుతున్న హోరాహోరీ యుద్ధంలా లేదు. అధికార, ప్రతిపక్షాలు రెండూ దీన్ని ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నాయి. ఎవరు గెల్చినా పదవీ కాలం ఏడాదిన్నరలోపే. అయినా సరే ఇందులో గెల్చితీరాలన్న పట్టుదలను ప్రధాన పార్టీలు రెండూ ప్రదర్శిస్తున్నాయి. ఇందుక్కార ణం గత మూడున్నరేళ్ళ రాష్ట్ర ప్రగతిపై ప్రజల రిఫరెండెంగా ఈ ఎన్నికల ఫలితాల్ని విశ్లేషించ గలిగే వీలుండడం.
నవనందుల ఆలయాల మధ్యనున్న నంద్యాల నియోజకవర్గం ఆదినుంచి రాజకీయం గాసంచలన మే. దేశంలోని మరే స్థానానికీలేని ప్రత్యేకత నంద్యాలకుంది. దేశానికి అధ్యక్షుడ్ని, ప్రధానిని కూడా అందించిన ఘనత నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానిదే. ఆరవ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి నంద్యాల లోక్‌సభ స్థానం నుంచేగెలుపొందారు. అప్పటి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 42సీట్లలో ఒక్కటంటే ఒకటే జనతాపార్టీకి దక్కింది. అది నంద్యాల లోక్‌సభ స్థానం. ఇక్కడ్నుంచి గెలుపొందిన నీలం సంజీవరెడ్డి ఏకంగా రాష్ట్రపతై కూర్చున్నారు. అలాగే పివి నరసింహారావు ప్రధానిహోదాలో ఇక్కడ్నుంచి బరిలో దిగారు. రికార్డుస్థాయి మెజార్టీ తో విజయం సాధించారు. నంద్యాలకు అకుంఠిత చారిత్రక నేపథ్యం కూడా ఉంది. విజయనగర సామ్రాజ్యంలో నంద్యాల ప్రాంతం అత్యున్నత సిరిసంపదల్తో బాసిల్లింది. అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా ఇది విరాజిల్లింది. కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పేరొందింది. స్వతంత్ర సమరంలోనూ నంద్యాల కీలకపాత్ర పోషించింది. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ తదితరులు స్వతంత్ర పోరాట సమయంలో నంద్యాలలో పర్యటించారు. అలాంటి నంద్యాలలో సిద్ధాంతాలకు పాలనాపటిమకు, సానుభూతి, వారసత్వాలకు మధ్య ఇప్పుడు పోరు జరుగుతోంది. మూడున్నరేళ్ళ తన పాలనా విధానాలకు ప్రజల ఆమోదం పొందాలని అధికార పక్షం తహతహ లాడుతుంటే రానున్న మహాసంగ్రామానికి నంద్యాల విజయంతోనే సమరసంఖం పూరించా లని ప్రధాన ప్రతిపక్షం ఉత్సాహం కనబరుస్తోంది. ఇప్పటికే ఇక్కడ జరుగుతున్న ప్రచారం శృతిమించింది. సిద్ధాంతాలు, విధానాల స్థాయి నుంచి వ్యక్తిగత దూషణల వరకు చేరింది. అధికార, ప్రధాన ప్రతిపక్షాల మధ్య సవాళ్ళు, ప్రతిసవాళ్ళు నిత్యకృత్యమయ్యాయి. సాను భూతిపవనాలను ఓట్లరూపంలోకి మార్చుకు నేందుకు తెలుగుదేశం ప్రయత్నిస్తోంది. విలువ ల్తో కూడిన రాజకీయాలో ప్రజల మెప్పుపొం దాలని వైకాపా ఉత్సాహపడుతోంది. తానధికా రంలోకొస్తే చేపట్టబోయే నవరత్న కార్యక్రమాలకు నంద్యాల ప్రజల ఆమోదం కావాలంటూ జగన్‌పరితపిస్తున్నారు. ఇన్నాళ్ళు గా రాష్ట్ర పునర్‌నిర్మాణానికి చేస్తున్న కృషికి ప్రజలు ప్రోత్సాహమివ్వాలంటూ చంద్రబాబు కోరుతు న్నారు. యువతతో పాటు గ్రామీణ ప్రాంతాల్ని లక్ష్యంగా చేసుకుని ప్రచారం సాగుతోంది. అభ్య ర్థుల గుణగణాలు, స్థానిక పరిస్థితులకంటే కూ డా ప్రధాన పార్టీల ప్రచారమే ఓటర్లపై అధికంగా ప్రభావం చూపుతోంది. కేవలం ఏడాదిన్నర కాలపరి మితున్న పదవి కోసం ఇంతటిస్థాయిలో ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడ్డం స్థానికుల్ని కూడా తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అలాగే ఇరుపార్టీలు వందలకోట్లలో వ్యయం చేస్తున్నాయి. డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతు న్నాయి. దేశంలోనే దీన్నొక అత్యంత వ్యయభరిత ఎన్నికగా మార్చేస్తు న్నాయి. ఢిల్లీ నుంచొచ్చిన రాజకీయ ఎన్నికల పరిశీలకులు కూ డా ఇక్కడి వ్యయాన్ని చూసి నోరెళ్ళబెట్టారు. నంద్యాల ఎన్నిక ఫలితాలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌నే కాదు.. మొత్తం భారత రాజకీయ వ్యవస్థపైనే ప్రభావం చూపుతుందని పరిశీలకులు విశ్లేషిస్తు న్నారు. ఇది రానున్న కాలంలో జరిగే ఎన్నికల తీరును సమూలంగా మార్చేసే అవకాశాలున్నా యని పేర్కొంటున్నారు.

జూన్ నాటికి తుపాకులగూడెం ప్రాజెక్టు


- ఎస్సారెస్పీ రెండోదశ కూడా అదే సమయానికి
- అధికారులకు, ఏజెన్సీలకు మంత్రి హరీశ్ డెడ్‌లైన్
- ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష



హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేవాదుల ఆయకట్టు స్థిరీకరణకు ఉద్దేశించిన తుపాకులగూడెం ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ రెండోదశ ప్రాజెక్టు జూన్ 2018నాటికి పూర్తిచేయాల్సిందేనని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు అధికారులు, వర్కింగ్ ఏజెన్సీలకు డెడ్‌లైన్ విధించారు. బుధవారం జలసౌధలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండోదశ, తుపాకుల గూడెం ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించిన ఆయన ఈ సందర్భంగా అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. తుపాకుల గూడెం ప్రాజెక్టు పూర్తయితేనే పదినెలల పాటు దేవాదుల పంపులు నిరంతరాయంగా పనిచేస్తాయన్నారు. తుపాకులగూడెం వల్ల దేవాదుల ప్రాజెక్టు 6లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. ఎస్సారెస్పీ రెండోదశ ద్వారా పూర్వ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని కరువుపీడిత ప్రాంతాల్లో 4లక్షల ఎకరాలకు సాగునీరందించే పనులు మరింత వేగవంతం చేయాలని హరీష్ కోరారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2కింద మొత్తం 1321కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఆయాప్రాంతాల్లో సాగునీటిని అందించేందుకు ఈ మరమ్మత్తుపనులను పూర్తిచేసి ఫీల్డ్‌ఛానల్స్ అన్నింటినీ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ పథకంతో పూర్వ నల్లగొండ జిల్లాలో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,13,175ఎకరాలకు, ఖమ్మం జిల్లాలో పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాలలో 75,262ఎకరాలకు , వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, పాలకుర్తి, డోర్నకల్ నియోజకవర్గాలలో 1,09,512 ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి గుర్తుచేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు చివరిభూములకు సాగునీరు అందించాలని సిఎం కెసిఆర్ నడుంబిగించారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంఎల్ఎలు, ఎంపిల సహకారం తీసుకుని బాటిల్‌నెక్స్ సమస్యలు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎల్ఎండికి దిగువ, ఎగువ ప్రాంతాల్లో కాల్వల్లో నీటిప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. శ్రీరాంసాగర్ నీరు ఇప్పటిదాకా చూడని జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఈఎన్‌సి మురళీధర్, ఈఎన్‌సి అడ్మిన్ నాగేందర్ రావు, వివిధ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడాదిలోగా ఇంటింటికీ నీళ్లిస్తాం


- ఓఆర్ఆర్ శివారు ప్రాంతాలకు మంత్రి కేటీఆర్ హామీ
- అదనంగా లక్షన్నర నల్లా కనెక్షన్లు
- పది లక్షల మందికి లబ్ధి
- తాగునీటి ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ



హైదరాబాద్, కెఎన్ఎన్: ఏడాదిలోగా అర్బన్ మిషన్ భగీరథ ప్రాజెక్టును పూర్తి చేసి ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న శివారు ప్రాంతాలకు తాగునీటిని అందిస్తామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కె.తారక రామారావు హామీ ఇచ్చారు. రూ. 628 కోట్లతో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పైలాన్‌ను మేడ్చల్ జిల్లా కొంపల్లిలోని సెంట్రల్ పార్క్‌లో మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఆ తర్వాత హడ్కో ప్రాజెక్టు కింద షాపూర్‌లో నిర్మించిన ఆరు మిలియన్ లీటర్ల రిజర్వాయర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు ద్వారా పది లక్షల మంది దాహార్తిని తీర్చనున్నట్లు చెప్పారు. దీనిద్వారా ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 183 గ్రామాలతో పాటు ఏడు మున్సిపాలిటీలకు మంచినీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి గ్రామాల్లో లక్షా 50వేల నూతన కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో 410 రిజర్వాయర్లు, 285 కిలోమీటర్ల మెయిన్ ట్రంక్, 1712 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ పైపు లైను విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఓ.ఆర్.ఆర్ గ్రామాల్లో రోజుకు ఏడు మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తయితే రోజుకు 30 మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. జీహెచ్ఎంసీలో విలీనమైన 13 మున్సిపాలిటీలకు మంచినీటిని అందించేందుకు 1900 కోట్లతో చేపట్టిన హడ్కో ప్రాజెక్టు పనులను రికార్డు సమయంలో పూర్తిచేసిన జలమండలి అధికారులను మంత్రి అభినందించారు. గరంలో 30 లక్షల విలువ చేసే ఇంటిని ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇస్తున్నది. ఏడాదిలోగా లక్ష డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి చూపిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 65 వేల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 18వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సమస్యకు పక్కా ప్రణాళికతో పరిష్కరించడానికి ముందుకు సాగుతున్నారని తెలిపారు. బీసీలలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంబీసీ కార్పొరేషన్ ద్వార వెయ్యి కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు చామకూర మల్లారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, జలమండలి ఎండీ దానకిషోర్, జెడ్‌పి ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటికీ కటకటేనా?

- శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో అడుగంటిన జలాలు
- నీటి విడుదలపై ఎటూ తేల్చని కర్నాటక
- పరిస్థితిని సమీక్షిస్తున్న సీఎం కేసీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: వర్షాల సీజన్ ముగిసేదశకు చేరుతున్నా.. ఇప్పటికి రాష్ట్రంలోని కీలకప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు చుక్కనీరు చేరకపోవ డంపై రైతాంగం తీవ్ర ఆందోళనగా ఉంది. సాగునీరే కాకుండా తాగునీటికీ కటకట ఏర్పడుతోంది. పరిస్థితి తీవ్రతను గుర్తించే.. కనీసం తాగునీటి కోసమైనా 15టిఎంసిల నీటిని విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం కర్ణాటకకు విజ్ఞప్తిచేసింది. రాష్ట్ర నీటిపారు దల శాఖా మంత్రి హరీష్‌రావు స్వయంగా కర్ణాటక మంత్రితో ఫోన్‌లో మాట్లాడడంతో పాటు అధికారుల ద్వారా లేఖ కూడా పంపారు. దీనిపై కర్ణాటక ప్రభు త్వం సానుకూలంగా స్పందించినా.. కర్ణాటకకు ఎగు వ నుండి వరద రాకపోవడం, వర్షాలు తగ్గుముఖం పట్టడంతో విడుదలపై మౌనం దాల్చింది. నాలుగు రోజుల కిందట ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి సిద్దరామయ్య అధ్యక్ష తన కృష్ణాభాగ్య జల నిగమ్ బోర్డు భేటీలో నీటివిడుదలపై ఏ నిర్ణయం తీసుకోకపో వడంతో విడుదలకు సంబంధిం చిన ఆశలు అడుగంటాయి. తాజా పరిస్థితు లపై ముఖ్య మంత్రి కెసిఆర్ అధికార యంత్రాం గంతో చర్చిస్తున్నారు. నీటి సమస్య తలెత్తితే.. ప్రత్యామ్నా యంగా ఎలా సర్దుబాటు చేయాలి.. తాగునీటి సమస్య రాకుండా ఏఏ చర్యలు తీసుకోవాలి.. వంటి అంశాలపై నీటిపా రుదల రంగ నిపుణులతో ఆయన చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ నేతలు డికె అరుణ, పొంగు లేటి సుధాకర్ రెడ్డిలు కూడా నీరు విడుదల చేయాలని కర్ణాటక మంత్రికి ఫోన్‌చేసి మాట్లాడగా, పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి లేఖ కూడా రాశారు. అయినా నీటివిడుదలపై స్పష్టమైన హామీలేదు. కర్ణాటకలో ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సిద్దరామయ్య ఉండగా, ఆయనతో చర్చలు జరిపితే రాజకీయంగా ఎలాంటి ప్రభావం ఉంటుందన్న చర్చ జరుగుతోంది. గతంలో కాంగ్రెస్ నేతలు స్వయంగా కర్ణాటక వెళ్ళి నీటిని విడుదల చేయమని కోరారు. ఇపుడు లేఖలు, ఫోన్‌లకే పరిమితమయ్యారు. ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో నీరు కనిష్టమట్టం కంటే దిగువకు చేరగా, కర్ణాటక కనికరించకుంటే హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడనుంది. ఇప్పటికే నాగార్జునసాగర్ కింద ఖరీఫ్ ఆశలు అడుగంటగా, చుక్కనీరు కూడా చేరకుంటే.. ఈ ఏడాది తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడు తాయన్న ఆందోళన నెలకొంది. ప్రస్తుతం శ్రీశైలంలో 215టిఎంసిలకు గాను కేవలం 19.78టిఎంసిల నిల్వలు మాత్రమే ఉన్నాయి. 778 అడుగుల నీటిమట్టానికి నిల్వలు పడిపోవడంతో నీటి విడుదలకు ఎపి అంగీకరించేపరిస్థితి లేదు. దీంతో సాగర్‌కు ప్రవాహాలు కరువై నీటి నిల్వ తగ్గుతోంది. ప్రస్తుతం నీటి నిల్వ 500.4అడుగుల నీటిమట్టానికి పడిపోయిం ది. ఈ జలాలతో అక్కంపల్లి, ఉదయస ముద్రం రిజర్వాయర్ల ద్వారా ఐదారు రోజులకు మించి నీటిసర ఫరా చేసే అవకాశాల్లేవు. ప్రస్తుతం ఉదయస ముద్రంలో 0.1టిఎంసి, అక్కంపల్లిలో 0.14టిఎంసిల లభ్యత మాత్రమే ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నారాయణపూర్ జలాశయం నుండి 15టిఎంసిలు విడుదల చేయాలని కోరింది. తొలుత సానుకూలం గానే స్పందించినా అధికారులతో చర్చించాక విడుదలపై మనసుమార్చుకుంది. ఇపుడు కర్ణాటక సిఎం సిద్దరామయ్య సానుకూలంగానే స్పందిస్తేనే.. కనీసం తాగునీటి కష్టాలైనా తీరుతాయి. సాగునీటిపై ఆశలు అడుగంటిన తరుణంలో తాగునీ టి కోసం కర్ణాటకకు మరోసారి విజ్ఞప్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.


భోజనం బహు భేష్

- రూ.10కే లంచ్, రూ.5కే టిఫిన్ బాగు
- బెంగళూరులో ఇందిర క్యాంటిన్లు
- ప్రారంభించి భోజనం చేసిన రాహుల్

బెంగళూరు: తమిళనాడులో అమలవుతున్న అమ్మ క్యాంటీన్ల తరహాలోనే కర్నాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వం ఇందిర క్యాంటీన్లను ప్రారంభించింది. పేదలకు తక్కువ ధరకే రుచికరమైన భోజనాన్ని అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'ఇందిర క్యాంటీన్'లను కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ బుధవారం ప్రారంభించారు. మెట్రోపాలిటన్ నగరమైన బెంగళూరులో ఇక రూ.10కే భోజనం, రూ.5కు అల్పాహారం లభించనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బృహత్ బెంగళూరు మహానగర పాలిక(బీబీఎంపీ) బెంగళూరు నగరంలో మొత్తం 101 క్యాంటీన్లను నిర్మించింది. జయనగర్‌లోని కనకనపాల్య వద్ద ఏర్పాటుచేసిన క్యాంటీన్‌ను ప్రారంభించిన రాహుల్ వెంట కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రులు, బెంగళూరు మేయర్ సహా పలువురు నేతలు ఉన్నారు. రిబ్బన్ కట్ చేసిన అనంతరం లోపలికి వెళ్లిన రాహుల్.. క్యాంటిన్‌లో కలియతిరిగి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.మార్చి బడ్జెట్ సమావేశాల్లోఆగస్టు 15 నాటికి ఇందిర క్యాంటీన్లను ఏర్పాటుచేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నట్లుగానే పథకాన్ని ప్రారంభించారు. బెంగళూరు సిటీలో 198 క్యాంటీన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసిన బీబీఎంపీ నిర్ణీత గడువులోగా 101 క్యాంటీన్లను మాత్రమే పూర్తిచేసింది. ఉదయం 7:30 నుంచి రాత్రి 7:30 వరకూ తెరిచి ఉండే 'ఇందిర క్యాంటీన్'లలో రూ.5కే అల్పాహారం, రూ.10కే భోజనాన్ని అందిస్తారు. గతంలో ఉత్తరాఖండ్‌లోనూ నాటి కాంగ్రెస్ సీఎం హరీశ్ రావత్ 'ఇందిర భోజనశాల' పేరుతో ఈ తరహా క్యాంటీన్లను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.

కరుణానిధికి అస్వస్థత

చెన్నైలోని కావేరీ ఆస్పత్రిలో చికిత్స



చెన్నై: డీఎంకే అధినేత కరుణానిధి ఆరోగ్యం మరోసారి క్షీణించింది. బుధవారం తెల్లవారుజామున కుటుంబసభ్యులు ఆయన్ను చెన్నైలోని కావేరీ ఆస్పత్రికి తరలించారు. ఒక్కసారిగా అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యుల్లోనూ, పార్టీలోనూ ఆందోళన మొదలైంది. శ్వాసకోస సమస్య వల్లే ఆయనను ఆస్పత్రిలో చేర్చారని విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. అయితే ఆయన శరీరంలో అమర్చిన కృత్రిమ అన్న వాహికను మార్చేందుకు ఆస్పత్రిలో చేర్పించారని కావేరీ ఆస్పత్రి యాజమాన్యం పత్రికా ప్రకటన విడుదల చేసింది. గతేడాది డిసెంబర్‌లో కూడా కరుణానిధి శ్వాసకోస సమస్యలతో చికిత్స తీసుకున్న వియషం పాఠకులకు తెలిసిందే. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో ఆయన కావేరీ ఆస్పత్రిలోనే చికిత్స పొందారు.

మృత్యుంజయుడు

- 10 గంటలు బోరుబావిలో మృత్యువుతో పోరాటం
- క్షణ క్షణం ఉత్కంఠ మధ్య సహాయక చర్యలు
- ఫలించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం కృషి
- ప్రాణాలతో బయటపడ్డ రెండేళ్ల చందు
- బాలుడిని పరామర్శించిన మంత్రి కామినేని శ్రీనివాస్



అమరావతి, ఆంధ్రప్రభ: ఎన్డీఆర్ ఎఫ్ బృందం శ్రమ.. కన్నవారి ప్రార్థనలు.. అధికారులు, గ్రామస్తుల ఎదురుచూపులు ఫలించాయి. ఎన్ని నోములు నోచిందో.. ఆ తల్లి దక్కడనుకున్న ఆ బిడ్డ నవ్వుతూ తిరిగొచ్చాడు. బోరు బావి మృత్యుగోడల నుంచి మృత్యుంజయుడై తల్లి ఒడి చేరాడు. క్షణం క్షణం ఉత్కంఠ మధ్య సుమారు 10 గంటలపాటు సహాయక చర్యలు కొనసాగించిన సిబ్బంది, అధికారులు పసివాడికి పునర్జన్మచ్చే ప్రయత్నంలో విజయం సాధించారు. గుంటూరు జిల్లా ఉమ్మడివారం గ్రామంలో మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో బోరు బావిలో పడిన రెండేళ్ల బాలుడు చంద్రశేఖర్ మృత్యుంజయుడై తిరిగి వచ్చాడు. ప్రభుత్వ యంత్రాంగం కృషితో క్షేమంగా బతికి బయటపడ్డాడు. మృత్యు కుహరం నుంచి బయటకు తీసిన చిన్నారికి వెంటనే సహాయక బృందం నీరు తాగించి, అనంతరం 108 వాహనంలో వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.
బోరు బావిలో పడ్డ చంద్రశేఖర్‌ను సురక్షితంగా బైటకు తీసేందుకు సుమారు 400 మంది సిబ్బంది పది గంటలపాటు కంటికి కునుకు లేకుండా శ్రమించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బాలుడు బోరు బావిలో పడిన వెంటనే సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసు, వైద్య బృందం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఘటనాస్థలికి చేరుకుని ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించి రెస్క్యూ ఆపరేషను మొదలు పెట్టారు. తొలుత బాలుడు 15 అడుగుల లోతులో ఉన్నట్లు గుర్తించారు. బాలుడ్ని రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానంతో బయటకు తీసేందుకు ప్రయత్నం చేశారు. అది విఫలం కావడంతో బావికి సమాంతరంగా 20 అడుగుల గొయ్యి తవ్వారు. పది అడుగులు తవ్వేసరికి బండరాయి అడ్డు రావడంతో యంత్రాలతో డ్రిల్లింగ్ చేశారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు బాలుడు మరింత లోతుకు జారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందులో భాగంగా 20 అడుగుల వద్ద బోరు బావి రంధ్రాన్ని మూసివేశారు. ఎప్పటికప్పుడు బాలుడ్ని కదలికలను గుర్తిస్తూ పై నుంచి ఆక్సిజన్ పంపుతూ, ఎలాంటి ముప్పు వాటిల్లకుండా జాగ్రత్త పడ్డారు. సహాయక చర్యలు కొనసాగిస్తూనే వైద్య బృందాలను ఘటనాస్థలిలో మోహరించారు. బుధవారం తెల్లవారుజా మున సుమారు 3 గంటల ప్రాంతంలో చందును రక్షించగలిగారు.ఘటనా స్థలిలో మంత్రి పత్తిపాటి, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగారావు సహాయక చర్యలు పర్యవేక్షించారు. బాలుడ్ని రక్షించడంలో కృషి చేసిన కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు, ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ ఆపరేషన్లో పాల్గొన్న వారందరికీ మంత్రి పత్తిపాటి, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, బాలుని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి కామినేని పరామర్శ

జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాలుడు చంద్రశేఖర్‌ను వైద్యారోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం, జిల్లా అధికార యంత్రాంగం సమష్టి కృషి కారణంగా బాలుడు సురక్షితంగా బయటపడ్డారన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులతో సమీక్షించారన్నారు. ఇలాంటి ఘట నలను పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుం టామన్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని జీజీహెచ్ నుంచి విడుదల చేయనున్నట్లు మంత్రికామినేని వెల్లడించారు.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

గురువారం 17 ఆగస్టు 2017

జెండా పండుగలోనూ రాజకీయమేనా?

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, విద్యా సంస్థలూ, ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎవరు ఆవిష్కరించాలనే అంశంపై నియమ నిబంధనలు, విధి విధానాలు చాలా కాలంగా అమలులో ఉన్నాయి. అందుకు భిన్నంగా ఎవరు చేసినా అది ప్రోటోకాల్ ఉల్లంఘనవుతుంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు ఆ అవకాశం ఇవ్వడం వల్ల అదే జిల్లాకు చెందిన మంత్రులు సొంత జిల్లా కేంద్రాల్లో పతాకావిష్కరణచేసే అవకాశాన్ని కోల్పోవడం మనం చూస్తున్నాం. విద్యా సంస్థల్లో జాతీయ పతాకావిష్కరణ ఆయా సంస్థల అధిపతులే నిర్వహించాలన్న ఆదేశాలు ఉన్నప్పటికీ, సంఘ్ పరివార్ అధినేత (ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్) మోహన్ భగవత్ కేరళలోని పాలక్కాడ్ జిల్లాలోని ఒక పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సంఘటన వివాదాస్పదమైంది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఆదేశాలు జారీ అయ్యాయి. విద్యాసంస్థల్లో వాటి అధిపతులు మాత్రమే పతాకావిష్కరణ చేయాలనీ, జాతీయ గీతాన్ని ఆలపించాలని ఆ ఆదేశంలో స్పష్టంగా పేర్కొన్నారు. కేరళలో అందుకు భిన్నంగా జరిగింది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించింది సంఘ్ పరివార్ స్థానిక నాయకులైతే పెద్దగా పట్టించుకోనవసరం లేదు. సాక్షాత్తూ సంఘ్ పరివార్ అధినేత ఆ పాఠశాలలో పతాకావిష్కరణ కోసం ప్రత్యేకంగా అక్కడికి వెళ్ళడం వెనుక వేరే ప్రయోజనం ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కేరళలో సంఘ్ పరివార్ శక్తులు బలం పుంజుకోవడానికి గడిచిన కొద్ది నెలలుగా ప్రయత్నిస్తున్నాయి. వారి యత్నాలను రాష్ట్రంలో అధికారంలో ఉన్న మార్క్సిస్టు పార్టీ సహజంగానే వ్యతిరేకిస్తోంది. ఇరు వర్గాల మధ్య తరచూ ఘర్షణలకు పరాకాష్టగా ఇటీవల రాజేష్ అనే ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సంఘ్ పరివార్ తన సత్తాను చూపేందుకు ఇటీవల రాష్ట్రంలో పలు సమావేశాలను నిర్వహించింది. ఇప్పుడు మోహన్ భగవత్ నిబంధనలను ఉల్లంఘించి ఒక పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడాన్ని ఈ కోణం నుంచే చూడాలి. కేరళలో సంఘ్ పరివార్‌కి బలం ఉన్న ప్రాంతాలు ఇంకా ఉన్నాయి. తమ బలాన్ని ప్రదర్శించడానికి ఒక పాఠశాలనే భగవత్ ఎందుకు ఎంచుకున్నారన్న ప్రశ్నకు సంఘ్ పరివార్ నుంచి సహేతుకమైన సమాధానం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం పెత్తనం ఏమీ లేదనీ, రాష్ట్రాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు తమ ప్రభుత్వం ఎటువంటి అవరోధం కలిగించడం లేదనీ, సహకార సమాఖ్య (కోఆపరేటివ్ ఫెడరలిజం) ను తమ ప్రభుత్వం తుచ తప్పకుండా పాటిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట బురుజుల నుంచి చేసిన ప్రసంగంలో ఘనంగా ప్రకటించారు. కేరళలో పాలక్కాడ్‌లోనూ, త్రిపురలోనూ అందుకు భిన్నంగా జరిగింది.

త్రిపురలో ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి, దూర్‌దర్శన్ ద్వారా చేసిన ప్రసంగంలో ఆ శాఖ వారు కత్తిరింపులు చేశారు. రాష్ట్రాల్లో అవినీతి గురించి ప్రధాన మంత్రి చేసిన ఆరోపణలకు ప్రత్యుత్తరంగా ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఇచ్చిన వివరణలను ఆయన ప్రసంగం నుంచి తొలగించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని అడ్డగోలుగా కత్తిరించడం సహకార సమాఖ్య విధానానికి భంగకరమే. రాష్ట్రాల్లో పరిస్థితిపై ప్రధానమంత్రి వివరించినప్పుడు తమ రాష్ట్రంలో యధార్థ పరిస్థితి గురించి వివరించే అధికారం ముఖ్యమంత్రికి ఉంది.

రేడియో, దూర్‌దర్శన్‌లలో తన ప్రసంగంలో మాణిక్ సర్కార్ ఇచ్చిన వివరణలు ప్రజలకు చేరకుండా సెన్సార్‌కి గురి కావడం ఆయనకు అవమానకరమే. రెండు వైపుల వాదనలు ప్రజల ముందు ఉంచినప్పుడే వార్తాప్రసార సాధనాలు నిష్పాక్షికంగా వ్యవహరించినట్టవుతుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో ఆకాశవాణి, దూర్‌దర్శన్ ఏకపక్షంగా ప్రభుత్వానికి బాకాగా మారాయంటూ బీజేపీ మాతృక అయిన భారతీయ జనసంఘ్ నాయకులు అదే పనిగా ఆరోపించేవారు. ఇప్పుడు అదే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఏకపక్ష విధానాన్ని అనుసరించడం బీజేపీ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం.

జాతీయ పతాకావిష్కరణ విషయమే తీసుకుంటే, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చే వరకూ జాతీయ పతాకావిష్కరణల విషయంలో బీజేపీ వారు, సంఘ్ పరివార్ నాయకులు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. 2002లో వాజ్‌పేయి ప్రభుత్వం ఫ్లాగ్ కోడ్ (పతాకావిష్కరణ నియమావళి)ని ప్రకటించింది. ప్రోటోకాల్‌ని కూడా నిర్దేశించింది. అంటే ఎవరెవరు ఎక్కడ పతాకాన్ని ఆవిష్కరించాలో కూడా నిర్దేశించింది. ఇప్పుడు మోహన్ భగవత్ అందుకు భిన్నంగానే పతాకావిష్కరణ చేశారు. పైగా, జాతీయగీతాన్ని బదులు వందే మాతరం గీతాన్ని ఆలాపింపజేసి హడావుడిగా వెళ్ళిపోయారు. ఆ తర్వాత వెళ్ళిపోతున్న జనాన్ని వెనక్కి పిలిచి జాతీయగీతాలాపన ఏర్పాటు చేశారు. జెండా పండుగను కూడా రాజకీయం చేయడానికి సంఘ్ పరివార్ పెద్దలు వెనకాడరనడానికి ఇదే నిదర్శనం.


రైతు భారతం పుస్తకానికి సలహాలు, సూచనలు, వ్యాసాలు పంపించండి

సెప్టెంబర్ 21న న్యూఢిల్లీలో విజ్ఞాన భవన్ నందు నేషనల్ కో- ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సహకార భారతి కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు. సహకార వ్యవస్థ భారతదేశంలో మరింత బలోపేతం కావాల్సిన అంశం గురించి, సహకార రంగంలో తీసుకురావలసిన సంస్కరణల గురించి, రైతుల సంక్షేమానికి మరిన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమంలో వివిధ రంగాల నిష్ణాతులు సూచనలు ఇవ్వనున్నారు. అతిముఖ్యమైన 1250 మందిని మాత్రమే ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా ముద్ర అగ్రికల్చర్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రధాని చేతుల మీదుగా రైతు భారతం పుస్తకాన్ని ఆవిష్కరింపజేస్తున్నాము. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషలలో ఈ పుస్తకం ప్రచురితమవుతోంది. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇటీవల ఢిల్లీ నుండి వాద్ నగర్‌కు నాలుగు రాష్ట్రాలలో 900 కి.మీ.లు రైతు చైతన్యయాత్ర పేరుతో జరిపిన పాదయాత్రలో అనేకమంది రైతులతో జరిపిన ముఖాముఖి చర్చల వివరాలను కూడా పొందుపరుస్తున్నాము. అమూల్యమైన అంశాలతో రూపొందిస్తున్న రైతు భారతం పుస్తకానికి అనేకమంది నుంచి సలహాలు, సూచనలు, వ్యాసాలు స్వీకరిస్తున్నాము. వీటిని సెప్టెంబర్ 7వ తేదీలోగా పంపించాలని మనవి. ఉత్తమ వ్యాసాలకు కొంతమేర నగదు బహుమతులు అందజేయబడును.

-తిప్పినేని రామదాసప్ప నాయుడు
చైర్మన్, ముద్ర వ్యవసాయ నైపుణ్యాభివృద్ధి బహుళార్థ సహకార సంఘం
9989818212

మంచి మాట

కుటుంబం కోసం త్యాగం చేసేవాడు ఉన్నతుడైతే, దేశం కోసం త్యాగం చేసేవాడు మహాత్ముడవుతాడు.




● గాంధీ

ఘోర..క్‌పూర్...



శంకర్ రాజ్
సీనియర్ పాత్రికేయుడు

శంకరాజీయం



స్వాతంత్ర్య సిద్ధించి 70 సంవత్సరాలు నిండటానికి కొద్ది రోజుల ముందు సుమారుగా 70మంది పసికందులు మృత్యువాత పడటం అత్యంత బాధాకరం. వీరి మృతికి కారణం ఆక్సిజన్ కొరత కావడం మరింత దయనీయం. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్‌లోని బిఆర్డీ వైద్య కళాశాల ఈ చిన్నారుల ప్రాణాలను చిదిమేసింది. ఇవి హత్యలు తప్ప మరోటి కాబోవు. కానేరవు. ఈ మరణాలకు బాధ్యత ఎవరు తీసుకుంటారు? ముఖ్యమంత్రా? ఆరోగ్య శాఖ మంత్రా? ప్రధాన మంత్రా?

సంఘటన జరిగింది ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ సొంత జిల్లాలో కావడం దీనికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. తప్పును అంగీకరించాల్సింది పోయి, జపనీస్ ఎన్సెఫలైటిస్ కారణంగానే చిన్నారులు మృత్యువాత పడ్డారని ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నించారు. రెండు దశాబ్దాలు గోరఖపూర్‌కు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించిన యోగి ఇక్కడ తెలుసుకోవాల్సింది ఒకటుంది. చిన్నారుల మృతికి సంబంధించి నిర్వహించిన చర్చలలో ఆరోగ్య, కుటుం సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖను ఆయనే స్వయంగా 90 ప్రశ్నలు వేశారు. ప్రతి ఏటా తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో సంభవిస్తున్న చిన్నారుల మరణ మృదంగానికి సంబంధించిన కారణం యోగికి బాగా తెలుసు. తెలుసున్నప్పుడు వాటిని నిరోధించే చర్యలను ఆయన ఎందుకు తీసుకోలేదన్నది ప్రశ్న.

టొమేటోలు లేదా ఉల్లిపాయల ధరలు ప్రభుత్వాల్ని మోకాళ్ళ మీద వంగునేలా చేస్తాయి..దురదృష్టవశాత్తూ చిన్నారుల మరణాలు వాటిని కనీసం కదిలించలేకపోతున్నాయి. ఎందుకంటే వారు ఓటర్ల జాబితాలో లేకపోవడమే. అదే దురదృష్టం.

స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ గోరఖపూర్ దుర్ఘటనను ప్రస్తావించారు. జరిగేది జరుగుతుందనే వైఖరి నుంచి పరిస్థితుల్ని మార్చాలి అనే దిశగా తిప్పేందుకు ప్రయత్నించాలని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన మాటలు మాత్రం పరిస్థితుల్ని మార్చగలవా? లేవు. నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణాలు సంభవించాయని పేర్కొంటూ సంబంధితులపై హత్యానేరాన్ని మోపాలి. కొరడా ఝుళిపిస్తే తప్ప...పాఠాలు నేర్చుకునే తత్వం ప్రస్తుతం కనిపించడం లేదు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ లేదా శిశు వైద్య విభాగ అధిపతినో సస్పెండ్ చేయడం దీనికి పరిష్కారం కాదు. తీసుకునే చర్య కఠినంగా, అందర్నీ ఉలిక్కిపడేలా.. అప్రమత్తమయ్యేలా ఉండాలి. రాజకీయ నేతల్నుంచి, వైద్యులు, అధికారుల వరకూ తద్వారా స్పష్టంగా సంకేతాలివ్వాలి. ఈ అంశంలో నేర కోణాన్ని ఇప్పుడు పరిశీలిద్దాం. ఆక్సిజన్ సరఫరాను నిలిపివేయడం వల్ల చిన్నారులు మరణించారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్సిజన్ సరఫరాను హఠాత్తుగా ఆపేశారా? లేదు. ఆ వైద్య శాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేసే, పుష్ప సేల్స్ కంపెనీ బకాయిలు చెల్లించాలంటూ అనేక లేఖలు రాసింది. ఆఖరుకు ప్రిన్సిపల్‌కు బకాయి 70 లక్షల రూపాయలు చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తూ, లీగల్ నోటీసు కూడా పంపింది. కానీ, ఈ విషయంలో ప్రిన్సిపల్ ఎటువంటి చర్యా తీసుకోలేదు. జూలై 30న లీగల్ నోటీసు పంపింది. స్పందన లేకపోవడంతో ఆక్సిజన్ సరఫరా నిలిపేయడం తప్ప, తమకు ప్రత్యామ్నాయం లేదని ఆగస్టు 1న తెలిపింది. బ్యాంకులకు, జీతాలకు చెల్లింపులు చేయాలంటే బకాయిలు చెల్లించకపోతే సాధ్యం కాదనీ పేర్కొంది. ఇవేవీ మెడికల్ కళాశాలలో చలనాన్ని తెప్పించలేకపోయాయి. ఆగస్టు 5 ప్రభుత్వం కాలేజీకి నిధులు విడుదల చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి అశుతోష్ టాండన్ చెబుతున్నారు. అయినా ప్రిన్సిపల్‌లో స్పందన లేదు. దుర్ఘటనకు మూడు రోజుల ముందు ముగ్గురు ఆపరేటర్లు శిశు వైద్య విభాగ అధిపతికి అత్యవసర సందేశం పంపారు. ఆక్సిజన్ సరఫరా ఆందోళనకర స్థాయిలో పడిపోతోందన్నది ఆ సందేశం. ఈ సందేశానికి సైతం అధికారులను కదిలించలేదు. ఎందుకు స్పందించలేదు. ఆరోగ్య శాఖ మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్ వద్ద దీనికి బదులుంది. బకాయిలు 68 లక్షలు మాత్రమే ఉండగా, ఆగస్టు 5న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 2 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. కానీ, ఆస్పత్రి పాలనా విభాగం ఆగస్టు 11వ తేదీన కేవలం 11 లక్షలను మాత్రమే చెల్లించింది. ఎందుకు? తమకు రావాల్సిన కమిషన్ కోసమేనంటూ సింగ్ వ్యాఖ్యానించారు. డబ్బు యావ, కమిషన్ల కక్కుర్తి పిల్లల ఉసురును కర్కశంగా తీసేశాయని మన మాటల్లో చెప్పుకోవచ్చు. ఇది హత్య కాకపోతే మరేమిటి? ఆరోగ్య శాఖ మంత్రి సింగ్ సరైన కారణాన్ని కనుగొన్నారు. ఆక్సిజన్ లేక పిల్లలు మరణించలేదన్నది యోగి వాదన. 70 మంది పిల్లల మరణాలకూ యూపీ ప్రభుత్వం 70 కారణాలను న్యూమోనియా వంటి రుగ్మతలు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని విషమింపచేశాయి. బరువు తక్కువగా ఉండి జన్మించిన శిశువులు జీవించే అవకాశం తక్కువనీ, ఆక్సిజన్ అందకపోవడం ఒక కారణం మాత్రమేననీ ముఖ్యమంత్రి యోగి తప్పించుకోజూస్తున్నారు. వ్యాధిగ్రస్తులైన చిన్నారులకు ఆక్సిజన్ అందించడం మాత్రమే జీవనదాయని అనే లాజిక్‌ను ఆయన మిస్సవుతున్నారు. స్వతంత్ర విచారణతోనే అసలు నిజం బయటకు రాగలదు. తూర్పు యూపీలోని 300కిలోమీటర్ల పరిధిలో మెదడు వాపు వ్యాధి తీవ్రంగా ఉంది. నాలుగు దశాబ్దాలుగా గోరఖ్‌పూర్‌ను పట్టిపీడిస్తోంది. గోండా, బస్తీ, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలు, నేపాల్‌లోని తెరాయ్ నుంచి చిన్నారులను వైద్య చికిత్సకు బీఆర్డీ మెడికల్ కాలేజీకి తీసుకొస్తుంటారు. ప్రస్తుత ఘటన యూపీ ప్రభుత్వాన్నే కాకుండా కేంద్రాన్నీ మేల్కొలిపింది. నాలుగు దశాబ్దాల తరవాత ఈ స్థాయిలో చిన్నపిల్లలు మృత్యువాత పడడం వారి కళ్ళు తెరిపించింది. శిశు వ్యాధులపై పరిశోధనకు 85 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక కేంద్రాన్ని స్థాపించాలని నిర్ణయించింది. దశాబ్దాల క్రితమే కేంద్రం చేసుండాల్సిన నిర్ణయమిది. జపనీస్ ఎన్సెఫలైటిస్‌ను దృష్టిలో ఉంచుకుని అక్కడే వైరల్ జ్వరాల పరిశోధన కేంద్రాన్ని కూడా స్థాపించాల్సిన అవసరముంది. వెనుకబడిన గోరఖ్‌పూర్‌కు కావల్సింది అత్యంత నాణ్యమైన పరిశోధన శాలలు కాదు... అధికార యంత్రాంగ ప్రక్షాళన. అదీ తక్షణం జరగాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలోనే మహిళలు గర్భవతులైనప్పటి నుంచి సక్రమమైన పర్యవేక్షణ ఉంటే తక్కువ బరువుతోనూ, నెలలు నిండకుండానూ పిల్లలు పుట్టటం వంటి ముఖ్యమైన లోపాలను అధిగమించవచ్చు. ఈ ప్రాంతం అపరిశుభ్రత, మంచినీటి కొరత, దోమలు, వైద్య సదుపాయాలు లేక స్థానికంగానే వైద్య సేవలు పొందడం వంటి వాటికి పేరుపొందింది. ఏ ప్రభుత్వం వచ్చినా పోయినా.. గోరఖ్‌పూర్, పరిసరాలకు ఈ అవలక్షణాలు తప్పవు.. పోవు. అపారిశుద్ధ్యం, మూతలు లేని మురుగు కాల్వలు రోగాల వ్యాప్తికి కారణమవుతున్నాయి. జపనీస్ ఎన్సెఫలైటిస్‌ను మూలమవుతున్నాయి. దీన్ని నివారించేందుకు గడప గడపకూ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలి. వైద్యాధికారులు ప్రజల వద్దకు వెళ్ళాలి. ప్రాథమిక వైద్యాన్ని అందించాలి. జరిగేది జరుగుతుందనే వైఖరి ఉత్తర ప్రదేశ్‌లో ఎక్కువుంది. ఆస్పత్రుల్లో మరణాలను తేలిగ్గా తీసుకోవడం, ప్రశ్నించేవాడు లేకపోవడం వల్ల వైద్యాధికారులు నిర్లక్ష్యంగా తయారయ్యారు. ఆస్పత్రుల నిర్వహణ పర్యవేక్షణ కొరవడింది. ముఖ్యమంత్రి యోగికి తెలిసినంతగా ఈ విషయం మరెవ్వరికీ తెలీదు. 2003 నుంచి 2014 వరకూ గోరఖ్‌పూర్ ఎంపీగా యోగి కనీసం 20 సార్లు శిశు మరణాల గురించి ప్రస్తావించడమే దీనికి బలీయమైన సాక్ష్యం. మౌలిక వసతుల కల్పన నుంచి బీఆర్డీ ఆస్పత్రిని ఎయిమ్స్ స్థాయికి పెంపొందించాలని ఆయన గోరఖ్ పూర్ ఎంపీ హోదాలో కోరారు. ఆయన జోక్యం పార్లమెంటులో 12 సందర్భాలలో తీవ్ర చర్చకు దారితీసింది. గోరఖ్‌పూర్ ఆరోగ్యం పేలడానికి సిద్ధంగా ఉన్న బాంబులా ఉందని యోగికి చాలా బాగా తెలుసు. ఇంత తెలిసున్న యోగి ముఖ్యమంత్రయిన తరవాత ఎందుకు చర్య తీసుకోలేదు?

2009 జూలై 13న లోక్‌సభలో యోగి ఆదిత్యనాథ్ ఏమన్నారో చూద్దాం.. జూన్ 15 తరవాత వర్షాల అనంతరం అక్టోబర్, నవంబర్ వరకూ జపనీస్ ఎన్సెఫలైటిస్ గోరఖ్‌పూర్ ప్రాంతాన్ని పీడిస్తుంది. ఎన్డీఏ హయాంలో 5ఏళ్ళ పాటు ఈ ప్రాంతాన్ని వ్యాక్సినేషన్ కోసం దత్తత తీసుకున్నారు. ఆ ఏడాది జూలై 2009 వరకూ 98 మరణాలు నమోదు కావడం బాధాకరం. ఇంతవరకూ వ్యాక్సినేషన్ కానీ, వ్యాధి నిర్మూలనకు సరైన చర్యలను కానీ తీసుకోలేదు. తూర్పు యూపీ, పశ్చిమ బీహార్ ప్రాంతాలు 31 ఏళ్ళుగా అంటువ్యాధులతో సతమతమవుతోంది.

ప్రతి ఏడాది వేలాది మంది పిల్లలు దీనివల్ల చనిపోతున్నారు. బీఆర్డీ మెడికల్ కళాశాలలో 2005లో 937, 2006లో 431, 2007లో 516, 2008లో 410, 2009జూలై వరకూ 98మంది మరణాలు సంభవించాయి... అంటూ ఆయన గణాంకాలతో సహా చెప్పారు. 2004-2017 మధ్య జపనీస్ ఎన్సెఫలైటిస్ కారణంగా 15వేల 315 మంది మరణించగా, అందులో 54శాతం మంది అంటే 8,267 ఒక్క ఉత్తర ప్రదేశ్‌లోనే కన్నుమూశారు. పసికందుల మరణాలను పక్కన బెడితే, యూపీలో ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థే మరణశయ్యపై ఉంది. దానికవసరమైన ఆర్థిక, మౌలిక సదుపాయాలనే ఆక్సిజన్ అందకపోవడమే దీనికి కారణం. రాష్ట్రంలో ఉన్న వందలాది కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో స్పెషలిస్ట్ డాక్టరు లేరు. అత్యవసర సర్వీసులకు ఏర్పాట్లే లేవు. శిక్షణ పొందని ఫార్మసిస్టులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలనందిస్తూ కనిపిస్తారు. ఆరోగ్య ఉప కేంద్రాలైతే నెలకొకసారి మాత్రమే తెరుచుకుంటాయి. ప్రాథమిక స్థాయిలో వైఫల్యం కారణంగా పేదలు బీఆర్డీ వైద్య కళాశాలకు తరలివెడుతున్నారు. తమ పిల్లలు మరణించడాన్ని కళ్ళారా చూస్తున్నారు. చిన్న పిల్లలు మరణించడంపై ఆందోళనను వ్యక్తం చేయడం మాని, ఎదుటివాడిలో తప్పులు వెతకడానికే ఇండియాలో కాసుకుని కూర్చుంటారు.

విచిత్రమైన అంశమేమంటే రాజకీయ నేతలంతా యోగీపైనే నెపాన్ని నెడుతున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఆరోగ్య విభాగంలో నెలకొన్ని చీకటి కోణాన్ని వారు మరుస్తున్నారు. మనం చంద్రుణ్ణి చేరుకుంటాం...అంగారకుణ్ణీ అందుకుంటాం. గోరఖ్‌పూర్ వంటి మురికి కూపాల్లో అత్యవసర పరిస్థితుల్ని మాత్రం పట్టించుకోం.

జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కొనే స్థిరచిత్తం మనకు లేదు. అన్ని చోట్లా వ్యాపించిన అవినీతి అంతమొందించే కృతనిశ్చయం కానరాదు. ఈ స్వాతంత్ర్య దినాన మనం సాధించిన అంశాలపై గర్వపడగలమా అంటే సమాధానం లేదనే వస్తుంది... గోరఖ్‌పూర్ నుంచి. బీఆర్డీలో కన్నుమూసిన చిన్నారుల తల్లిదండ్రుల కన్నీళ్ళను తుడవడానికి కనీసం బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. యోగీ! మీరా పనిచేయగలరా!

యాగీ అయిన యోగీ..!



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజకీయాలకు కొత్త కాకపోయినా, పాలనా వ్యవహారాలకు కొత్తే. ఆయన గోరఖ్‌పూర్ ఎంపీగా ఐదు సార్లు గెలిచారు. ఆయన యోగి కావడం వల్ల సంసారం బాదరబందీ లేకపోవడం, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం ఆయనకు కలిసొచ్చిన అంశాలు. ఆయన అధికారంలోకి వచ్చి ఐదు మాసాలు కావస్తోంది. ఆయన ఇంకా అసెంబ్లీకి కానీ, శాసనమండలికి కానీ ఎన్నిక కాలేదు. ఆయన కోసం శాసనమండలిలో ఓ స్థానాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్సీ ఒకరు ఖాళీ చేసి ఇచ్చారు. ఆ స్థానానికి ఆయన ఎప్పుడైనా ఎన్నిక కావచ్చు. మూడువందల పైగా ఎమ్మెల్యేలు ఉండగా, ఎంపీని ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేయడమేమిటని బిజేపీ ఎమ్మెల్యేలు ఇప్పటికీ అసంతృప్తితో ఉన్నారు. అయితే, మోడీ నిర్ణయాన్ని వ్యతిరేకించే ధైర్యం ఎవరికీ లేదు. ఆయనను బద్నామ్ చేసేందుకు పార్టీ ఎమ్మెల్యేల్లో కొందరు కాచుకుని కూర్చున్నారు. అలాంటి వారికి గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో శిశుమరణాలు మంచి అస్త్రంగా ఉపయోగపడుతోంది. గోరఖ్‌పూర్ యోగి సొంత నియోజకవర్గం కావడం వల్ల ఆ నగరంలోని పేరొందిన ఆస్పత్రిలో జరిగిన ఘోరానికి ఆయన నైతిక బాధ్యతవహించి రాజీనామా చేయాలని కాంగ్రెస్, సమాజ్‌వాదీ, బీఎస్పీ తదితర ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఈ ఆస్పత్రిలో ఇలాంటి మరణాలు మామూలేననీ, ఇప్పుడు తనను అప్రదిష్ట పాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన కన్నీటి పర్యంతమై వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, బీఎస్పీ పాలనలో కన్నా ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి ఇప్పుడు అధ్వాన్నంగా ఉందని నిరూపించడం కోసం ప్రతిపక్షాలు, బిజేపీలోని అసమ్మతి వాదులు కలిసి ఈఘటనపై ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారన్నది యోగి అనుమానం. నిప్పులేనిదే పొగ రాదన్నట్టుగా పెద్ద సంఖ్యలో శిశుమరణాలు సంభవించడం వల్లనే యోగి చిక్కుకుని పోయారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో ఆరోగ్య కేంద్రాల కొరత 54 శాతం వరకూ ఉంది.జిల్లాలో మూడువేలకు పైగా గ్రామాలుఉండగా, వెయ్యి గ్రామాలకుపైగా సరైన వైద్య సౌకర్యాలు లేవు. ఆరోగ్య సౌకర్యాలు లేని పెద్ద రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. జాతీయ ఆరోగ్యమిషన్ నిధులు సక్రమంగా ఖర్చుఅయి ఉంటే ఇలాంటి పరిస్థితులు తలెత్తి ఉండేవి కావు.

చెప్పుచ్చు. అందులో బ్రెయిన్ డ్యామేజి, సెరిబ్రల్ పాల్సీ, బరువు తక్కువగా పుట్టటం, సెప్సిస్, పౌష్టికాహార లోపం వంటివన్నమాట. చనిపోయిన శిశువుల్లో నెలలు నిండకుండానూ, తక్కువ బరువుతోనూ పుట్టినవారే. ఇందులో అనేకుమంది సెప్సిస్ వల్ల బాధపడుతున్నారు. హైపోక్సిక్ ఇస్కిమిక్ ఎన్సెఫాలోపతి, మూత్ర పిండాల వ్యాధులు, ఊపిరికి సంబంధించిన వ్యాధులు, హెపటిక్ ఎన్సెఫలోపతి, పౌష్టికాహార లోపం, చిన్నతనంలో సంక్రమించే కామెర్లు,

విద్యలో సాంకేతికతకు ప్రధాన మార్గాలు

పరీక్షల కోసమే విద్యార్థులకు బోధించడం వల్ల కలిగే నష్టాల గురించి మంచి ఉపాధ్యాయులందరికీ అవగాహన ఉంటుంది. తాము బోధించే అంశాల పట్ల వారికి అద్భుతమైన జ్ఞానం ఉండటమే కాదు విద్యార్థులు ఆయా అంశాల పట్ల తమంతట తాముగా తెలుసుకునేందుకు అన్వేషించేలా తగిన అవకాశాలనూ కల్పిస్తారు. విద్యా రంగంలో భారీసంఖ్యలో ప్రొఫెషనల్స్ అవసరమూ ఉంది. ఆ కోణంలో చూస్తే, టీచింగ్ కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. విద్యకు సాంకేతికత ఆరు రకాలుగా ఉపయోగపడుతుంది.

విస్తరణపరంగా వైవిధ్యం...

ఇది అసాధ్యమేమీ కాదు. ప్రపంచంలో ప్రతి మూలకూ చేరుకునే శక్తి సాంకేతికతకుంది. మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు (ఎంఓఓసీ) చేరికతో పాటుగా ఇతర ఓపెన్ కోర్సులు దీనికి ప్రధాన ఉదాహరణలు. ప్రతిచోటా నాణ్యమైన కంటెంట్ అందుబాటులోకొచ్చింది. శక్తిమంతమైన ఆలోచనను సాంకేతికత ఎక్కడికో తీసుకువెళ్తుంది. అంతర్జాతీయ వినియోగానికి అవసరమైన అంశాలను మాత్రమే సృష్టించాల్సిన అవసరం లేదు.

అనుభవాల ప్రాప్యత: బోధన ఇప్పటికీ సందేశాత్మకంగానే ఉంది. దీనిలో కంటెంట్‌ను ఉపయోగించడంతో పాటుగా దీర్ఘకాలం దాన్ని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. చురుకైన బోధన వైపు మళ్లాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రయోగం చేస్తూ, సహకరించడం ద్వారా అభ్యసించడానికి ఇపుడు ఎన్నో అవకాశాలున్నాయి. అభ్యాస అంశాలలో అభ్యాసకులకు తోడ్పాటునందించడానికి మనం ఏవిధంగా సహాయపడగలం? వారి వ్యక్తిగత అనుభవాలను ఏవిధంగా వినియోగించగలం? ఎంఓసీలు లాంటి కార్యక్రమాలలో అభ్యాసకులు సోషల్ మీడియా అనుభవాలను ఉపయోగించుకోవడమనేది ఈ దిశగా వేసిన చిన్న అడుగులు.

నిమగ్నత: విద్యా సాంకేతికతలో నిమగ్నమైన అభ్యాసం వాస్తవిక అనుభవంలో పాల్గొనేలా ఓ అభిప్రాయాన్ని సృష్టించడం. ఈ నిమగ్నమయ్యే అభ్యాస విధానంలో సిమ్యులేషన్స్, గేమ్స్ తొలిదశ. ఇవి ఇప్పుడు వర్చ్యువల్ రియాల్టీ వైపు మళ్లుతున్నాయి. వర్చ్యువల్ రియాల్టీ హ్యాండ్‌సెట్‌ను ధరించడం ద్వారా అభ్యాసకులు తమకు తాముగా పూర్వశిలాయుగపు వయసులో లేదంటే... వైవిధ్యమైన గ్రహం మీదకు వెళ్లిపోతారు. సాంకేతికత ద్వారా అసలైన ప్రపంచాన్ని అనుభవించడానికి ఇది చాలా దగ్గరగా ఉంటుంది. బోధన, అభ్యాసంలో వీఆర్ అనేది ఇంకా అన్వేషించాల్సిన అవసరముంది. అభ్యాస సాంకేతిక నిపుణులు ఇప్పుడు సంధిస్తున్న ప్రశ్న విద్యార్థులకు బహుళ దృష్టికోణాలు, సందర్భాలలో ప్రత్యక్ష అనుభవాలను అందించడంలో వీఆర్‌ను ఏ విధంగా ఉపయోగించాలి, ఏ విధంగా విద్యార్థులు ఆ ప్రపంచంలో సంభాషిస్తూ సమాచారం సంగ్రహించాలీ వంటివి సాధ్యమవుతాయి.

అనుసంధానం: కనెక్టెడ్ లెర్నింగ్‌కు అభ్యాస కమ్యూనికేషన్ సరళతరం చేస్తుంది. అభ్యాస కోణంలో అనుబంధాలకూ తోడ్పడుతుంది. ఉన్నత, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చిన్నారులు స్మార్ట్ డివైస్‌ను ఉపయోగించడంతో పాటుగా ఇపటికే ఒకరితో ఒకరు ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి వాటి ద్వారా సంభాషిస్తున్నారు. మనం ఈ సహకార టూల్స్‌ను ఉపయోగించుకుని అభ్యాస, బోధనను అనుసంధానిత విధానంలో తరగతి బయట కూడా ఏ విధంగా ఉపయోగించగలం? ఓ సహకార ప్రాజెక్ట్ ను ఉపయోగించడం ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ అంశాలను గుర్తించడం, సాధ్యమైన పరిష్కారాలను రూపొందించడం ఓ ఉదాహరణ. సహకార అభ్యాస వాతావరణం చుట్టూ రూపొందించిన టాస్క్‌లు విద్యార్థుల జీవితాలకు దగ్గరగా ఉండాలి తప్ప అనాసక్తికరమైన టెక్స్ట్యువల్ కంటెంట్ చుట్టూ తిరగకూడదు.


వ్యక్తిగతీకరణ: సంప్రదాయ విద్యా సాంకేతికత అనేది సమానత్వ నిర్మాణంలో మూలాలను కలిగి ఉంది. యానిమేషన్లు, వీడియోలు వైట్‌బోర్డ్‌పై ప్రాజెక్ట్ చేయడంతో పాటుగా విద్యార్థులందరికీ అందుబాటులో ఉంచడమనేది సంప్రదాయ లెక్చర్స్ కు ఏమంత భిన్నంగా ఉండదు. వైవిధ్యమైన సూచనలలో, ఒకే సమయంలో విద్యార్థులందరూ ఒకే టాస్క్‌ను చేయాల్సిన అవసరం లేదు. చిన్నారులు ఉన్నత తరగతులలోకి వెళ్లేకొద్దీ ప్రామాణీకరణ ఏర్పడుతుంది. స్వీయ అభ్యాస విధానంలో వ్యక్తిగతీకరించిన అభ్యాసాన్ని గురించి ఊహించడం సులభం కానీ, తరగతి గదులలో దీని అవకాశాలను తొలగించలేం.

ఉపాధ్యాయుల సహకారం: ఉపాధ్యాయులు చేసే అనేక పనులు సులభంగా టెక్నాలజీ ద్వారా ఆటోమేటెడ్ చేయవచ్చు, తద్వారా వారు తమ వృత్తికి ఏది ముఖ్యమో అది అంటే.. బోధన మీద శ్రద్ధ చూపడం సాధ్యమవుతుంది. టైమ్ టేబుల్స్ సృష్టించడం, విద్యా ప్రణాళికలు, హాజరు తీసుకోవడం, ప్రశ్నాపత్రాల తయారీ - వంటి అంశాలన్నీ కూడా టెక్నాలజీ ద్వారా సులభంగా చేయవచ్చు. చాలా పాఠశాలల్లో డిజిటల్ విధానాలను అనుసరిస్తున్నారు. సాంకేతికత ఆదర్శంగా ఉండాలంటే అది కచ్చితంగా వెనుక ఉండటంతో పాటుగా టీచర్ చేతిలో అతి చురుకైన సాధనంగా ఉండాలి. అప్పుడు సాంకేతికత తరగతి గదిలో వింతగా కనిపించదు. మొత్తాన్నీ సంక్షిప్తీకరిస్తే, సాంకేతిక నిపుణులు మన అత్యుత్తమ టీచర్ల క్లాస్‌రూమ్ ప్రాక్టీసెస్‌ను, విద్యావేత్తలు, విద్యారంగంలో అత్యుత్తమమైన, ఫెయిల్ అయిన సవరణలను సైతం దగ్గరగా పరీక్షించాలి. ఈ డిజిటల్ పరిణామంలో అతిపెద్ద విజేతగా అభ్యాసకుడుని నిలుపడానికి నిబద్ధత చాటాలి.

-అనిల్ మమ్మెన్
(రచయిత టాటా క్లాస్ ఎడ్జ్‌లో లెర్నింగ్ డిజైన్ అండ్ సోషల్ ఇంపాక్ట్ చీఫ్)

హరికథా పితామహ ఆదిభట్ల

నేటి నుంచి విజయవాడలో జయంత్యుత్సవాలు



హరికథ అంటే విష్ణు కథ. విష్ణు కథను పుట్టినప్పటి నుంచి వింటూనే ఉన్నాం. విష్ణువు స్థితికారకుడు కనుక, ఈ జగత్తులో ఉండే విషయాల న్నింటినీ క్రోడీకరించి కథరూపంలో చెప్పడమే హరికథ. ఒక్కొక్క భాషలో ఒక్కొక్క పేరుతో ప్రసిద్ధి చెందిన హరికథను తెలుగులో అందించింది హరికథా పితామహ శ్రీమజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు. ఆయన విజయనగరం జిల్లా ఆదిభట్ల గ్రామంలో జన్మించారు. భారత, రామాయణ, భాగవతాది కథలను సంగీతం, సాహిత్యాలతో పాటు లౌకిక విషయాలు మేళవించి హరికథగా ప్రాచుర్యంలోకి తెచ్చిన వారు నారాయణదాసు. సంగీత, సాహిత్యాలే కాకుండా, నృత్యాన్ని కూడా జోడించి మూడు గంటల సేపు ప్రేక్షకులను కదలనివ్వకుండా కథ చెప్పడం సామాన్యమైన విషయం కాదు.

ఆదిభట్ల నారాయణదాసు వేదశాస్త్ర, పురాణేతిహాసాల్లో పండితుడు. తెలుగు భాషలోనే కాకుండా, సంస్కృతం, హిందీ, ఉర్దూ, పారశీకము, అరబ్బీ భాషల్లో పండితుడు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రాసి జర్మన్ పండితుల ప్రశంసలను అందుకున్నారు. హరికథలో సత్యం, భూతదయ, ముఖ్యాంశాలుగా ఉండాలని దాసుగారు నిర్వచించారు. కర్నాటక, హిందూస్థానీ బాణీలను సమన్వయించి సరికొత్త ఫక్కీలో అద్భుత సంగీత కచ్చేరిని మైసూరు సంస్థానంలో ఆయన నిర్వహించినప్పుడు మైసూరు మహారాజుఎంతో ఆనందించి సంగీతాన్ని మీరెక్కడ నేర్చుకున్నారని ప్రశ్నించారట. కళలకు పుట్టినిల్లయిన విజయనగరంలో ఆనందగజపతి మహారాజుని విద్యాపరిరక్షణ వేళలో మెప్పించి విజయరామ గానకళాశాల ప్రథమ ప్రధానాచార్యగా దాసుగారు బాధ్యతలను నిర్వర్తించారు. ఆయన శిష్యుల్లో నేతి లక్ష్మీనారాయణ భాగవతులుది విశిష్టస్థానం.

కాకినాడలో 1904లో సరస్వతి గానసభ స్థాపితమైనది మొదలు 1942 వరకూ ఏటా ఆ సభలు దాసుగారి కథలోనే ప్రారంభమయ్యేవి. 1923లో కాకినాడ కాంగ్రెస్ మహాసభ సందర్భంగా దాసుగారు రుక్మిణీ కల్యాణం కథను చెప్పినప్పుడు సరోజినీ నాయుడు ఎంతో ప్రశంసించారు. దాసుగారు ఉమర్‌ఖయ్యాం విజయనగర మహారాజు ప్రోత్సాహంతో రాసినప్పుడు రాజాగారు ఆ గ్రంథం అచ్చువేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో తొలిపలుకులు రాయించారు.

1951లో విజయవాడ సత్యనారాయణపురం శివాలయంలో నేతి లక్ష్మీనారాయణ, వాజపేయాజుల సుబ్బయ్య భాగవతులు, పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులచే ఆగమోక్తంగా నారాయణదాసుగారి విగ్రహం ప్రతిష్ఠితమై గడిచిన 65 సంవత్సరాల నుంచి పూజాదికాలను అందుకుంటున్నది. దాసుగారి జయంతి శ్రావణ బహుళనాడు, వర్ధంతి పుష్యబహుళ పంచమినాడు ఆరాధనోత్సవాలు ఏటా నిరాఘాటంగా నిర్వహిస్తున్నారు.

- యనమండ్ర వెంకటకృష్ణయ్య

రాజమహేంద్రిలో..

నారాయణ దాస ఆరాధన

నారాయణదాసుగారిపేరిట తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో వెలిశాయి. కానీ, రాజమహేంద్రిలో ఆరు దశాబ్దాల క్రితం బుర్రకథ సామ్రాట్ నిడదవోలు అచ్యుతరామయ్య, గానకళారాధక బుగ్గా పాపయ్య శాస్త్రిలు స్థాపించిన త్యాగరాజ నారాయణదాస సేవా సమితి అటు సంగీత సభల నిర్వహణ లోనూ, ఇటు హరికథల నిర్వహణలోనూ ప్రజల ప్రశంసలందు కుంటోంది. ఆనాటి నుంచి ఏటా సంగీత కచ్చేరీలు, హరికథలు పదిరోజుల పాటు నిర్వహిస్తూ ప్రజలను రంజింపజేస్తోంది. ఈ కార్యక్రమాలను మొదట ఇన్నీసుపేట నిడమర్తి వారి వీధిలో నిర్వహించేవారు. ప్రస్తుతం రోడ్డుకమ్ రైలు బ్రిడ్జి పూర్వపు కార్యాలయం ఆవరణలో నిర్మించిన భవనంలో నిర్వహిసున్నారు. ఈ సంగీత సభల నిర్వహణ కారణంగా ఇన్నీసుపేటకు త్యాగరాజ నగర్ అని పేరు వచ్చింది.

స్వచ్ఛ ఉద్యమానికి తరలిరండి

ప్రజలకు సీఎస్ ఎస్.పి.సింగ్ పిలుపు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : స్వచ్ఛ భారత్ మిషన్ అమలులో తెలంగాణ మంచి ప్రగతిని కన బర్చిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ వెల్లడించారు. తెలంగాణ స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ భారత్ హ్యాకతన్ 1.0ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.పి.సింగ్ మాట్లాడారు. స్వచ్ఛ భారత్ ఉద్య మంలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే మిషన్ భగీరథ నీళ్లు అన్ని కుటుంబాలకు అందిం చబో తున్నామన్నారు. దీని వల్ల మరిన్ని గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా మారేందుకు ముందుకు వస్తాయన్నారు.గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ మాట్లాడుతూ, ఇప్పటికే 2 వేల గ్రామాలను బహిరంగ మల విసర్జన రహిత పంచాయతీలుగా ప్రకటించామన్నారు. మరో 1200 గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారబోతున్నాయని వెల్లడించారు. . స్వచ్ఛభారత్ మిషన్ సంచాలకులు నీతూ ప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణలో ఇప్పటికే 53 శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, మేడ్చల్ జిల్లాలను ఇప్పటికే బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా ప్రకటించామని, మరో నాలుగు జిల్లాలను డిసెంబర్ లోగా ప్రకటించబోతున్నామని, డిసెంబర్ 2018 నాటికి అన్ని జిల్లాలు బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా మారతాయని వివరించారు. యూనిసెఫ్ సానిటేషన్ స్పెషలిస్టు నల్లీ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని కోరారు.

భద్రాద్రి రెండో బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా లోపం



భద్రాద్రి కొత్తగూడెం, కెఎన్ఎన్ : దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచలం వద్ద రూ.65 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రెండో బ్రిడ్జి నిర్మాణ పనుల్లో డొల్లతనం బయటపడింది. జాతీయ రహదారుల శాఖ (ఎన్‌హెచ్) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులు చేపట్టిన నాటి నుంచి నత్త నడకన కొన సాగుతున్నాయి. ఈ పనులను పర్యవేక్షించాల్సిన నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తున్నారు. 2014లో ఈ పనులు ప్రారంభం కావాల్సి ఉండగా సాంకేతిక కారణాలతో 2015 ఏప్రిల్ 1న కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ఈ పనుల గడువు కూడా ముగియడంతో అధికారులు గడువును పెంచుకుంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలనే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన నేషనల్ హైవే అధికారులు పిల్లర్ల నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని గుర్తించారు. ఇందులో భాగంగా సారపాక వైపున నిర్మించిన ఓ పిల్లర్ పక్కకు ఒరిగినట్లు గుర్తించారు. ఈ పిల్లర్‌ను అధికారులు దగ్గరుండి బుధవారం తొలగించారు. రూ.65 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఈ బ్రిడ్జిని 37 పిల్లర్లతో నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇప్పటికే కొన్ని పిల్లర్ల నిర్మాణ పనులు పూర్తవగా మరికొన్ని పిల్లర్ల నిర్మాణ పనులు పునాది దశలో ఉన్నాయి. ఈ పనులను రాజ్‌దీప్ అనే సంస్థ దక్కించుకోగా పనుల ప్రారంభం నుండి ఆ సంస్థ నత్తనడకన పనులు చేపడుతుంది. ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వంలోని ఓ కీలకమైన మంత్రి బంధువులకు చెందింది కావడంతో నేషనల్ హైవే అధికారులు ఈ సంస్థపై ఒత్తిడి చేయడం లేదని విమర్శలున్నాయి. అదే విధంగా నాణ్యతా ప్రమాణాలను కూడా పరిశీలించకుండా గాలికి వదిలేయడంతో పిల్లర్ల నిర్మాణంలో లోపాలు తలెత్తాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం గోదావరి వరద ప్రవహిస్తున్న సమయంలో ఒక్క పిల్లర్ ఒరిగినట్లు నేషనల్ హైవే అధికారులు గుర్తించారు. వరద ప్రవాహం ఉన్న పిల్లర్లను కూడా పరిశీలిస్తే అవి ఎంత నాణ్యతగా ఉన్నాయనేది తేలే అవకాశాలు ఉన్నాయి.

ఇద్దరు అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్



బయ్యారం, కెఎన్ఎన్ : వాహన తనిఖీల్లో భాగంగా బుధవారం స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఇరువురు అనుమానితులను అదుపులోకి తీసుకోగా వారి వద్ద లక్షలాది రూపాయల దొంగసొత్తు బయటపడిన వైనం మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో వెలుగు చూసింది. ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గార్ల బయ్యారం సీఐ నేతృత్వంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఇల్లందు మండలంలోని సుదిమల్ల గ్రామానికి చెందిన కల్లూరి అనిల్‌కుమార్ వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లో వాడే కాపర్ బయట పడింది. అనిల్‌కుమార్ బీటెక్ పూర్తి చేసి జల్సాలకు అలవాటు పడి స్నేహితుడు శేఖర్ సహాయంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. అనిల్ కుమార్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కావటంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను పలు చోరీలకు పాల్పడ్డాడు. మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఇతనిపై ఇప్పటికే 59 కేసులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇతడిని విచారించగా సుమారు 5 లక్షల విలువ చేసే కాపర్‌వైరు బయట పడింది. అదే విధంగా బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి చాకచక్యంగా సెల్ ఫోన్‌లను ట్రైన్‌లలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ట్రైన్‌లో ప్రయాణం చేసే క్రమంలో ప్రయాణికుల వద్ద స్టేషన్ సమీపానికి వచ్చే సమయంలో స్నేహితులకు ఫోన్‌లు చేయాలని ప్యాసింజర్ల వద్ద నుంచి సెల్ ఫోన్ తీసుకుని స్టేషన్ సమీపించగానే సెల్‌ఫోన్‌తో ఉడాయించే వాడు. ఇతని వద్ద 29 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వాటి విలువ మూడు లక్షల విలువ ఉంటుందని ఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. యువత తాగుడుకోసం, విలాసాలకు, తమ జల్సాలకోసం అక్రమమార్గాలు, అక్రమ సంపాదనకోసం దొంగతనాలు, చోరీలు, అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, తప్పుడు మార్గాలలో అక్రమ సంపాదనకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని ఎస్పీ సూచించారు. అక్రమ వ్యాపారాలకు, దొంగతనాలకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాసర ఘటనపై విచారణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నెల రోజులు గడుస్తున్నా బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అపహరణకు గురైన విగ్రహం ఆచూకి తెలియకపోవడంతో ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి నేతృత్వంలో తక్షణమే దర్యాప్తు ప్రారంభించాలని మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

ఎంసెట్ బైపీసీ తుది విడత కౌన్సెలింగ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఎంసెట్ బైపీసీ విద్యార్థులకు తుది విడత కౌన్సిలింగ్‌కు ప్రభుత్వం తేదిలను ప్రకటించింది. 17, 18 తేదిల్లో విద్యార్థులు ధ్రువపత్రాలను పరిశీలించడంతోపాటు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం కల్పించారు. వీరికి 20న సీట్ల కేటాయింపు ఉంటుందని అడ్మిషన్ల ప్రక్రియ కన్వీనర్ వాణి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్వచ్ఛ రైల్ - స్వచ్ఛ భారత్

స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి దత్తాత్రేయ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : స్వచ్ఛ రైల్ - స్వచ్ఛ భారత్, స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని కాచిగూడ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం ద్వారా కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ దక్షిణ మధ్య రైల్వేలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట శాసనసభ్యులు జి. కిషన్‌రెడ్డి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి రోజు రైళ్లను, రైల్వే స్టేషన్‌లను, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. పరిశుభ్రతను పాటించడంతో భారతమాతకు సేవ చేసినవారం అవుతామన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనవలసి ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ నెల 16 నుండి 31 వరకు తమ జోన్ పరిధిలో స్వచ్ఛతాపక్వాడా పాటిస్తున్నామని వెల్లడించారు. రైళ్లు, రైల్వే స్టేషన్‌లు పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఎప్పుడైనా పరిశుభ్రతలో ముందంజలోనే ఉందని పేర్కొన్నారు. ప్రమాణాల మేరకు పరిశుభ్రతను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, రాష్ట్ర శాసనసభ్యులు, రైల్వే అధికారులు రైల్వే ప్లాట్ ఫారంలను చీపురు తో శుభ్రం చేశారు. స్వచ్ఛ భారత్‌ను సాధించడంలో ప్రభుత్వాలు, సంస్థల కృషికి ప్రజల తోడ్పాటు అవసరమని బండారు దత్తాత్రేయ వెల్లడించారు.



రైల్ నిలయంలో స్వచ్ఛ రైల్ ప్రతిజ్ఞ

రైల్ నిలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్ అధికారులు, ఉద్యోగులతో స్వచ్ఛరైల్ - స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రైల్వే సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. స్వేచ్ఛరైల్ - స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఉద్దేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన భారత్‌లో మెరుగైన ప్రగతిని సాధించాలనే మహాత్ముని కల నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్‌లో పాల్గొనవలసి ఉందని వినోద్‌కుమార్‌యాదవ్ కోరారు. వారంలో రెండు గంటల చొప్పున సంవత్సరంలో 100 గంటల పాటు పరిశుభ్రతకు సమయం కేటాయించడం జరుగుతుందని రైల్వే ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.

20 నుండి రైల్వే కాంట్రాక్టర్ల టూల్‌డౌన్ నిరసన

రైల్వే కాంట్రాక్టు పనుల్లో జూన్ 30కి ముందు కేటాయించిన టెండర్లకు కొత్తగా అమలులోకి వచ్చిన జీఎస్‌టీ పన్నును విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 20 నుంచి టూల్ డౌన్ నిరసనను చేపట్టనున్నట్లు ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ప్రకటించింది. సంఘం ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ, జూలై ఒకటి నుండి అమలులోకి వచ్చిన జీఎస్‌టీ విధానాన్ని పాత కాంట్రాక్టులకు అమలు చేయడం వల్ల దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ. 3 కోట్ల విలువైన పనులు నిలిచిపోనున్నాయని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఇప్పటికే జీఎస్‌టి మండలికి, కేంద్ర ఆర్థిక మంత్రికి, రైల్వే మంత్రి దృష్టికి తేవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడంతో 20 నుండి టూల్ డౌన్ చేస్తున్నట్టు వెల్లడించారు.

నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌కు బొద్దాడి బుజుర్గ్‌లో ఆల్ట్

ముంబాయి - నాగ్‌పూర్, ముంబాయి - నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌ను ఇక మీదట బొద్దాడి బుజుర్గ్‌లో ఒకనిమిషం పాటు ఆపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం గురువారం నుండి అమలులోకి రానుంది.

నేడు స్వచ్ఛ రైల్ - స్వచ్ఛ భారత్‌లో పాల్గొననున్న రైల్వే సహాయ మంత్రి రాజన్ గోహేన్

రైల్వే సహాయ మంత్రి రాజన్ గోహేన్ గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగే స్వచ్ఛ రైల్ - స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్‌తో పాటుగా ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారు. రైళ్లు, రైల్వే స్టేషన్‌లు, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఉద్దేశించిన కార్యక్రమానికి విస్తృత ప్రచారం నిర్వహించి ప్రయాణికుల్లో కూడా పరిశుభ్రత పైన అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు.

హక్కుల్ని కాలరాస్తారా?

ప్రభుత్వం తీరుపై కాంగ్రెస్ ఫైర్



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : సూర్యాపేటలో సత్యాగ్రహం చేస్తున్న మాజీమంత్రి రాంరెడ్డి దామోదరరరెడ్డి దీక్షను పోలీసులు అడ్డుకుని ఆయన పట్ల పోలీసులు విచక్షణా రహితంగా ప్రవర్తించడంపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకు బాధ్యులైన డీఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. బుధవారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్‌కుమార్, అధికార ప్రతినిధులు అద్దంకి దాయాకర్, ఇందిరాశోభన్, కైలాష్‌నేత విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాజ్యాంగ హక్కులను పరిహాసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక సీఎం కేసీఆర్ పోలీసులతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దామోదరరెడ్డి సీనియర్ ప్రజానాయకుడని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం ఆయన హక్కని చెప్పారు. కాంగ్రెస్ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్షలోఉన్న ఆయన్ను పోలీసులు ఎత్తిపోలీస్ జీపులో పడేయడం కుసంస్కారానికి నిదర్శనమన్నారు . పోలీసుల దురుసు ప్రవర్తనతో ఆయన స్పృహ తప్పిపోయారని ఆరోపించారు. స్థానిక డీఎస్పీ దామోదరరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళిత, బీసీలను థర్డ్ డిగ్రీ పద్ధతులతో హింసించడం, పొన్నం ప్రభాకర్ దీక్షను భగ్నం చేయడం వంటి చర్యలకు ప్రభుత్వం స్వస్థిచెప్పాలని డిమాండ్ చేశారు.

దామోదరరెడ్డికి ఉత్తమ్, జానారెడ్డి పరామర్శ

నగరంలోని కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి దామోదరరెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీఎల్పీ నాయకుడు కె జానారెడ్డి, మండలిలో విపక్ష నాయకుడు మహ్మద్ అలీ షబ్బీర్, పార్టీ నాయకులు మల్లు రవి, ఇందిరాశోభన్ తదితరులు పరామర్శించారు. దామోదరరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులనడిగి తెలుసుకున్నారు.

ఐటీఐఆర్‌కి తెరాసనే అడ్డంకి

దాసోజు శ్రవణ్

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : కాంగ్రెస్ పార్టీ హయాంలో మంజూరైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్ మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) బృహత్తర పథకానికి రాష్ట్ర ప్రభుత్వమే అడ్డంకులు సృష్టిస్తోందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. 2013 లోమంజూరైన ఈ పథకాన్ని పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ మంచి పేరువస్తుందనే కుట్రతోనే మరోమారు డీపీఆర్‌ను కేంద్రానికి పంపించిందని ఆరోపించింది. పీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దాసోజు శ్రవణ్‌కుమార్ బుధవారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఐటీఐఆర్ ప్రారంభమైతే 2,19,440 కోట్ల పెట్టుబడులు వచ్చేవనీ, ప్రత్యక్షంగా పరోక్షంగా 65 లక్షల మందికి ఉపాధి లభించేదని చెప్పారు. ఐటీఐఆర్ సిటీ ప్రారంభమైతే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారేదని చెప్పారు. సవరణతో కూడిన డీపీఆర్‌ను కేంద్రానికి పంపించడంవెనకు ఉన్న కారణాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఐటీ రంగం ఇక్కడ ప్రారంభమైతే చంద్రబాబు హయాంలో సైబర్ టవర్స్‌ను నిర్మించారని, వైఎస్ రాజశేఖరరెడ్డి గచ్చిబౌలిలో ఐటీ సిటీని అభివృద్ధి చేశారని శ్రవణ్‌కుమార్ గుర్తు చేశారు. ఐటీఐఆర్ ప్రారంభమైతే మరో ఐటీ మహానగరం ఏర్పాటయ్యేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి కేవలం 13 వేల కోట్లు ఖర్చు పెట్టలేరా ? మిషన్ భగీరథకు 50 వేల కోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం దీన్నెందుకు విస్మరించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న చిత్తశుద్ధి సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ రీజియన్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని దాసోజు విజ్ఞప్తిచేశారు.

డ్రగ్స్ కేసు విచారణ కొనసాగుతుంది

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్

హన్మకొండ, కెఎన్ఎన్ : వరంగల్ జిల్లాను గుడుంబారహిత జిల్లాగా మార్చడానికి అధికారులు కృషి చేయాలని ప్రొహిమిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఎక్సైజ్ అధికారుల ఎక్సైజ్ శాఖ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేవంలో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుడుంబా నియంత్రణ ఆధీనంలో ఉందని మాదక ద్రవ్యాలు సేకరించినా సరఫరా చేసిన క్రయ విక్రయాలు జరిగినా శిక్షార్హులేనని ఆయన అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుడుంబా పై నిర్మూలణ మొత్తంగా 96 శాతం పైగా ఆధీనంలో ఉందని దీనిని 100 శాతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. గుడుంబా తయారీదారులపై 8 వేలకు పైగా కేసులు నమోదుతోపాటు 9 లక్షల గుడుంబాను ధ్వంసం చేశామన్నారు. గంజాయి వనాలను రూపుమాపడంలో అధికారులు కృషి చేశారన్నారు. శాక పరమైన హెచ్చరికలను లెక్కచేయని వారిపై 220 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరుగురిపై పిడియాక్టు నమోదు చేసి జైలుకు పంపించామని వివరించారు. ఇతర రాష్ట్రాల నుండి గంజాయి గుడుంబా తరలిస్తున్న వారిపై గట్టి నిఘాను ఏర్పాటు చేశామని, అందులో



భాగంగా రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ టీమ్స్‌ని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. రాష్ట్రంలో వివాదాస్పదమైన డ్రగ్స్ కేసు విచారణలో ఉందని 11 మందిని విచారించామని 22 మందికి నోటీసులు పంపించడం జరిగిందని ఆయన అన్నారు. న్యాయనిపుణుల సలహా మేరకు నింధితులను ఎంక్వైరి చేసి ఎవరెవరిపై కేసులు నమోదు చేయాలో చూసిన అనంతరం చార్జ్ షీట్‌ను డిసెంబర్‌లోగ కోర్టులో సమర్పిస్తామని ఆయన అన్నారు. గుడుంబా వృత్తి మానుకున్న వారికి ప్రత్యామ్నాయంగా రూ. 2 లక్షలు ఇప్పటి వరకు 826 మందికి చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు. గుడుంబా తయారీ దారుల వివరాలను టోల్‌ఫ్రీ నెం. 18004252 2523 కి తెలియచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి సురేష్‌పాల్గొన్నారు.

గల్ఫ్ నుంచి క్షేమంగా..

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆరు నెలలుగా తిండి లేక, చేసేందుకు సరైన పనిదొరక్క ఇబ్బందులు పడ్డ గల్ఫ్ బాధితులు ఎట్టకేలకు హైదరాబాద్ చేరారు. ఒమన్‌లోని పెట్రో కంపెనీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 300 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో స్కిల్డ్ అన్‌స్కిల్డ్ వర్కర్లు ఉన్నారు. ఆరు నెలలుగా కంపెనీ కార్మికులకు జీతాలివ్వడం లేదు. జీవనోపాధి నిమిత్తం గల్ఫ్‌కు తెలుగు రాష్ట్రాలనుంచి పలువురు గల్ఫ్‌కు పయనమవుతున్నారు. ఏదో విధంగా అక్కడ డబ్బులు సంపాదించి తమ కుటుంబాలను ఆదుకోవాలన్న గంపె డాశతో వారు ఏమీ ఆలోచించకుండా గల్ఫ్‌కు వెళుతున్నారు. తీరా గల్ఫ్‌కు చేరిన అనంతరం వారి పరిస్థితి అడకత్తరలో పోకచెక్కలా మారుతోంది. ఉన్నత ఉద్యోగాలు దొరుకుతాయని భ్రమతో కొందరు గల్ఫ్‌కు వెళుతున్నారు. ఉద్యోగాల కోసం గల్ఫ్‌కు వెళుతున్న వారు అక్కడ తమకు తగ్గ పని దొరకక అల్లాడుతున్నారు. ఒకవేళ దొరికినా ఆ కంపెనీ ఎంతకాలం ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. దీంతో, స్వస్థలాన్ని వదులుకుని తాము గల్ఫ్‌కు వచ్చినందుకు తగిన శాస్తి జరిగిందని లోలోపల కుమి లిపోతు న్నారు. కాగా, అక్కడినుంచి తిరిగి స్వస్థలానికి రావడానికి గల అవకాశాలు లేకపో వడంతో కొందరు తమ సమస్యను సోషల్ మీడియా ద్వారా వారి వారి కుటుంబసభ్యులకు విజ్ఞప్తి చేశారు. వీరంతా కలిసి తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కలవడంతో వారు సమస్యను పరిష్కరించారు. బాధితులకు విమాన టిక్కెట్లనున తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడంతో భారత విదేశాంగ శాఖ సహాయంతో వారిని స్వదేశం చేర్చారు.

మహిళా కానిస్టేబుల్‌కు వేధింపులు

పోలీసుల అదుపులో నిందితుడు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఓ పోకిరి మహిళా కానిస్టేబుల్‌నే టార్గెట్ చేశాడు. షీ టీమ్స్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ ఫోన్ చేస్తే సదరు పోకిరి కఠిన పదజాలంతో మాట్లాడాడు. అంతటితో ఆగలేదు. అసభ్యకరమైన సందేశాలు పంపించాడు. వాటికి స్పందించకపోవడంతో ఆ మహిళా కానిస్టేబుల్ ఫోన్ నెంబర్‌ను పోర్న్‌వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా పరకాల మండలం సాగరవిడి గ్రామానికి చెందిన బీరం నిఖిల్‌కుమార్ ఇబ్రహీంపట్నంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. గతేడాది మంచాలలోని ఒక కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని మొబైల్ నంబర్‌కు అసభ్యకర సందేశాలు పంపాడు. ఫోన్ చేసి ఇబ్బందుల పాల్జేశాడు. బాధితురాలి గుర్తు తెలియని నెంబర్ నుంచి అసభ్యకర సందేశాలు వస్తున్నాయని రాచకొండ వాట్సప్ నెంబర్‌కు అక్టోబర్ 14,2016న సందేశం పంపింది. ఇబ్రహీంపట్నం షీటీమ్ ఎఎస్ఐ నర్సింహారెడ్డి బాధిత విద్యార్థిని వద్దకెళ్లి ప్రాథమిక సాక్ష్యాధారాలు సేకరించారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే కేసు నమో దు చేసి నిందితుడిని అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. అయితే అతని మీద పిర్యాదు చేసేందుకు బాధితురాలు ముందుకు రాలేదు. విచారనలో భాగంగా షీ టీమ్ మహిళా కానిస్టేబుల్ అసభ్యకర సందేశాలు పంపిన నిఖిల్‌కుమార్‌కు పోన్ చేశారు. అసభ్యకర సందేశాలు, ఫోన్ చేసి వివరాలు అడుగుతున్న సమయంలో పరుష పదజాలంతో మాట్లా డాడు.ఆగడాలు మితిమీరడంతో జనవరి 23న ఇబ్రహీంపట్నం పీఎస్ లో పిర్యాదు చేశారు. తన మీదే కేసు పెడుతుందా అని కోపోద్రిక్తుడైన అతడు మహిళా కానిస్టేబుల్‌ను మరింతగా వేధించసాగాడు. అయితే మహిళా కానిస్టేబుల్ నుంచి స్పందన లేకపోవడంతో ఏకంగా ఆమె ఫోన్ నెంబర్‌ను పోర్న్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. ఆమెకు అజ్ఞాత వ్యక్తుల నుంచి వందల పోన్ కాల్స్ వచ్చాయి.వారంతా అసభ్యకరంగా మాట్లాడి వేధించారు.

షీ టీమ్స్,పోలీసులు బీరం నిఖిల్‌కుమార్‌ను వరంగల్‌లో మంగళవారం అరెస్టు చేశారు. కేసును ఛేదించిన షీటీమ్స్‌ను రాచకొండ సీపీ మహేష్ భగ వత్ అభినందించారు. పోకిరీలు వేధిస్తే మహిళలు నిర్భయంగా వాట్సప్ నెంబర్ 9490617111కు సందేశ రూపంలో ఫిర్యాదు చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

వ్యక్తిగత కారణాలతోనే రోహిత్ ఆత్మహత్య

వాల్ కమిషన్ నిర్ధారణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పెను సంచలనం సృష్టించిన హెచ్‌సీయూ(హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ) పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలేనని అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఏకే రూపన్‌వాల్ కమిషన్ తేల్చి చెప్పింది. రోహిత్ వేముల మరణానికి దారితీసిన కారణాలపై దర్యాప్తు చేపట్టేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. వ్యక్తిగత కారణాలు, అసం తృప్తి తోనే రోహిత్ బలవన్మరణానికి పాల్పడ్డాడని, క్యాంపస్‌లో జరిగిన పరిణామాలకు రోహిత్ వేముల మృతికి సంబంధం లేదని రూపన్ వాల్ కమిషన్ సుస్పష్టం చేసింది. యూనివర్సిటీ నుంచి బహిష్కరణకు గురికావడంతో రోహిత్ వేముల ఒత్తిడికి గురైన మాట వాస్తవమే కావచ్చుని.. అయితే ఆత్మహత్యకు మాత్రం అదొక్కడే కారణం కాదని స్పష్టపర్చింది. రోహిత్ వేముల ఆత్మహత్య వివాదంలో అప్పటి కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి స్మృతి ఇరానీ, కేంద్ర మంత్రి దత్తాత్రేయ హెచ్‌సీయూ అధికారులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

టీటీడీ నిధులపై మీకేం అధికారం?

ఏపీ దేవాదాయ శాఖను నిలదీసిన హైకోర్టు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తిరుమల తిరుపతి దేవస్థానం నిధు లను వినియోగించుకునే అధికారం మీకెక్కడి? నుంచి వచ్చిందో చెప్పా లని హైకోర్టు ఏపీ దేవాదాయ శాఖను ఆదేశిం చింది. తిరుపతి విమా నాశ్రయం నుంచి కలూరు కూడలి వరకు తిరుపతి తిరుమల పట్ట ణా భివృద్ధి సంస్థ చేప ట్టిన బ్యూటిఫికేషన్ పనులకు రూ.పది కోట్ల నిధులను విడుదల చేయ రాదని తితిదే కార్య నిర్వహణాధికారిని హైకోర్టు ఆదేశి స్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు పనులను సొంత నిధు లతో చేపట్టవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవి తో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

నిజాయతీతో ఏదైనా సాధించొచ్చు

పౌరసరఫరాల కమిషనర్ సీవీ ఆనంద్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తే ఏదైనా సాధించవచ్చని పౌరసరఫరాల కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిచేస్తే కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పౌరసరఫరాల కమిషనర్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను సీఎం కె. చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ఎక్సెలెన్స్ అవార్డును అందుకున్న సందర్భంగా పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ ఉద్యోగులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు బుధవారం సి.వి.ఆనంద్‌కు అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఎక్సలెన్స్ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డు ఒక్కరి విజయం కాదని, సమష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. నాకు అవార్డు వస్తే మీకందరికీ వచ్చినట్టే, శాఖలోని ప్రతి ఒక్కరు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కింది స్థాయి నుండి పై స్థాయి వరకు నిజాయితీగా పని చేయడం వల్లే అవార్డు లభించింది అని పేర్కొన్నారు. నిజాయితీగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్న మా ర్పు మీ అందరిలో రావడం వల్లనే



పౌరసరఫరాల సంస్థకు మంచి గుర్తింపు లభి స్తుందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానంతో సత్వర ఫలితాలే లక్ష్యంగా చేపట్టిన సంస్కరణలు, విధాన నిర్ణయాల అమలులో ఉద్యోగుల కృషి వల్ల పౌరసరఫరాల శాఖకు ప్రశంసలు లభిస్తున్నాయన్నారు.

పైరవీలకు ఆస్కారం లేదు : పోచారం

బాన్సువాడ, కెఎన్ఎన్ : నిజమైన పేదప్రజలకు దేవాలయంగా ఇళ్ల నిర్మాణం చేపడతామని, పైరవీలకు ఆస్కారం ఇవ్వబోమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా, బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ శివారులో 500ల డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి మాట్లాడారు. బాన్సువాడ పట్టణంలో నిజమైన నిరుపేదలకే ఇళ్ల స్థలాలు మంజూరి జరుగుతుందని, ఎటువంటి పైరవీలకు, రాజకీయపార్టీలకు అతీతంగా నిరుపేదలు ఎవరైనా వారికే న్యాయం చేసేలా నావంతుగా కృషిచేస్తానని మంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా ఇండ్ల స్థలాలు పంపిణీచేస్తే పేదరికం పేదరికంగానే ఉండే ఆలోచన ఉండేదని అందుకే వినూత్న తరహాలో అసలైన నిరుపేదలు అద్దె ఇళ్ళలో, పూరిగుడిసెల్లో, రేకులలో నివసించేవారు. ఉండానికి ఇళ్లు లేనివారికి తెలంగాణ ముఖ్యమంత్రి ఆశయం నెరవేర్చే విధంగా అధికారులచేత ఎంపికచేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 500ల ఇళ్లకు 32 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని మంత్రి పేర్కొన్నారు.



జైడస్ క్యాడిలా బీపీ ఔషధానికి యూఎస్‌ఎఫ్‌డీఏ అనుమతి

న్యూఢిల్లీ : క్యాడిలా హెల్త్‌కేర్ బుధవారం నాడు ఒక ప్రకటనలో గ్రూపునకు చెందిన జైడస్ క్యాడిలా అమెరికా ఔషధ నియంత్రణ సంస్థనుంచి బ్లడ్ ప్రెషర్ ఔషధం మార్కెట్ చేసుకోవడానికి అనుమతి లభించిందని తెలిపింది. డిలిటియాజ్‌ హైడ్‌క్లోరైడ్ (టియాడిలిట్ ఈఆర్) క్యాపుల్స్ 120 ఎంజీ, 180 ఎంజీ, 300 ఎంజీ, 420 ఎంపీలను మార్కెట్ చేసుకోవడానికి అనుమతించిందని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. కాగా ఈ ఔషధాన్ని గ్రూపునకు చెందిన ఫార్ములేషన్ తయారీయూనిట్ అహ్మదాబాద్‌లోని ఫార్మా సెజ్‌లో ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొంది. ఈ ఔషధం కేవలం బ్లడ్ ప్రెషర్‌తో పాటు కొన్ని గుండెజబ్బులకు కూడా పనిచేస్తుందని క్యాడిలా ఒక ప్రకటనలో వివరించింది. దీంతో పాటు క్యాడిలా హెల్త్‌కేర్‌క యుఎస్‌ఎఫ్‌డీఏ నుంచి అజెలిస్టిన్ హైడ్రోక్లోరైడ్ 137 ఎంసీజీ నాస్ స్ప్రే, తుమ్ములు, ముక్కు రొంప, అలర్జీకి వాడుకోవచ్చునని, ఈ స్ప్రేను అహ్మదాబాద్‌లోని మోరాయాలోని ఫార్ములేషన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉత్పత్తి చేయడం జరుగుతోందని తెలిపింది. తాజాగా యూఎస్‌ఎఫ్‌డీఏ నుంచి అనుమతులతో కలుపుకుంటే కంపెనీకి ఇప్పటి వరకు 140 అనుమతులు లభించినట్లు అని ఒక ప్రకటనలో తెలిపింది. కాగా బీఎస్‌ఈలో దీని షేరు 1.48 క్షీణించి రూ.477.90 వద్ద మధ్యాహ్నం ట్రేడ్ అయ్యింది.



బయోకాన్ ఈయూ అనుమతుల దరఖాస్తు ఉపసంహరణ

బెంగళూరు : బయోకాన్ లిమిటెడ్.. యూరోపియన్ యూనియన్ నుంచి రెండు ఔషధాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే ఈయూ ఔషధ నియంత్రణా సంస్థ వారి ప్లాంట్‌ను సందర్శిస్తామని ప్రకటించిన వెంటనే దరఖాస్తులను ఉపసంహరించుకుంది. దీంతో బీఎస్ఈలో దీని షేరు ఏకంగా 8 శాతం క్షీణించింది. అయితే బయోకాన్ మాత్రం మరోసారి దరఖాస్తు చేసుకుంటామని చెబుతోంది. రొమ్ము కేన్సర్‌కు వాడే ఔషధం ట్రాస్టాజుమాబ్, ఫెగ్‌ఫిల్‌గ్రాస్టిమ్ ఈ రెండు ఔషధాలు చెమోథెరపి చికిత్స పొందుతున్న రోగులకు ఇన్‌ఫెక్షన్ సోకుండా అడ్డుకట్ట వేస్తుందని బయోకాన్ తెలిపింది. యూరోపియన్ మెడికల్ ఏజెన్సీ ప్లాంట్‌ను సందర్శించిన తర్వాత దరఖాస్తు చేస్తామని బయోకాన్ బీఎస్ఈకి బుధవారంనాడు సమాచారం అందించింది. యూరోపియన్ ఔషధ నియంత్రణా సంస్థ తమ ప్లాంటను సందర్శించిన తర్వాతనే అనుమతులు ఇస్తామని తెలిపిందని బయోకాన్ తెలియజేసింది. అయితే బీఎస్ఈకి ఎప్పుడు వారు తనిఖీకి వస్తారనే విషయం మాత్రం తెలియజేయలేదు. ఈ త్రైమాసికంలోనే తమ ప్లాంట్‌లలో ఎలాంటి లోపాలు లేకుండా చూస్తామని.. అటు తర్వాత ఈయుకు మరోసారి దరఖాస్తు చేసుకుంటమని తెలిపింది.

గ్రాన్యూల్స్ ఇండియా యూనిట్‌పై యుఎస్‌ఎఫ్‌డీఏ నివేదిక



న్యూఢిల్లీ : ప్రముఖ ఔషధ కంపెనీ గ్రాన్యుయెల్స్ ఇండియా చెందిన హైదరాబాద్‌లోని గగ్గిల్లాపూర్ ప్లాంట్‌ను అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ (యుఎస్‌ఎఫ్‌డీఏ) సందర్శించిందని కంపెనీ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ క్లీన్ చిట్ ఇచ్చిందని గ్రాన్యుయెల్స్ ఇండియా బీఎస్ఈకి కూడా సమాచారం అందించింది. తమ ప్లాంట్‌ను అక్టోబర్ 2016లో యుఎస్‌ఎఫ్‌డీఏ సందర్శించి అన్నీ విభాగాలను పరిశీలించి వారు సూచించిన నియమ నిబంధనల ప్రకారం పనిచేస్తున్నందుకు సంతృప్తిని వ్యక్తం చేసిందని ప్రకటనలో తెలిపింది. కాగా బీఎస్ఈ దీని షేరు 8 శాతం పెరిగి రూ.125.75 వద్ద మధ్యాహ్నం ట్రేడ్ అయ్యింది.

మార్కెట్ కళ కళ

• సెన్సెక్స్ 322 పాయింట్ల వృద్ధి • టాటామోటార్స్, సిప్లా హవా • గ్లోబల్ మార్కెట్లు లాభాల్లోనే

ముంబై : స్టాక్ మార్కెట్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సూచిలు బుధవారం నాడు ఏకంగా ఒక శాతం వరకు లాభపడ్డాయి. వరుసగా గత కొన్ని ట్రేడింగ్ సెషన్‌లలో నష్టాలను చవిచూశాయి. తాజాగా గ్లోబల్ మార్కెట్లు లాభాల బాటలో దూసుకుపోవడంతో సెంటిమెంట్ ప్రకారం దేశీయ మార్కెట్లు లాభాలను మూటగట్టుకున్నాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వు సమావేశం తాజా మినిట్స్‌కూడా వెల్లడికానున్నాయి. మార్కెట్లు ముగిసే నాటికి బీఎస్ఈ సూచి 321.86 పాయింట్లు లాభపడి 31,770.89 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ కూడా 103.15 పాయింట్లు లాభపడి 9,897.30 వద్ద ముగిసింది. బీఎస్ఈలో అత్యధికంగా లాభపడిన సూచిల విషయానికి వస్తే ఎఫ్ఎంసీజీ 2.94 శాతం, మెటల్ 1.72 శాతం, ఆటో 1.62 శాతం, బ్యాంకిగ్ 1.26 శాతం.. దీనికి వ్యతిరేకంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 0.18 శాతం, క్యాపిటల్‌గూడ్స్ 0.13 శాతం వరకు క్షీణించాయి.


బీఎస్ఈలో లాభాలను మూటగట్టుకున్న టాప్ ఐదు షేర్లు ఇలా ఉన్నాయి. టాటామోటార్స్ 3.57 శాతం, సిప్లా 3.54 శాతం, ఐటీసీ 3.01 శాతం, హెచ్‌యూఎల్ 3.00 శాతం, సన్‌ఫార్మా 2.69 శాతం... దీనికి వ్యతిరేకంగానష్టాలను చవి చూసిన షేర్లు ఇలా ఉన్నాయి. ఎన్‌టీపీసీ 1.05 శాతం, ఏషియన్ పెయింట్స్ 0.94శాతం, పవర్‌గ్రిడ్ 0.81 శాతం, సిప్లా 0.67 శాతం, లూపిన్ 0.56 శాతం వరకు నష్టపోయాయి.

దేశీయ సంస్థాగత మదుపరులు (డీఐఐ)లు పెద్దమొత్తంలో మార్కెట్లో షేర్లు కొనుగోలు చేయడంతో సెంటిమెంట్ మరింత బలపడింది. ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే జులై నెల రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 2.36 శాతం పెరిగినా.. డిఐఐలు పెద్దెత్తున షేర్లు కొనుగోలు చేశారు. గత నెలలో టోకు ద్రవ్యోల్బణం కూడా 1.88 శాతానికి ఎగబాకింది. ఐదు నెలలో ద్రవ్యోల్బణం పెరగడం ఇదే మొదటిసారి. దీనికి ప్రధానకారణం ఆహార పదార్థాల ధరలు పెరగడమే కారణం. అయితే పారిశ్రామికవేత్తలు వడ్డీరేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. పారిశ్రామికోత్పత్తి మందగించిందని వారు ఫిర్యాదు చేస్తున్నారు.

రిటైల్, టోకు ద్రవ్యోల్బణం మరింత పైకి


● మోర్గాన్ స్టాన్లీ నివేదిక ● వడ్డీ రేట్ల తగ్గింపు అనుమానమే

రిటైల్, టోకు ద్రవ్యోల్బణం గత నెలలో అంటే జులైలో పోటీ పడి పెరిగిపోయాయి. అయితే రాబోయే నెలల్లో మరింత పెరిగే అవకాశాలున్నాయని మోర్గాన్‌స్టాన్లీ తాజా నివేదికలో వెల్లడించింది. దీంతో అక్టోబర్‌లో జరిగే రిజర్వు బ్యాంకు ద్రవ్యపరపతి సమీక్షలో వడ్డీరేట్లు తగ్గించడానికి అవకాశాలు పరిమితంగా ఉంటాయని తెలిపింది.



రిటైల్, టోకు ద్రవ్యోల్బణాలు జూన్‌నెలలో కాస్త తగ్గినా.. రాబోయే నెలల్లో మాత్రం మరింత పెరగడానికి అవకాశాలు న్నాయని తెలిపింది. టోకు ద్రవ్యోల్బణం విషయానికి వస్తే జులై నెలలో 1.88 శాతానికి ఎగబాకగా.. అంతకు ముందు జూన్ నెలలో 0.90 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ఆహార పదార్థాల ధరలు పెరగడం.. ముఖ్యంగా కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. జులై నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 2.36 శాతానికి ఎగబాకింది. ఇక్కడ ప్రధానంగా చెప్పుకోవాలంటే చక్కెర, మిఠాయిల్లో వినియోగించే పదార్థాలు, పొగాకు తదితర వస్తువుల ధరలు పెరిగాయి.

తమ అంచనా ప్రకారం ఆగస్టు నెల రిటైల్, టోకు ద్రవ్యో ల్బణాలు వరుసగా 3.0 శాతం, 2.1 శాతం వరకు పెరగవచ్చు నని అంచనా వేసింది. దీనికి మోర్గాన్ చెబుతున్న కారణాల విషయానికి వస్తే





ప్రస్తుతం ధరల సరళిని బట్టిచూస్తే ఆహార పదార్థాల ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, దీంతో పాటు గ్లోబల్ కమాడిటీ ధరలు కూడా పెరుగుతున్నా యని మోర్గాన్‌స్టాన్లీ పరిశోధన పత్రంలో వెల్లడించింది.

ఈ నెల జరిగిన ఆర్‌బీఐ ద్రవ్యపరపతి సమీక్షలో రిజర్వ్‌బ్యాంకు కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. అయితే వడ్డీరేట్లను మరింత తగ్గించాలని ఆర్‌బీఐ ఒత్తిడి పెరుగుతోంది. ఎందుకుంటే ద్రవ్యోల్బణం అత్యంత కనిష్ఠానికి దిగివచ్చింది కాబట్టి వడ్డీరేట్లు తగ్గించాలనే డిమాండ్ ఉంది. అయితే మోర్గాన్ స్టాన్లీ మాత్రం సమీప భవిష్యత్తులో వడ్డీరేట్ల కోత జోలికి ఆర్‌బీఐ వెళ్లే అవకాశాల్లేవని, క్రమంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ నాలుగు శాతానికి ఎగబాకుతుందని మోర్గాన్‌స్టాన్లీ అంచనా వేసింది. ఈ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుతుందని.. తాజా గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే అక్టోబర్‌లో జరిగే ద్రవ్యపరపతి సమీక్షలో వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగే అవకాశాలున్నాయని చెబుతోంది.

కోల్ ఇండియా మూలధన వ్యయం రూ.8,500 కోట్లు

కోల్‌కతా : ప్రభుత్వరంగానికి చెందిన కోల్ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరం 2017-18లో మూలధనం వ్యయం కింది రూ.8,500 కోట్ల వ్యయం చేస్తుందని తాజా వార్షిక నివేదికలో వెల్లడించింది. కాగా దేశంలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో కోల్ ఇండియా 84 శాతం బొగ్గును ఉత్పత్తి చేస్తోంది. దీంతో పాటు కంపెనీకి చెందిన వివిధ ప్రాజెక్టులపై రూ.6,500 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. వాటిలో క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌టీపీపీ), సోలార్ పవర్, ఎరువుల ప్లాంట్‌లు, కోల్ గ్యాసిఫికేషన్, భారత్‌తో పాటు విదేశాల్లో బొగ్గు బ్లాకులను టేకోవర్ చేయడం, సీబీఎం (కోల్ బెడ్ మేథాయిన) తదితర వాటిపై ఈ ఆర్థిక సంవత్సరం వ్యయం చేయాలనుకుంటున్నట్లు వార్షిక నివేదికలో వివరించింది. ఈ ఆర్థికసంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 660 మిలియన్ టన్నులు నిర్ణయించుకంది. గతేడాదితో పోల్చుకుంటే 8.3 శాతం వృద్ధి కనిపించింది. కాగా వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే 2018-19లా బొగ్గు ఉత్పత్తి 773.70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు 28.25 శాతం వృద్ధిని సాధించాలనుకుంటోంది.

అదే 2019-20 నాటికి బొగ్గు ఉత్పత్తి 908.10 మిలియన్ టన్నులుగా నిర్ణయించింది వార్షిక వృద్ధిరేటు 12.98 శాతం సాధించాలనుకుంటోంది. 2014-15 ఆర్థిక సంవత్సరం నివేదిక ప్రకారం పారిస్ ప్రోటోకాల్‌ను దృష్టి పెట్టుకొని ఇతర రంగాలపై దృష్టిపెట్టింది. ఉదాహరణకు పునరుత్పాతక విద్యుత్‌పై ఉదాహరణకు సౌర విద్యుత్, క్లిన్ ఎనర్జీ ఉదారణకు కోల్‌మైన్ మెథాయిన్, కోల్ బెడ్ మెథాయిన్, ప్రభుత్వం సూచనాల మేరకు కోల్ టూ లిక్విడ్, అండర్‌గ్రౌండ్ గ్యాసిఫికేషన్‌లపై దృష్టి పెట్టింది. బొగ్గుమంత్రిత్వశాఖతో పాటు కోల్ ఇండియా లిమిటెడ్ విజన్ డాక్యుమెంటు 2030ని విడుదల చేసింది. భవిష్యత్తులో జాతీయ ఇంధన రంగం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో విజన్ డాక్యుమెంటులో పేర్కొందని నివేదిక తెలిపింది.

ఐడీఎఫ్‌సీ బ్యాంకు బెనిఫిట్స్ కార్డు ఆవిష్కరణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: డిజిటైజ్డ్ ఎంప్లాయి బెనిఫిట్స్ విభాగంలో అగ్రగామి అయిన జెటాతో భాగస్వామ్యం చేసుకుని ఐడీఎఫ్‌సీ బ్యాంకు కార్పొరేట్స్ కోసం అత్యంత సృజనాత్మక పరిష్కారం - ఐడీఎఫ్‌సి బ్యాంకు బెనిఫిట్స్‌ను ఆవిష్కరించింది. దీనిద్వారా ఉద్యోగులు తమ ఖర్చులు, క్లయిమ్స్‌ను డిజిటైజ్ చేయడంతో పాటు ఈ విధానాన్ని అతి సులభంగా, వాస్తవ సమయంలో, పేపర్‌లెస్‌గా చేసుకోవచ్చునని ఐడిఎఫ్‌సి బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అవతార్ మోంగా చెప్పారు. జెటా సహకారం తో ఐడిఎఫ్‌సి బెనిఫిట్స్ సొల్యూషన్‌ను అభివృద్ధి చేశామన్నారు. ఇది సంప్రదాయ బ్యాంకింగ్ బంధానికి ఆవల బ్యాంకు తరహా చెల్లింపు ఫీచర్‌ను అందిస్తుందని, ఉద్యోగులతో పాటు యాజమాన్యాలకు విలువ ప్రతిపాదన అందిస్తుందని తెలిపారు. బెనిఫిట్స్ కార్డు, జెటా యాప్ వినియోగదారుల అనుభవా లను వృద్ధి చేయడంతో పాటు ఉద్యోగులకు పూర్తి సౌకర్యం, ఫ్లెక్సీబిలిటీని అందిస్తూనే ఎంప్లాయర్స్‌కు తమ రీఇంబర్స్‌మెంట్లను డిజిటల్‌గా సమీక్షించి, నిర్వహించడానికి తోడ్పతుందని అవతార్ మోంగా అన్నారు. జెటా సీఈవో రాంకీ గడ్డిపాటి మాట్లాడుతూ, ఐడిఎఫ్‌సి బ్యాంకుతో భాగస్వామ్యం చేసుకోవడంతో సంయుక్తంగా ఉద్యోగుల ప్రయోజనాలను తర్వాత దశకు అత్యాధునిక డిజిటైజ్డ్ పన్ను ప్రయోజనాలను బ్యాంకు ఖాతాదారులకు అందించడం ద్వారా తీసుకువెళ్ళనున్నామన్నారు. డిజిటల్ కార్యక్రమాల ద్వారా లక్షలాది శాలరీడ్ ప్రొఫెషనల్స్‌ను పరిశ్రమల వ్యాప్తంగా చేరుకోవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని రాంకీ అన్నారు. తొలుత ఈ సొల్యూషన్‌ను ఇంటిగ్రేటెడ్ బెనిఫిట్స్ కార్డుగా మెడికల్, మీల్, ఎల్‌టీఏ, ఫ్యూయల్ రీఇంబర్స్‌మెంట్స్ కోసం ఆవిష్కరించినప్పటికీ త్వరలోనే అలవెన్స్‌లకు సంబంధించిన ఇతర విభాగాలకూ విస్తరిస్తామని అన్నారు. ఉద్యోగులు ఐడిఎఫ్‌సి బెనిఫిట్స్ కార్డు ప్రయోజనాలను జెటా మొబైల్ యాప్ లేదంటే వెబ్, జెటా సూపర్ ట్యాగ్ ద్వారా అందుకోవచ్చన్నారు.

సామాజిక భాధ్యత విస్తరిస్తున్నాం

ఎయిర్‌టెల్ ఉభయ రాష్ట్రాల సీఈవో వెంకటేశ్ విజయరాఘవన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోయే విధంగా, పీడిస్తున్న రుగ్మతలపై ప్రజల్లో అవగాహన పెంపొందే విధంగా ఏ సంస్థ సామాజిక కార్యక్రమాలు చేపట్టినా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీతో సహాయం అందజేస్తున్నామని భారతీ ఎయిర్‌టెల్ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సీఈవో వెంకటేశ్ విజయరాఘవన్ తెలిపారు. రకరకాల కాలుష్యాలతో దెబ్బతింటున్న ప్రజారోగ్యాలు, వివిధ రకాల జబ్బులు, వాటికి దూరంగా ఉండేందుకు అవలంబించాల్సిన విధానాలు, మానసిక, శారీరక ఆరోగ్యానికి నిత్య జీవన విధానంపై అనేక కోణాల్లో అవగాహన కార్యక్రమాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ దిశగా విస్తృత ప్రచారం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయికి కూడా చేరాలని ఆకాంక్షించారు. ఈనెల 19, 20 తేదీల్లో హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ 20వేల మందితో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ఎయిర్ హైదరాబాద్ మారథాన్' కార్యక్రమానికి సంబంధించి బుధవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 50కిపైగా స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం పంచుకుంటున్నాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే 400 శాతం వృద్ధి నమోదైందని, వైవిధ్యమైన సామాజిక కారణాల కోసం తమ సంస్థ రూ.60 లక్షలు ఖర్చు చేసేందుకు సిద్ధమైందని తెలిపారు. ఇషా విద్యా, ఆరోహి బ్లడ్‌బ్యాంకు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, హీల్ ఎ చైల్డ్, హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్, మోహన్ ఫౌండేషన్, ఆపరేషన్ ఐసైట్ తదితర స్వచ్ఛంద సంస్థలకు భారతీ ఎయిల్ టెల్ తరపున ఆర్థిక చేయూత ఇస్తున్నామన్నారు.

ట్రేడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 19న జాబ్‌మేళా

హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బిజినెస్ టు బిజినెస్ పోర్టల్ ట్రేడ్ హైదరాబాద్ డాట్ కామ్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఈవెంట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగ మేళాను నిర్వహించనుందని ట్రేడ్ హైదరాబాద్ డాట్ కామ్ డైరెక్టర్ కుశలవ్ కుమార్ తెలిపారు. ట్రేడ్ హైదరాబాద్ డాట్ కామ్‌లో ఈవెంట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ మార్కెటింగ్, నెట్ వర్కింగ్ మార్కెటింగ్, టెలీ మార్కెటింగ్, బిజినెస్ డెవలప్‌మెంట్ రంగాలలో ఉన్న పలు ఉద్యోగ అవకాశాల కోసం ఈ ఉద్యోగమేళా నిర్వహించనున్నామని కుశలవ్ తెలిపారు. ఏదేనీ డిగ్రీ లేదా ఎంబిఏ పూర్తిచేసిన అభ్యర్థులు, ఫ్రెషర్స్, గతంలో ఉద్యోగ అనుభవం ఉన్నవారు ఈ మేళలో పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ ఉద్యోగ మేళాలో పాల్గొనడం కోసం అభ్యర్థులు ఎలాంటి ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.




ఇందులో ఎన్నికైన అభ్యర్థులకు రూ.10,500 నుంచి రూ.16,500 వరకు వేతనం, టీఏ, డీఏ, బిజినెస్ అలవెన్సులతో ఉద్యోగంలోకి తీసుకోవవడం జరుగుతుందని కుశలవ్ కుమార్ వివరించారు. కొత్తపేటలోని ట్రేడ్ హైదరాబాద్ డాట్ కాం డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగే ఈ జాబ్‌మేళాలో అర్హత గలవారు ముందస్తుగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు.

ఎక్కువ జీఎస్టీ రేటుతో లీజింగ్ పరిశ్రమ వృద్ధికి ఆటంకం

• జీఎస్టీలో 28 శాతం పన్ను

కోల్‌కతా : వస్తు సేవల పన్ను (జీఎస్టి)లో కొన్ని రంగాలపై అధిక పన్ను విధించడంతో ఆయా రంగాలల్లో వృద్ధికి ఆటంకం కలుగుతోంది. తాజాగా రూ.5,500 కోట్ల విలువ కలిగిన క్యాపిటల్‌గూడ్స్ రంగం ఏడాదికి 15-20 శాతం చొప్పున వృద్ధి చెందుతోంది. ఇటీవల ప్రభుత్వం జీఎస్టిలో 28



శాతం పన్ను రుద్దడంతో ఈ రంగం కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తు న్నాయి. జీఎస్టి అమల్లోకి రావడానికి ముందు ఈ రంగంపై 5 నుంచి 15 శాతం వరకు పన్ను భారం పడేది. అధిక జీఎస్టిరేటు విధించడంతో అధిక మూలధనం కావాల్సి ఉంటుంది. దీంతో క్యాపిటల్ గూడ్స్ రంగానికి చెందిన పరికరాల ధరలు పెరిగిపోతాయని ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ మహేశ్ థాకూర్ చెప్పారు.

ప్రభుత్వం క్యాపిటల్స్‌గూడ్స్‌ను విలాసవంతమైన లేదా.. ఆరోగ్యానికి హానికరం కలిగించేజాబితాలో చేర్చరాదని కోరా రు. జీఎస్టిలో తక్కువ పన్ను వసూలు చేస్తే క్యాపిటల్ గ్రూపు లీజింగ్ పరిశ్రమ వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

స్థూల దేశీయోత్పత్తిలో క్యాపిటల్‌గూడ్స్ రంగం వాటా రెండు శాతం కంటే తక్కువగా ఉందని... అదే గ్లోబల్ సరాసరి 10 శాతమని ఆయన అన్నారు. జీఎస్టియే కాకుండా ఇతర అంశాలు కూడా ఈ రంగాన్ని దెబ్బతీస్తున్నాయని వాటిలో ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, పీనల్ ఇంట్రెస్ట్/ ఈఎంఐ చెల్లింపులో ఆలస్యం జరిగినా ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. చేతిలో ఉన్న ఆస్తుల విక్రయాలపై ప్రస్తుతం ఉన్న నిబంధనలు మార్చాలని ఆయన సూచించారు. ఈ రెండు అంశాల వల్ల మూలధనంతో ఇబ్బంది పడుతున్న ఎస్ఎంఈ కంపెనీల యజమనులు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఉదాహరణకు నిర్మాణరంగానికి చెందిన పరికరాలు, వ్యాగెన్స్, భారీ యంత్రాలు, కారు లిజింగ్‌లతో పాలు ఇతర అంశాలు వీటిలో ఇమిడి ఉన్నాయి. కొత్తగా జీఎస్టి అమల్లోకి వచ్చినందు వల్ల ఈ ఇబ్బందులు మరింత ఎక్కువయన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే లీజింగ్ వ్యాపారంలో భారత్ వాటా కేవలం మూడు శాతమని, దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఈ రంగానికి చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చైనా రసాయనాల దిగుమతిపై డంపింగ్ యాంటి డ్యూటీ

● మరో ఐదేళ్ల పాటు పొడిగింపు

● దేశీయ పరిశ్రమల ప్రయోజనాల కోసం

న్యూఢిల్లీ : చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న రసాయనాలపై ప్రభుత్వం మరో ఐదేళ్ల పాటు యాంటి డంపింగ్ డ్యూటీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న రసాయనాన్ని పీటీఎఫ్ఈ అంటారు. దీన్ని నాన్ స్టిక్ పాన్‌తో పాటుఇతర కుక్‌వేర్‌లకు కోటింగ్‌గా వాడుతుంటారు. దేశీయ పరిశ్రమ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం చైనా నుంచి దిగుమతి చేసుకొనే రసాయనాలపై సుంకాన్ని మరో ఐదేళ్ల పాటు పొడిగించింది.



రెవెన్యూ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో చైనా నుంచి దిగుమతి చేసుకునే పోలి టెట్రాఫ్లోరి యెథైలెన్ (పీటీఎఫ్ఈ)పై టన్నుకు 2,637 డాలర్లు సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈ సుంకాన్ని ఐదు సంవత్సరాల పాటు అంటే ఆగస్టు 2011లో మొదలుపెట్టింది. అటు తర్వాత దాన్ని గత ఏడాది ఒక ఏడాది పాటు మళ్లీ పొడిగించింది.

చైనా నుంచి పెద్దమొత్తంలో రసాయనాలు భారత్ మార్కెట్లను ముంచెత్తుతున్నాయని.. దీంతో పాటు దేశంతో దీనికి సంబంధించిన ఉత్పత్తితో పాటు వినియోగం పెరిగిపోవడంతో దేశీయ పరిశ్రమ ఇబ్బందుల్లోకి వెళుతోందని రెవెన్యూశాఖ వెల్లడించింది. చైనా నుంచి దిగుమతులు పెరిగిపోవడంతో దేశీయ పరిశ్రమ ఉత్పత్తి చేస్తున్న వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని తెలిపింది. చైనా నుంచి పెద్దమొత్తంలో దిగుమతుల వల్ల దేశీయ కంపెనీల లాభాలతో పాటు పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపుతోందని అందుకే యాంటీ డంపిగ్‌సుంకం విధిస్తున్నామని రెవెన్యూ వివరించింది.

వాణిజ్య పరిశ్ర మల మంత్రి నిర్మలా సీతారామన్ గత వారం రాజ్యసభలో మాట్లాడుతూ చైనా నుంచి దిగుమతి అవుతున్న 93 వస్తువులపై యాంటి డంపింగ్ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఉత్పత్తులు ఇలా ఉన్నాయి. రసాయనాలు, పెట్రోరసాయనాలు, ఉక్కు, ఇతర లోహాలు, ఫైబర్, యార్న్, యంత్రాలు, రబ్బర్, ప్లాస్టిక్ ఉత్పత్తులతో పాటు ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువుల, కన్స్యూమర్‌గూడ్స్‌తో పాటు ఇతర వస్తువులున్నాయి. చైనా నుంచి భారత్ దిగుమతులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. 2016-17లో 6128 కోట్ల డాలర్ల దిగుమతులు జరగ్గా, అంతకు ముందు ఆర్థిక సంవత్సరం 6170 కోట్ల డాలర్ల దిగుమతులు జరిగాయి.

100 డొల్ల కంపెనీలపై బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఆడిట్

ముంబై : స్టాక్‌ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు అనుమానిత 331 డొల్ల కంపెనీల్లో 100 కంపెనీలపై బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు ఆడిటింగ్ మొదలుపెడతాయని సెబి వర్గాలు మీడియాకు తెలియజేశాయి. మొదటిదశలో 100 కంపెనీ లను ఎంపిక చేసి వాటి ఆడిటింగ్‌కు ప్యానెల్ ఆడిటర్లను నియమించే అవకాశాలున్నాయని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. మొత్తం అనుమానిత 331 డొల్ల కంపెనీల్లో కొన్ని కంపెనీలు తప్పించి మిగిలిన కంపెనీల్లో ఎలాంటి లావాదేవీలు జరగడం లేదు. కొన్ని కంపెనీలపై స్టాక్ ఎక్స్ఛేంజీలు ట్రేడింగ్‌ను కూడా నిలిపి వేశాయి. ఈ కంపెనీలపై విచారణ పూర్తయ్యేవరకు ప్రమోటర్ల షేర్లను చలామణి కాకుండా (ఫ్రీజ్) చేయాలనే ఆలోచనలో స్టాక్ ఎక్స్ఛేంజీలున్నాయి. మొత్తం 331 కంపెనీల్లో 162 బీఎస్ఈలో లిస్ట్ అవుతున్నాయి. చేతికి అందిన గణాంకాలను బట్టి చూస్తే 154 కంపెనీల్లో మూడో వంతు కంపెనీలు అంటే 50 వరకు గత కొన్ని సంవత్సరాల నుంచి నష్టాలను చూపిసున్నాయి. మరో డజను కంపెనీలు గత ఆర్థిక సంవత్సరం అమ్మకాలు సున్నాగా చూపిస్తున్నాయి. అదే సమయంలో ఈ కంపెనీలో రిటైల్ ఇన్వెస్టర్లతో పాటు హైనెట్‌వర్తు ఇండివ్యూడి వల్స్‌కు 95% వాటాలు కలిగి ఉన్నారని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రైవేట్ బ్యాంకుల్లోనే మొదటిసారిగా కరూర్‌వైశ్యా బ్యాంకు ఆధార్ అనుసంధాన కేంద్రం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కరూర్‌వైశ్యా బ్యాంకు మొదటిసారిగా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించింది. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో దేశంలో మొదటిసారిగా ఈ బ్యాంకు ఈ తరహా సేవలను చెన్నైలో ప్రారంభించింది. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (వుడాయ్) బెంగళూరు రీజియన్ ఆఫీసు అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డిఎం గజారే బుధవారం ఈ సర్వీసులను ఆవిష్కరించారు. బ్యాంకు ఖాతాలన్నీ ఆధార్‌తో అనుసంధానం చేయాలని జులై 13న వుడాయ్ వాణిజ్య బ్యాంకులను కోరడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బ్యాంకు తెలిపింది. తమ ఖాతాదారులంతా సంబంధిత డాక్యుమెంట్లతో ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరింది. దేశవ్యాప్తంగా ఉన్న ఈ బ్యాంకు 75 శాఖల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని కేవలం 15 నిమిషాల్లోనే ఆధార్ అనుసంధానం కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు బ్యాంకు తెలిపింది.



జగన్‌వన్నీ అబద్ధాలే..

• నంద్యాల రోడ్‌షోలో ఎమ్మెల్యే బాలకృష్ణ



నంద్యాల, ఆంధ్రప్రభ : బ్యాలెట్‌ను బుల్లెట్‌గా మార్చి ప్రత్యర్థులను కాల్చి వేయాలని ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. లోటు బడ్జెట్‌లో వున్న రాష్ట్రాన్ని అనన్యమైన సమర్థతతో, అపారమైన అనుభవంతో గాడిలో పెడుతూ ప్రగతిపథంలో పయనింపజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విధానాలను తప్పుపడితే ప్రజలే శాస్తి చెబుతారని హెచ్చరించారు. ఒకరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన నంద్యాల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో మంత్రి అఖిలప్రియ, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిలతో కలిసి నిర్వహించిన రోడ్‌షోలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనదైన శైలిలో ప్రసంగిస్తూ కొందరు కోతి చేష్టలతో ఓట్లు అడగడానికి వస్తారని, వారిపట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డికి ఆస్తులు లేకపోతే సిబిఐ, ఇ.డి లు ఆస్తులను ఏవిధంగా జప్తు చేసుకున్నాయని ప్రశ్నించారు. తనకు పేపర్లు, టి.వి.లు లేవంటున్న జగన్మోహన్ రెడ్డి సాక్షి టి.వి, పేపరు ఎవరిదో సెలవివ్వాలన్నారు. శిల్పా సోదరుల తీరు పాలు తాగి తల్లి రొమ్ము గుద్దినట్టుగా వుందని విమర్శించారు.

ఉప ఎన్నికపై సర్వేలు నిషేధం

• ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉప ఎన్నికలు జరుగుతున్న నంద్యాలలో సర్వేలను నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు, ఆయా పార్టీల నేతలు, సంఘాలు ఓటర్లను కలిసి వారి మనో భావాలను, వివిధ ప్రశ్నావళితో కూడిన అంశాలను ప్రశ్నించవద్దని.. అలా చేసిన వారిపై చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఎగ్జిట్‌పోల్స్, ఎన్నికల ముందు ఎటువంటి సర్వేలు జరపరాదని ఆదేశించింది. నంద్యాలలో విద్యార్థుల పేరుతో కొంతమంది యువతీ, యువకులు ప్రజలను నేరుగా కలుస్తూ త్వరలో జరిగే ఎన్నికల్లో ఎవరికి ఓటేస్తారంటూ ప్రశ్నలు సంధిస్తున్నారని, మరికొంతమంది ఆయా పార్టీల ముసుగులో నేరుగా ఓటర్లను కలుస్తూ వారి మనోభావాలను తెలుసుకుంటున్నారని ఈసీ గుర్తించింది. ఇరు పార్టీల నేతలు పోటాపోటీగా ఎన్నికల సంఘాన్ని కలిసి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాలను అధ్యయనం చేసిన రిటర్నింగ్ అధికారి ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వడంతో సర్వేలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

పెరిగిన వేడి అందని నాడి!

• పైకి ప్రచార ఆర్భాటం • లోన గుండెను పిండే బెంగ • ప్రతి తలుపూ తడుతూ.. ప్రతి ఓటరును పలకరిస్తూ... పదునైన ప్రసంగాలు • ఘాటైన విమర్శలు • పవన్ తటస్థం.. ఎవరికి లాభం?• గంగుల చేరిక తెదేపాకు ఊపు?!






నంద్యాల, ఆంధ్రప్రభ : నంద్యాలలో ఎన్నికల వేడి పెరిగింది... అయితే, జనం నాడి మాత్రం అందడం లేదు... ప్రతి వీధి, ఊరు, వాడలను ప్రధాన పార్టీలు ఇప్పటికే రెండు మూడు సార్లు చుట్టేశాయి. ప్రతి తలుపూ తట్టాయి. అన్ని సామాజిక వర్గాలను పలకరించాయి. ఈ నేపథ్యంలో బుధవారం కీలక పరిణామాలు సంతరించుకున్నాయి. జనసేన అధినేత ఈ ఎన్నికల్లో తాము తటస్తంగా ఉంటామని ప్రకటించారు. మరోవైపు నంద్యాల నియోజకవర్గంలో బాగా పట్టున్న నేత గంగుల ప్రతాపరెడ్డి తెలుగుదేశంలో చేరడంతో రాజకీయం మంచి రసపట్టులో పడింది. ప్రధాన పార్టీలు స్థానిక నేతలతో నిత్యం చిన్న, పెద్ద సమావేశాలు జరుపుతూనే ఉన్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయరాదన్న పట్టుదల పార్టీల్లో ముఖ్యంగా తెదేపా, వైకాపాల్లో కనిపిస్తోంది. ఏ చిన్నపాటి అవకాశాన్నీ వదలకుండా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అన్ని ప్రయత్నాలను నేతలు చేస్తున్నారు. ప్రతి రోజూ లక్షలాది రూపాయిలు వ్యయం చేసి భారీగా జనాన్ని పోగేసి మరీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీలు ప్రచార లోపం లేకుండా విశ్వప్రయత్నాలు చేస్తున్నా, లోలోపల మాత్రం బెంగటిల్లుతున్నాయి. గెలుపు ఖాయమని ఘంటాపథంగా పైకి చెబుతున్నా, ప్రతి ఓటు ఎంతో అమూల్యమైనదిగానే పరిగణిస్తున్నారు. ప్రచార పర్వంలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి నూతన పంథాను ఆవిష్కరించగా, తెదేపా మాత్రం అంతుచిక్కని వ్యూహాలతో చాపకింద నీరులా పరిస్థితిని చక్కబెట్టేస్తోంది. గ్రామీణ స్థాయిలోనే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో కూడా నాలుగు ఓట్లను వేయించగల గల్లీ స్థాయి నేతలను కూడా వదలడం లేదు. తనదైన శైలిలో పదునైన వ్యాఖ్యలతో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి నిస్సందేహంగా ప్రచార పర్వంలో కొత్త అలజడిని సృష్టించారు. ఆయనకు ధీటుగా మంత్రులు స్పందిస్తున్నా అంతే స్థాయిలో ప్రభావం చూపించిందా అంటే చెప్పలేని పరిస్థితి. అయితే, జగన్‌తో పాటు అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, మహిళా నేత రోజా, తదితరులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు జనంలోకి చొచ్చుకుపోయినా, అవి ఎటువంటి ప్రభావం చూపనున్నాయన్నది కూడా ప్రశ్నార్థకమే. తాత్కాలికంగా అటువంటి వ్యాఖ్యలు ఈలలు, చప్పట్లు కొట్టించినా, చల్లారిన తర్వాత పరిస్థితి భిన్నంగా ఉంటుందన్నది తేదేపా అంచనా. కచ్చితంగా తమకే లాభిస్తుందన్న ఆశావహ దృక్పథంతో తేదేపా నేతలు ఉన్నారు. ఇక బుధవారం బాలకృష్ణ రోడ్ షోలతో తెదేపా శ్రేణుల్లోను, నేతల్లోనూ ఆత్మవిశ్వాసం పెరిగింది. అలాగే, 19, 20 తేదీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నంద్యాల పర్యటనతో పరిస్థితి పూర్తిగా తమకు అనుకూలంగా మారుతుందన్న నమ్మకంతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. కాగా, తమ పార్టీ తటస్తంగా ఉంటుందని జనసేన అధినేత బుధవారం ప్రకటించడంతో నియోజకవర్గంలోని ఆయన అభిమానులు, కార్యకర్తలు ఏ పార్టీకి మొగ్గు చూపుతారన్నది ఆసక్తిగా మారింది. మెజారిటీ జనసేన అభిమానుల ఓట్లు తమకేనని వైకాపా నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, మహిళా, యువ ఓటర్లు జగన్‌కే ఆకర్షితులవుతారని అంటున్నారు. అయితే, జనసేన అధినేత కీలక ప్రకటనపై తేదేపా నేతలు మాత్రం ఆచితూచి మాట్లాడుతున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిమతానికి వ్యతిరేకంగా అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్‌కు ఎలా ఓటేస్తారని సర్దిచెప్పుకుంటున్నారు. భూమా కుటుంబంతో పవన్‌కు ఉన్న అనుబంధం దృష్ట్యా, ఆయన అభిమానుల ఓట్లు తమకే పడతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలావుండగా, నంద్యాల నియోజకవర్గంలో బాగా పట్టున్న గంగుల కుటుంబం నుంచి మాజీ ఎంపి ప్రతాపరెడ్డి బుధవారం తెదేపాలో చేరడంతో రాజకీయం మరింత రసకందాయంలో పడింది. గంగులకు గోస్పాడు, నంద్యాల పట్టణంలో మంచి పట్టు ఉందని, బలబలాల్లో స్పష్టమైన తేడా కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇటీవలే ఆయన సోదరుడు గంగుల ప్రభాకరరెడ్డి వైకాపా ఎమ్మెల్సీగా ఎన్నికైన విషయం తెలిసిందే. శిల్పా మోహనరెడ్డి సోదరుడు ప్రభాకరరెడ్డి వలెనే గంగుల ప్రభాకరరెడ్డి కూడా వైకాపా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి సోదరుడిని అనుసరిస్తారా లేదా అన్న ఆసక్తి ఇప్పుడు జనంలో నెలకొంది.

ఏదిఏమైనా, ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల ఓటర్లు స్థానిక పరిస్థితులకు అనుకూలంగా ఎవరికి ఓటేయాలో నిర్ణయించేసుకున్నారని, అర్బన్ ప్రాంతాల్లో ఉంటున్న వేలాది మంది ఉద్యోగులు, నిరుద్యోగ యువత ఎటు మళ్లు తారన్న దానిపైనే అభ్యర్థుల విజయావకాశాలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.

మా పార్టీ తటస్థం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కర్నూలు జిల్లా నంద్యాల ఉపఎన్నికలతో పాటు కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో తటస్థంగా ఉండాలని జనసేన పార్టీ నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం జరిగాకే నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతామని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. నంద్యాల ఉపఎన్నికలు, కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ప్రకటించలేదని ఎవరైనా తమ పార్టీ మద్దతు ఉందని ప్రకటిస్తే ఆ విషయాన్ని ఎవరూ పరిగణలోకి తీసుకోవద్దని పవన్ బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. నంద్యాల ఉపఎన్నికల్లో జనసేన పార్టీ వైఖరేంటని అన్ని రకాల వర్గాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయని తాము మాత్రం ఈ ఎన్నికల్లో తటస్థంగా ఉండాలన్న నిర్ణయానికి వచ్చామని పవన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నంద్యాల ఉపఎన్నికల్లో తమ పార్టీ తరపున మైనారిటీ అభ్యర్థిని పోటీకి పెట్టామని ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని లేఖ కూడా రాశారని ఆయన అన్నారు. జనసేన పార్టీ నిర్మాణ దశలో ఉందని ప్రజల్లో తమ పార్టీకి మద్దతు ఉన్నప్పటికీ నంద్యాల ఉపఎన్నికనేనని సాధారణ ఎన్నికలు కాకపోవడంతో తాము తటస్థంగా ఉండదలుచుకున్నామని చెప్పారు. విజయవాడ వెళ్ళినపుడే నంద్యాల ఎన్నికల్లో తమ పార్టీ వైఖరిపై నిర్ణయం ప్రకటించి ఉండేవాడినని అయితే క్షేత్రస్థాయిలో రకరకాల వర్గాల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి, రాయలసీమలోని ముఖ్యుల నుంచి అభిప్రాయాలను సేకరించాకే ఉపఎన్నికల్లో తటస్థంగా ఉండాలని నిర్ణయానికి వచ్చామని ఆయన తెలిపారు. నిజంగా తాము ఉపఎన్నికలో ఒక వైఖరి తీసుకుని ఉంటే సభాముఖంగా, మీడియా ముఖంగా తన నిర్ణయాన్ని ప్రకటించేవాడినని అన్నారు.

ఉపఎన్నిక ముమ్మాటికీ రెఫరెండమే

• నంద్యాల రోడ్‌షోలో జగన్మోహన్‌రెడ్డి



నంద్యాల , కెఎన్ఎన్ : నంద్యాల ఉప ఎన్నిక ముమ్మాటికి టీడీపీ మూడేళ్ళ పాలనకు రెఫరెం డమేనని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఓటర్లు ఒక ఎమ్మెల్యేనే ఎన్నుకోవడం లేదని, అవినీతి, కుంభకోణాలు, మహిళలపై వేధింపుల పై తీర్పుగా ఆయన ఈ ఎన్నికలు అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన నంద్యాల నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా రోడ్ షోలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు డబ్బుల ప్రభావానికి, నైతికతకు మధ్య యుద్ధం లాంటిదని చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రభుత్వ పాలనపై తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రేషన్ షాపుల్లో 9 సరుకులను అందిస్తే చంద్రబాబు పాలనలో రేషన్ షాపులు బియ్యానికే పరిమితమయ్యాయని అన్నారు. వేసే ఓటు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న పోరాటంతోపాటు విశ్వసనీయతకు అర్థం తీసుకొని వచ్చేలా ఓటు వేయాలని అభ్యర్థించారు.బాబు వస్తే జాబ్ వస్తుందనుకున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ రాకపోతే ప్రతి నిరుద్యోగికి రూ. 2 వేల చొప్పున భృతి ఇస్తామన్నారని, ఇప్పటికి 38 నెలలు పూర్తి అయిందని, ప్రతి ఇంటికి చంద్రబాబు రూ. 76 వేలు బకాయి పడ్డారన్నారు. కర్నూలుకు ఎయిర్‌పోర్టు తెస్తామన్నారని, ట్రిపుల్ ఐటి పెట్టిస్తామన్నారని చెప్పారు. స్మార్ట్ సిటి చేస్తామన్నారని, ఉర్దూ యూనివర్శిటి, మైనింగ్ స్కూల్ తెస్తామన్నారని, చంద్రబాబు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గుర్తు చేశారు. అవుకు వద్ద ఇండస్ట్రియల్ పార్కు ఏమైందని ప్రశ్నిస్తూ ఆదోని, ఎమ్మిగనూరులలో అపెరల్ పార్కు ఏర్పాటుకు అమలుకు నోచుకోలేదంటూ విమర్శలు గుప్పించారు.

నంద్యాలలో మరో మలుపు సైకిలెక్కిన గంగుల ప్రతాప్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉప ఎన్నికల వేళ నంద్యాల రాజకీయాలు మలుపులమీద మలుపులు తిరుగుతన్నాయి. వర్గ రాజకీయాలకు పెట్టింది పేరుగా ఉన్న కర్నూలు జిల్లాలో బలమైన వర్గాల్లో ఒకటిగా వున్న గంగుల వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టిషాకే ఇచ్చింది. గంగుల సోదరుల్లో ముఖ్యులైన మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి సైకిలెక్కేశారు. బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో గంగుల ప్రతాప్ రెడ్డితోపాటు అయన సోదరులు ,సుదర్శన్ రెడ్డి , తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. మరో ఇద్దరు సోదురుల్లో ఎమ్మెల్సీగా ఉన్న ప్రభాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీలోనే ఉండిపోయారు. ఫ్యాక్షన్ గడ్డగా పేరు మోసి న ఆళ్లగడ్డ నియోకవర్గం నుంచి పలు మార్లు ఎమ్మె ల్యేగా , ఒక సారి నంద్యాల పార్లమెంట్ నియోజక వర్గం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన గంగుల ప్రతాప్ రెడ్డికి నంద్యాల ప్రాంతంలో బలమైన అనుచర వర్గం ఉంది. అంతేకాకుండా నంద్యాల మాజీ ఎమ్మెల్యే జి.రా మిరెడ్డి కుటుంబంతో గుంగుల కుటుం బానికి బంధుత్వం కూడా ఉంది.

అందరికీ ఒకే రకం గాయాలా?!

ఇదెలా సాధ్యం?

నిలదీసిన హైకోర్టు

• నేరెళ్ల ఘటనపై హైకోర్టు ఆగ్రహం • జైలు సూపరింటెండెంట్ వద్దనున్న రికార్డులు, వైద్యులు అందించిన చికిత్స వివరాలను కోర్టు ముందుంచండి • హోంశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు ఆదేశం • ఎస్సై సస్పెన్షన్‌పై కౌంటరు దాఖలు చేయండి..డీజీపీకి ఆదేశం



హైదరాబాద్,ఆంధ్రప్రభ : సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, రామచంద్రాపురం గ్రామాల్లో దళితులపై పోలీసుల దాడి వ్యవహారంలో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. బాధితులను పోలీసుల కస్టడీలో హింసించకపోతే గాయపడిన ఆరుగురు వ్యక్తులకు ఒకే చోట, ఒకే రకమైన దెబ్బలు ఎలా తగిలాయని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఒక వేళ పోలీసులు తప్పు చేయకపోతే ఆ ఎస్సైని ఎందుకు సస్పెండ్ చేశారని హైకోర్టు నిలదీసింది. నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి పంపినపుడు వారికి తగిలిన గాయాలను వారెంట్ లో నమోదు చేయాలని జైలు సూపరింటెండెంట్ ఎందుకు తిప్పి పంపారని ప్రశ్నించింది. జైలు సూపరింటెండెంట్ వద్ద నున్న రికార్డులు, కరీంనగర్ ప్రభుత్వాసుపత్రిలో నిందితులకు అందించిన వైద్య చికిత్స వివరాలను తీసుకుని కోర్టు పరిశీలనకు సమర్పించాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. అలాగే ఈ పిటిషన్ లో నార్త్ జోన్ డీఐజీని సుమోటో గా హైకోర్టు ఇంప్లీడ్ చేసింది. ఏ కారణాలతో ఆ ఎస్సైని సస్పెండ్ చేశారో వివరిస్తూ ప్రమాణపత్రం దాఖలు చేయాలని స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ఈ నెల 30కి వాయిదా వేసింది. నేరెళ్ల గ్రామంలో దళితులపై దాడి ఘటనకు సంబంధించిన కేసుల దర్యాప్తును సీబీఐ, ప్రత్యేక బృందానికి అప్పగించాలని అభ్యర్థిస్తూ పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు గడ్డం.లక్ష్మణ్ ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున తెలంగాణ అదనపు అడ్వకేట్ జనరల్ జె.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ..హైకోర్టు ఆదేశాల మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి డాక్టర్లతో కమిటీ వేసినట్లు, ఆ కమిటీ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, నివేదిక సమర్పించిందన్నారు. ఆ నివేదిక ప్రకారం వారి ఆరోగ్య పరిస్థితి సామాన్యంగా ఉందన్నారు. పోలీసుల కస్టడీలో వారికి గాయాలు కాలేదన్నారు. ఆ ఘటన జరిగిన రోజున గ్రామంలో పెద్ద ఎత్తున జనం గుమిగూడారన్నారు. వారు పోలీసులపై రాళ్లు రువ్వారన్నారు. ఈ దశలో పోలీసులు లాఠీ చార్జీ చేశారని తెలిపారు. ఈ ఘటన వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉందన్నారు. దీనిపై ధర్మాసనం జోక్యం చేసుకుంటూ..డాక్టర్లు ఇచ్చిన నివేదికలో ఆరుగురు నిందితులకు కుడి కాలు, కుడి కాలి మడమపై దెబ్బలు ఉన్నట్లు ఉందంది. పోలీసులు కస్టడీలో కొట్టకపోతే నిందితులందరికీ ఒకే రకమైన దెబ్బలు ఎలా తగులుతాయని ప్రశ్నించింది. పోలీసులు తప్పు చేయకపోతే ఎస్సైని ఎందుకు సస్పెండ్ చేశారని నిలదీసింది. దీనికి ఏఏజీ బదులిస్తూ, ఆ ఎస్సై అతిగా స్పందించినందుకే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వి. రఘునాథ్ వాదనలు వినిపిస్తూ..అదనపు ఏజీ చేస్తున్న వాదనల్లో ఎంత మాత్రం వాస్తవం లేదన్నారు. ఈ కేసులో అసలు నిందితుడు ఎస్పీ అని తెలిపారు. ఎస్పీ ఇచ్చిన ప్రోత్సాహంతోనే దళితులను అరెస్ట్ చేసి కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారన్నారు. బాధితులను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినపుడు వారి శరీరంపై గాయాలు చూసి జైలు సూపరింటెండెంట్ ఆ గాయాలను వారెంట్ పై రికార్డు చేస్తేనే తీసుకుంటానని తిరిగి పంపారన్నారు. ఆ తర్వాత బాధితులకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు వారాలు చికిత్స అందించినట్లు తెలిపారు. ఈ ఘటన జరిగి 40 రోజుల తర్వాత వైద్య పరీక్షలు చేసినా ఇంకా గాయాలు ఉన్నట్లు నివేదికలో ఉందన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం...జైలు సూపరింటెండెంట్ వద్దనున్న రికార్డులు, కరీంనగర్ ఆసుపత్రిలో బాధితులకు అందించిన చికిత్స వివరాలు తీసుకుని కోర్టుకు సమర్పించాలని హోంశాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించింది. ఈ పిటిషన్ లో నార్త్ జోన్ (సిరిసిల్ల) డీఐజీని సుమోటోగా ఇంప్లీడ్ చేసింది. ఎస్సై ని ఎందుకు సస్పెండ్ చేయాల్సి వచ్చిందో వివరిస్తూ ప్రమాణ పత్రం దాఖలు చేయాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఈ 30కి వాయిదా వేసింది.


రైతు రుణ విమోచన కమిషన్ ఎప్పుడు?

• వారంలో చెప్పండి • తెలంగాణ సర్కారుకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,ఆంధ్రప్రభ : రైతుల ఆత్మహత్యలు నివారించే నిమిత్తం వ్యవసాయ నిపుణులతో తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ ను ఎప్పుడు ఏర్పాటు చేస్తారో చెప్పాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. చిన్న, రైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం నిబంధనల మేరకు ఈ కమిషన్ ను తప్పని సరిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవి లతో కూడిన డివిజన్ బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వారం రోజులకు వాయిదా వేసింది. రాష్టంలో రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు రుణ విమోచన కమిషన్ ఏర్పాటు చేసేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ భాజపా జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్.ఇంద్రసేనారెడ్డి హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వై.బాలాజీ వాదనలు వినిపిస్తూ ..రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల గురించి ఈ కమిషన్ ముందు ప్రస్తావించే వెసులుబాటు ఉంటుందన్నారు. రైతుల దావాలపై తీర్పులను వెలువరించేందుకు ఈ కమిషన్‌కు అధికారం ఉంటుందన్నారు. పైగా పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సిఫారసు చేసే అధికారం కూడా ఈ కమిషన్‌కు ఉంటుందని విన్నవించారు. రాష్టంలో ఈ కమిషన్ లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని నివేదించారు. అందువల్ల వెంటనే తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది శరత్ వాదనలు వినిపిస్తూ..ఈ వ్యవహారంలో సమాధానం ఇచ్చేందుకు రెండు వారాల గడువు కావాలని అభ్యర్థించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ..తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని వారం రోజుల్లో చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. తదుపరి విచారణ వారం రోజులకు వాయిదా వేసింది.

కాకినాడ ఎన్నికలపై ముగిసిన వాదనలు

• నేడు హైకోర్టు నిర్ణయం



హైదరాబాద్,ఆంధ్రప్రభ : కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై వాదనలు పూర్తయ్యాయి. అయితే హైకోర్టు తన నిర్ణయాన్ని మాత్రం గురువారానికి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యాలపై ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్ రావు బుధవారం మరో సారి విచారణ చేపట్టారు. కాకినాడ నగరపాలకసంస్థకు ఎన్నికలు నిర్వహించే నిమిత్తం, సీట్ల నిర్ధారణ, వార్డుల ఏర్పాటు, రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి పురపాలకశాఖ ఈ నెల 2న జారీ చేసిన జీవోను, తదనుగుణంగా, ఈనెల 3న రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎన్నికల ప్రకటనను సవాలు చేస్తూ..హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలయ్యాయి.

ఈ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ ..ఓ సారి ఎన్నికల ప్రకటన వెలువడ్డాక ఆ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై న్యాయస్థానం విచారణ జరపాల్సిన అవసరం లేదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఆ విషయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. ఎన్నికల ప్రకటన జారీ చేసే నాటికి నగర పాలక సంస్థకు 50 వార్డులు ఉండేవన్నారు. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాలతో రెండు వార్డులకు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. గురువారం 3 గంటలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగుస్తుందన్నారు. కొంత గడువిస్తే పూర్తి వివరాలతో ప్రమాణ పత్రాలు దాఖలు చేస్తామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తరపున న్యాయవాది ప్రభాకరరావు వాదనలు వినిపిస్తూ ..ఎన్నికల ప్రకటన జారీ చేశాక వ్యాజ్యాలపై విచారణ జరపకుండా చట్ట నిబంధనల్లో నిషేధం ఉందని తెలిపారు. పిటిషనర్లు చాలా ఆలస్యంగా హైకోర్టును ఆశ్రయించారన్నారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ఎమ్మెస్ ప్రసాద్, సి.నాగేశ్వరరావు, మరో న్యాయవాది శాంసన్ బాబు వాదనలు వినిపించారు. కాకినాడ నగరపాలక సంస్థలో 50 వార్డులకు గాను ప్రస్తుతం 48 వార్డులకే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇది చట్ట విరుద్ధమని, మేయర్ పదవిని ఏ రిజర్వేషన్ అభ్యర్థికి కేటాయించారో పేర్కొనలేదని పేర్కొనలేదు. అన్ని వివరాలు తెలుసుకునే హక్కు ప్రజలకుంది. నిబంధనలకు విరుద్ధంగా జరగబోతున్న ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తన నిర్ణయాన్ని నేటికి వాయిదా వేశారు.

మియాపూర్ భూ కుంభకోణం...

ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు

• రిజిస్ట్రేషన్‌ల వ్యవహారంలో నోటీసులు • నాలుగువారాల్లో ప్రమాణ పత్రాలు దాఖలు చేయాలని ఆదేశం • విచారణ 4 వారాలకు వాయిదా

హైదరాబాద్,ఆంధ్రప్రభ : మియాపూర్ భూ అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, తదితర ప్రతివాదులందరికీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే పూర్తి వివరాలతో ప్రమాణ పత్రా లు దాఖలు చేయాలని కూడా హైకోర్టు స్పష్టం చేసింది. ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జస్టిస్ జె.ఉమాదేవి లతో కూడిన డివిజన్ బుధవారం ఈ మేరకు ఆదేశాలు వెలువరించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటిషనర్ గతంలో కోర్టు ఆదేశించిన మేరకు పూర్తి సమాచారాన్ని అదనపు ప్రమాణ పత్రం రూపంలో ధర్మాసనానికి సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అడ్వకేట్ జనరల్ డి.ప్రకాశ్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ...పిటిషనర్ సమర్పించిన అదనపు ప్రమాణ పత్రాన్ని పరిశీలించేందుకు నాలుగు వారాల గడువు కావాలని అభ్యర్థించారు. మియాపూర్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన 692 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూ కుంభకోణంపై సీబీఐ చేత దర్యాప్తు జరిపించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ తెలంగాణ భాజాపా అధికార ప్రతినిధి, న్యాయవాది మాధవనేని. రఘునందన్ రావు హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పిటిషనర్ రఘునందన్ రావు (పార్టీ ఇన్ పర్సన్) వాదనలు వినిపిస్తూ...శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామ పరిధిలోని 692 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి ట్రినిటీ ఇన్ ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ పేరు మీద అక్రమంగా బదలాయించబడిందని తెలిపారు. ఈ భారీ భూ కుంభకోణంలో రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన అధికారులు కుమ్మక్కైనట్లు పిటిషనర్ విన్నవించారు. ఈ కుంభకోణంపై కూకట్ పల్లి పోలీస్ ఠాణాలో క్రైం.సంఖ్య.633/2017 తో కేసు నమోదైంది. కానీ విచారణ నత్తనడకగా సాగుతోందన్నారు. ఈ భారీ కుంభకోణంలో పలువురు రాజకీయ నాయకులు, అధికారుల పాత్ర ఉన్నందువల్ల దర్యాప్తును సీబీఐకి అప్పగించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. ఈ దశలో ఏసీజే జోక్యం చేసుకుంటూ ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా కోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలతో ప్రమాణ పత్రం దాఖలు చేయాలని ఆదేశిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి తహశీల్దార్, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ కమిషనర్ తదితరులకు నోటీ సులు జారీ చేశారు. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేశారు.



తగ్గనున్న మోకాలి శస్త్రచికిత్సల ధరలు

- కేంద్రం నిర్ణయంతో తగ్గనున్న ఇంప్లాంట్ ధరలు
- రూ.4 లక్షల నుంచి సగానికి ధర తగ్గుతుందని ఆశాభావం
- శస్త్రచికిత్సకు సిద్ధమవుతున్న పేద, మధ్యతరగతి వర్గాలు


హైదరాబాద్, ఆంధ్రప్రభ: మోకాలి శస్త్రచికిత్సల ధరలు దిగి రానున్నాయి. శస్త్రచికిత్సలో అమర్చే ఇంప్లాంట్ ధరలను కేంద్రం భారీగా తగ్గించాలని నిర్ణ యించడంతో మోకాలు చిప్ప మార్పిడికి సంబంధిం చిన శస్త్రచికిత్సల ధరలు రూ.4 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు తగ్గే అవకాశాలు కనిపిస్తు న్నాయి. చిన్న పిల్లలతో పాటు వయసు మీద పడిన మహి ళలు, పురుషులు సైతం మోకాలి నొప్పితో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని కార్పొరేట్ ఆసుపత్రు లు ఒక్కో మోకాలు చిప్పను తొలగించి ఆ స్థానంలో ఇంప్లాంట్‌ను అమర్చేందుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంప్లాంట్లు స్థానికంగా తయారు చేసినవితో పాటు విదేశీ ఇంప్లాంట్స్‌ను అమరుస్తుండడంతో మోకాలి శస్త్ర చికిత్సల ధరలు అమాంతం పెరుగుతూ వచ్చాయి. పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజలు శస్త్ర చికిత్సల ధరలను చూసి జంకుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం వారికి ఉపశమనం కల్పించింది. హైదరాబాద్‌లోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రులు రోజుకు పది నుంచి పదిహేను మందికి మోకాలి చిప్పను తొలగించి వాటి స్థానంలో ఇంప్లాం ట్స్‌ను అమరుస్తున్నారు. కొన్ని ఆసుపత్రులు ప్రత్యేకంగా మోకాలి శస్త్రచికిత్సలనే చేస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. మోకాలి శస్త్రచికిత్సలో విరివిగా వినియోగించే క్రోమియం, కోబాల్ట్ ఇంప్లాంట్స్ ధరను రూ.1,58,324 నుంచి రూ.54,720కి కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దాదాపు లక్ష రూపాయల వరకు ఇంప్లాంట్ ధర తగ్గించడంతో మోకాలి శస్త్రిచికత్స చేసుకునేందుకు ముందుకొచ్చే వారి సంఖ్య క్రమేపీ పెరుగుతుందని వైద్యులు అంచనా వేస్తున్నారు.

ఇతర ఇంప్లాంట్స్ ధరలను కూడా 60 నుంచి 70శాతం తగ్గించడంతో శస్త్ర చికిత్సల ధరలు దిగే అవకాశం ఉందని భావిస్తు న్నారు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ ప్రాంతాల్లో తాగుతున్న నీటితో ఎంతోమంది మోకాళ్ళ నొప్పితో బాధ పడుతూ నడవలేని స్థితిలో ఉంటున్నారు. వీరందరూ శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ లేదా గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు వెళుతు న్నారు. గుంటూరు జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు ప్రతినెలా రెండు, మూడు దఫాలు నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ, నల్గొండ పట్టణాల్లో పర్యటిస్తూ శస్త్రచికిత్సలు జరుపుతు న్నారు. ఒక్కో మోకాలు మార్పిడికి సంబంధించి రూ.లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంప్లాంట్స్ ధరలు తగ్గడంతో శస్త్ర చికిత్స ధరలు కూడా తగ్గుతాయన్న ఆశతో జనాలు ఉన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా ప్రధాని నరేంద్రమోడీ మోకాలి శస్త్రచికిత్సకు ఉపయోగించే ఇంప్లాంట్ ధరలను తగ్గిస్తామని ప్రకటించిన వెనువెంటనే వీటిని ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం విశేషం. 60 ఏళ్ళకు మించిన మహిళల్లో ఎక్కువ శాతం మోకాళ్ళ నొప్పితో బాధ పడుతున్నారని వ్యవసాయ పనులతో పాటు గృహిణీలుగా ఉన్నవారు ఎక్కువ శాతం ఈ బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. యువతీ యువకుల్లో సైతం 10శాతం మంది మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతూ ఆసుపత్రులకు వస్తున్నారని వీరిలో చాలా మంది శస్త్రచికిత్సకు ముందుకు రాకుం డా మందులతో నయం చేసుకునేందుకు ప్రయత్ని స్తున్నా ఫలితం దక్కడం లేదని వైద్యులు చెబుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో శస్త్రచికిత్సల ధరలు తగ్గించక తప్పదని, అయితే కేంద్రం నుంచి ఇందుకు సంబంధించిన ఆదేశాలు జారీ కావలసి ఉంటుందని చెబుతున్నారు. తాము మాత్రం లాభాల కోసం శస్త్ర చికిత్సలు చేయకుండా రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మోకాలి చిప్ప స్థానంలో ఇంప్లాంట్‌ను అమరుస్తున్నామని నగరానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు తెలిపారు. ఇంప్లాంట్ల ధరలు అధికంగా ఉన్న మాట వాస్తవమే నని ఈ ధరలతో సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతు న్న మాట వాస్తవమేనని ఆ వైద్యుడు పేర్కొన్నారు.

21న ఉపరాష్ట్రపతి వెంకయ్యకు పౌర సన్మానం

- సీఎం కేసీఆర్ నిర్ణయం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఇటీవల భారత ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్యనాయుడును రాష్ట్రప్రభుత్వం తరపున పౌర సన్మానం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నిర్ణయించారు. అందుకోసం ఈనెల 21న తేదీని ఖరారు చేశారు. తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం తరపున రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయను న్నారు. అదేరోజు పక్కనే ఉన్న దిల్‌కుషా ప్రభుత్వ అతిథి గృహం ప్రాంగణంలో మర్యాదపూర్వక విందును కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయ, ఆర్థిక, వ్యాపార ప్రముఖులను ఆహ్వానించనున్నారు.



ఆరునూరైనా ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

- విపక్షాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఫైర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తలకిందులు తపస్సు చేసి అడ్డుపడ్డా భగీరథ యత్నం కొనసాగిస్తామని, పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. బుధవారం టిఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు వి.శ్రీనివాసగౌడ్, ఆలె వెంకటేశ్వరరెడ్డి, అంజయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. మూడేండ్లలోనే అవిభక్త పాలమూరు జిల్లా పచ్చబడు తుంటే ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విషంగక్కుతున్నారని ధ్వజమెత్తారు. గడచిన పదిహేనేళ్లలో పాలించిన కాంగ్రెస్, టిడిపిలకు చెందిన నలుగురు సిఎంలు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కెసిఆర్ సిఎం అయిన తర్వాతే పాలమూరు ప్రాజెక్టుల్లో కదలిక వచ్చిందని, పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసేందుకు శ్రద్ధపెట్టి 8లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వనున్నారన్నారు. పాలమూరుకు సంబంధించి మొత్తం 15నుండి 20లక్షల ఎకరాలకు నీరందనుందని, డిండికి.. పాలమూరు జిల్లా ద్వారానే నీళ్ళు వెళతాయ న్నారు. డిండికి నీరెందుకు ఇవ్వకూడదు.. నల్లగొండ జిల్లా తెలంగాణలో లేదా.. కృష్ణా బేసిన్ కాదా అని ఆయన ప్రశ్నించారు. 2019ఏప్రిల్‌లోగా తొలిదశ పూర్తవ్వా ల్సిన పాలమూరు ప్రాజెక్టు కోర్టుకేసులు, అడ్డంకులు కారణంగా 9మాసాలు వెనక్కు వెళ్ళిందని, ఆయినా వీలైనంత త్వరగా ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించి రిజర్వాయర్ నింపేందుకు కృషిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టులకు వ్యతిరేకంగా వేసిన కేసులు ఉపసంహరించుకోవాలన్నారు.

నేటి నుంచి ఎంఆర్ టీకాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఎంఆర్ టీకాలను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 23 వరకు కొనసాగించనుంది. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ టీకాలను వేయనున్నారు. టీకాలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గురువారం రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారం భిస్తారు. 9 నెలల నుంచి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ స్కూల్స్‌లోనూ, 5 నుంచి 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఆర్ టీకాలను వేయనున్నారు. ఎంఆర్ టీకాలను వేడయం వలన ఎలాంటి సమస్యలు రావని పైగా ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని మంత్రి తెలిపారు. కాబట్టి 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఎంఆర్ టీకాలను వేయించాలని సూచించారు. 4 వారాలపాటు ప్రభుత్వ స్కూల్స్, అంగన్‌వాడీ స్కూల్స్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకాలను వేస్తారని, 5వ వారంలో ఇంటింటికి తిరిగి ఎంఆర్ టీకాలను ఇస్తారని మంత్రి లక్ష్మారెడ్డి చెప్పారు.

అటవీశాఖ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ


హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని తెలుగుదేశం పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మూడేళ్ళు గడిచినా ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు ఆయన బుధవారం ఒక బహిరంగ లేఖ రాశారు. అటవీశాఖలో బేస్ క్యాంపు వర్కర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, చెక్‌పోస్టు వాచర్స్, అనిమల్ ట్రాకర్స్, బిల్డింగ్ వాచర్స్, బోర్డు వాచర్స్, గార్డువర్కర్స్ పేరిట దాదాపు 3వేల మందికిపైగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ముందుగా కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన వారిని క్రమబద్ధీకరించకుండా ఈ మధ్యకాలంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చేయడం వారి హక్కులను కాల రాయడమేనని రేవంత్ మండిపడ్డారు. అలాగే అటవీశాఖలోని కాంట్రాక్టు ఉద్యో గుల నుంచి ప్రతినెలా పీఎఫ్, ఇఎస్ఐ పేరిట మినహాయించుకుంటున్న మొత్తాలను సంబంధిత రెవెన్యూశాఖకు జమ చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. అటవీశాఖ లో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ఆ లేఖలో రేవంత్ డిమాండ్ చేశారు. ఈ శాఖలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, వారికి అటవీశాఖ ఉద్యోగులతో పాటు సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ హామీలన్నీ మోసపూరితమే

- తెదేపా నేత మేడిపల్లి సత్యం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెరాస అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి హోదాలో చంద్రశేఖరరావు ప్రజలకు ఇస్తున్న హామీలన్నీ మోస పూరిత మాటలేనని, గోల్కొండకోట వేదికగా మరోసారి యువతను మోసం చేసేవిధంగా ఉద్యోగ భర్తీ ప్రకటన చేశారని తెలుగుదేశం పార్టీ తెలంగాణ కార్యనిర్వాహక కార్యదర్శి మేడిపల్లి సత్యం దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని, వివిధ శాఖల్లో లక్షకుపైగా ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామంటూ శాసనసభ సమావేశాల సాక్షిగా నిరుద్యోగ యువతకు ఆయన హామీ ఇచ్చారని గుర్తుచేశారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ ముఖ్యమంత్రి, విద్యామంత్రి మూడేళ్ళ నుంచి 38సార్లు వివిధ సందర్భాల్లో ప్రకటించారని మేడిపల్లి సత్యం గుర్తుచేశారు.

కాపులను బీసీలో చేర్చితే యుద్ధమే



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌లో కాపులను బీసీ జాబితాలో చేర్చితే బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఇదే జరిగితే యుద్ధం తప్పదని బీసీ సంఘాల కోర్ గ్రూప్ హెచ్చరించింది. గురువారం బీసీ సంఘాల కోర్ గ్రూప్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన గురువారం అత్యవసర సమావేశం బీసీ భవన్‌లో జరిగింది. సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఏపిలో మైనారిటీలను బీసీ జాబితాలో చేర్చినప్పుడు వారికి విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు కల్పించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కొందరు మైనారిటీలు కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు మైనారిటీలను బీసీ జాబితాలో చేర్చిన నేపథ్యంలో బీసీలు పొందే అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని తీర్పు చెప్పింది. అదే మాదిరిగా కాపులను ఇప్పుడు బీసీ జాబితాలో చేర్చితే వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతోపాటు స్థానిక సంస్థల్లో పోటీ చేసేలా రాజకీయ రిజర్వేషన్లుకూడా ఆటోమేటిక్‌గా అమలు జరుగుతుందని అన్నారు. ఇదే జరిగితే బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



బీజేపీతో కేసీఆర్ రహస్య ఒప్పందం

- హజ్ హౌస్‌లో ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లపై సీఎం కేసీఆర్ నోరు విప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీతో కేసీఆర్‌కున్న రహస్య ఒప్పందం పట్ల ముస్లింలు అప్రమత్తంగా ఉండా లని హెచ్చరించారు. బుధవారం హజ్ హౌస్‌లో ఆయన విలేఖరుల సమావేశం లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు జనాభాపరంగా కాకుండా కేవలం 4 శాతం రిజర్వేషన్లను మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, తాను 12 శాతం ఇస్తానని చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్న కేసీఆర్ ప్రస్తుతం నోరు విప్పడం లేదని మండిపడ్డారు. బీజేపీతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన చెప్పుకుం టున్న కేసీఆర్ వెంటనే 12 శాతం రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకుంటున్న అన్ని చర్యలను భేషరతుగా సమర్థిస్తున్న కేసీఆర్ వెంటనే రిజర్వేషన్లపై మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీఎల్పీ నాయకుడు కె జానారెడ్డి,. మండలిలో విపక్ష నాయకుడు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వల్లే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే మైనారిటీలకు రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకు ముందు హజ్ వెళ్లే యాత్రికులతో ఉత్తమ్, జానా, షబ్బీర్ మాట్లాడారు. వారికి శుభాకాంక్షలు చెప్పారు.

కుంతియా మాటతో అయ్యేదేమీలేదు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి



నల్గొండ/భువనగిరి, కెఎన్ఎన్ : రాష్ట్రానికి ఇన్‌చార్జిగా కుంతియా వచ్చినా.. ఆయన చెప్పినా అయ్యేదేమీలేదు.. జనాలకు దగ్గరుండే నాయకుల నాయకత్వమే తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని నల్గొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 40వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి హైమాక్స్ లైట్లను ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ త్వరలోనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీని కలిసి రాష్ట్రంలో పార్టీ పరిస్థితిని చర్చిస్తానని తెలిపారు. కుంతియా మాటలతో పార్టీ కార్యకర్తలు ఎవరూ అసంతృప్తి చెంద వద్దని సూచించారు. పార్టీలో యువరక్తం ఉన్న నాయకులకు నాయకత్వంలో ఉంచేందుకు పార్టీ ముందుకు పోతుందని తెలిపారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష ఉద్యోగాలు ఇస్తా నని మూడున్నరేళ్ళు గడుస్తున్నా ఉద్యోగాలు భర్తీ చేయలేదని, మళ్ళీ లక్ష ఉద్యో గాలు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. వెంటనే లక్ష ఉద్యోగాలు భర్తీచేసి మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో మోసం చేస్తున్న కేసీఆర్‌కు దళితులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, కార్మికులు తగిన బుద్ధిచెప్తారని హెచ్చరించారు.


కుంతియా అడిషనల్ ఇంచార్జ్ మాత్రమే
ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి




టీపీసీసీ అధ్యక్షున్ని 2019 ఎన్నికల వరకు మార్చుమనే అధికారం తెలంగాణ కాంగ్రెస్ వ్యవ హరాల ఇంచార్జ్ కుంతియాకు లేదని, ఆయన అడిషనల్ ఇంచార్జ్ మాత్రమే అని, పూర్తి స్థాయి ఇంచార్జ్‌ని అదిష్టానం నియమించవచ్చు అని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము సరిఅయిన సమయంలో సరిఅయిన నిర్ణయం తీసుకుంటామని, కార్యకర్తలు అర్థం లేని ప్రకటనలకు అధైర్య పడవద్దని ఎప్పుడు తాము కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. అదిష్టానం కష్టపడి పార్టీని కాపాడే నాయకులకు బాధ్యతలను అప్పగిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. 2019లో ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. కేసిఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని, నయీం ప్రజల దగ్గర దోచుకున్న డబ్బును కేసిఆర్ దాచుకున్నాడని అన్నారు. నయీంతో సంబంధం ఉన్న అధికారులను ప్రజా ప్రతినిధులను అరెస్ట్ చేయ కపోవడం దారుణం అన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ మాజీ కార్యదర్శి తంగెళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌లు పాల్గొన్నారు.

ఏపీ శాసనసభ, హైకోర్టు భవనాల నమూనాలు సిద్ధం

- పోస్టర్ అండ్ పార్టనర్స్ సంస్థ
- వచ్చే నెల 30 నిర్మాణ పనులు ప్రారంభం
- వారధి కూడలిలో 'బౌద్ధ చక్రం': ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు





అమరావతి, ఆంధ్రప్రభ: అమరావతి రాజధాని లో నిర్మించబోయే రాష్ట్ర శాసనసభ, హైకోర్టు భవంతులకు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన సూచనల ప్రకారం కొత్త ఆకృతులను (డిజైన్లను) సిద్ధం చేసినట్లు పోస్టర్ అండ్ పార్టనర్స్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. వీటిలోపాటు అమరావతి రాజధానిలో పరిపాలనా నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై 400 పేజీల నివేదికను ఈనెల 24, 25 తేదీల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారు తెలి పారు. బుధవారం రాత్రి వెలగపూడి సచివాలయం నుండి సీఎం చంద్రబాబు పోస్టర్‌అండ్ పార్టనర్స్ సంస్థ ప్రతినిధుల బృందంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గత సమావేశంఠ సిఎం చెప్పిన మార్పుల ప్రకారంగా శాసనసభ భవంతిని కోహి నూర్ వజ్రాకారంలో, హైకోర్టు భవంతిని బౌద్ధ స్థూపా కారంలో మార్చి ఈ నవీన ఆకృతులకు రూపకల్పన చేసినట్లు పోస్టర్‌అండ్ పార్టనర్స్ సంస్థ ప్రతినిధి క్రిష్ ముఖ్యమంత్రికి వివరించారు. హైకోర్టు భవంతికి సంబంధించిన నిర్మాణ, విస్తరణ వ్యూహాలు, వినియో గించాల్సిన భవన నిర్మాణ సామాగ్రి గురించి ఫోస్టర్స్ ప్రతినిధులు తమ ప్రజెంటేషన్‌లో వివరాలు అందిం చారు. రాజధానిలో కొత్తగా నిర్మించిన పోలీస్ హెడ్ క్వార్టర్స్ భవంతుల గురించి ముఖ్యమంత్రి ఈసంద ర్భంగా ప్రస్తావించారు. ఇవి తనకునచ్చాయని చెప్పారు. చుట్టూ పచ్చద నంతో ఆహ్లాదకర వాతావర ణంలో ఐకానిక్ కట్టడాలుగా వీటిని తీర్చిదిద్దారని ప్రశంసించారు. రాజధా నిలో నిర్మించేప్రతీ భవంతిని ఇదే విధంగా విలక్షణంగా తీర్చిదిద్దాలని సిఎం సూచించారు. సెప్టెంబరు 30న నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయిం చుకున్నామని, ఆలోగా తుది ఆక ృతులు, సవివర ప్రణాళికలు సిద్ధమయ్యేలా గడువు పెట్టుకున్నామని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎపి సిఆర్‌డిఎ) కమిషనర్ శ్రీధర్ ముఖ్యమంత్రికి వివరిం చారు. వారధి కూడలిలో ప్రతిపాదించిన 'బుద్ధ చక్ర'పై అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీనీ ఆర్ట్‌డైరెక్టర్ ఆనందసాయి ఆధ్వర్యంలో రూపొం దించిన కొన్ని ఆకృతులను సమావేశంలో సమర్పిం చారు. వీటిని సీఎం చంద్రబాబు ఆమోదిం చారు. 27 అడుగుల ఎత్తులో బుద్ధ చక్రను రూపొం దించను న్నా రు. బేస్‌మెంట్‌తో కలుపుకొని కట్టడం మొత్తం 40 అడుగుల మేర ఉంటుంది. 'బుద్ధ చక్ర'ను మొత్తం శాండ్ స్టోన్‌తో నిర్మిస్తారు. 'బుద్ధ చక్ర' నిర్మాణాన్ని నాలుగు నెలల కాలంలో పూర్తి చేస్తారు. రూ.9 కోట్లు కేవలం రాతి నిర్మాణానికే ఖర్చు కాగలదని అంచనా వేశారు. 2018 జనవరి నాటికి మొత్తం కట్టడాన్ని పూర్తి చేస్తామని ఎడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారధి వెల్లడించారు. పవిత్రసంగమం నుంచి పరిపాలన నగరానికి వెళ్లేందుకు కృష్ణానదిపై నిర్మించ తలపెట్టిన ఐకానిక్ బ్రిడ్జిపై ఈ సమావేశంలో కొన్ని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి పరిశీలించారు.

టీఆర్ఎస్‌కు సినీగ్లామర్

- దిల్‌రాజు సహా పలువురు ప్రముఖుల చేరికపై ప్రచారం!



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలుగు సినీ పరిశ్రమలో అగ్రనిర్మాతగా పేరుగాం చిన దిల్ రాజు టిఆర్ఎస్ వైపు చూస్తున్నా రా? నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుండి ఆయనను బరిలో దింపే ఆలోచన ను టిఆర్ఎస్ అధిష్టానం చేస్తున్నదా? గత వారం రోజులుగా దీనిపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతచర్చ జరుగుతోంది. అయితే అధికారి కంగా దీనిపై దిల్‌రాజు స్పందించలేదు. ఇటీవల దిల్‌రాజు నిర్మిం చిన ఫిదా సిన్మా సూపర్‌హిట్ కాగా, నిజామాబాద్ లోనే ఫిదా సంబురాలు నిర్వహించడం.. దీనికి నిజామాబాద్ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో పాటు, ఆ జిల్లా ఎమ్మెల్యేలు హాజరై దిల్‌రాజు సహాయగుణాన్ని, కృషిని ఆకాశానికెత్తడం చర్చనీయాంశంగా మారింది. అయితే కలిసొచ్చే సామాజిక వర్గం, సినీపరిశ్రమపై ఉన్న బలమైన పట్టు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపయోగపడే అవకాశమున్న దిల్‌రాజుకు అంతకుముందే సిఎం కెసిఆర్ ఆహ్వానం పలికారన్న చర్చ జరుగు తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.

మరోవైపు సినీ నటుడు సుమన్ ఇప్పటికే రాజకీయాలకు వస్తానని ప్రకటిం చడంతో పాటు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కూడా కలిశారు. ఆయన గులాబీ కండువా కప్పుకోవడమే ఆలస్యం అన్న చర్చ ఉంది. మరోవైపు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీరాజా కూడా తెలంగాణ రాజకీయా ల్లోకి ప్రవేశిస్తానని ప్రకటించారు. ఆయన కూడా కారెక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అనేకమంది ప్రముఖ సినీనటులు రాష్ట్ర పుర పాలక మంత్రి కెటిఆర్‌తో టచ్‌లో ఉండగా, ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ హైదరా బాద్‌లోనే స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల నటులు అనేక మంది టిఆర్ఎస్‌కు జైకొట్టే అవకాశముందన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది.


ఏపీలో ఎన్ఐటీకి డైరెక్టర్ పదవి

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)కి కొత్తగా ఒక డైరెక్టర్, 3 బోధనేతర సిబ్బంది పదవులకు కేంద్ర మంత్రివర్గం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎన్ఐటీకి వరంగల్ ఎన్ఐటీ మెంటార్ సంస్థగా వ్యవ హరిస్తోంది. వరంగల్ ఎన్ఐటీ డైరెక్టరే ఏపీ ఎన్ఐటీలో అడ్మిష న్లు, ఇతర పాలనా వ్యవహారాలను చూసుకుంటున్నారు.

వరంగల్ ఎన్ఐటీకి చెందిన ముగ్గురు సీనియర్ ఫ్యాకల్టీ సభ్యు లు ఆంధ్రప్రదేశ్ ఎన్ఐటీలోనే ఉండి పాలనా వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.

డిగ్రీ మూడో విడత సీట్ల కేటాయింపులో జాప్యం

- సాంకేతిక లోపంతో ఆలస్యం
- 4న జరగాల్సిన సీట్ల కేటాయింపు
- ఇప్పటికే అతీగతీ లేని వైనం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: డిగ్రీ మొదటి సంవ త్సరంలో చేరడం కోసం మూడో విడతలో ఆన్‌లైన్ ద్వారా దర ఖాస్తు చేసుకున్న విద్యార్థులు గత రెండు వారాలుగా సీట్ల కేటాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తు ప్రక్రి యను ముగించి ఆగస్టు 4న సీట్ల కేటాయిం పు చేస్తామని దోస్తు కన్వీనర్ ప్రకటిం చారు. అయితే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవ డానికి ఎక్కువ సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో సీట్ల కేటా యింపును 7వ తేదికి పొడిగించారు. 7న సీజీజీలో సాంకేతిక లోపం తలెత్తడంతో దానికి కాస్త 9కి పొడి గించారు. 9న సీట్ల కేటాయింపు చేయకపోగా 10 అర్ధరాత్రి కేటాయిం పులు చేశారు. సీటు పొందినట్టు సమాచారం అందుక న్న విద్యార్థులు ఆయా కాలేజీ ల్లో చేరాలని వెళ్లగా ఆయా కాలేజీలు సర్వర్ డౌన్ ఉంది తమకు కేటాయింపుపై స్పష్టత లేదని, కేటాయింపులు మరోసారి జరుగుతాయని యాజ మాన్యాలు చెప్పాయి. దీంతో విద్యార్థులు వెనుదిరి గారు. ఆ తరువాత నుంచి 4 రోజులపాటు సెలవులు వచ్చాయి. ఈ నేపథ్యంలో 16న సీట్ల కేటాయింపు చేస్తారేమోనని ఎదురు చూసిన విద్యార్థులకు నిరాశే ఎదురయింది.

అందుబాటులో లేని దోస్తు కన్వీనర్

దోస్తు కన్వీనర్‌గా ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్-1ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దోస్తు కన్వీనర్‌గా ఉన్న ప్రొఫెసర్ వెంక టాచలం పదవీ కాలం ఆగస్టు 7తో ముగియడంతో ఆయన ఆ పదవి నుంచి తప్పుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ఓఎస్‌డి పనిచేస్తున్న ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని వీసీ-1గా ప్రభుత్వం నియమించింది. అదే రోజు (ఆగస్టు-7)న వైస్‌చైర్మన్-1గా ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆ రోజు నుంచి ఆయన ఉన్నత విద్యా మండలి కార్యాలయా నికి రావడం లేదు. ఉస్మానియా యూనివర్సిటీలో న్యాక్ అధికారులు 17 నుంచి 19 వరకు పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయన పూర్తిగా ఉస్మానియా వర్సిటీ లోనే ఉంటున్నారు.

ఈ నేపథ్యంలో దోస్తును పట్టిం చుకునే వారు లేరు. దీంతో సీజీజీ దగ్గర ఎదురవు తున్న సాంకేతిక లోపాలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులకు మూడో విడత సీట్ల కేటాయింపు ఇప్పటి వరకు జరగలేదు. సీట్ల కేటాయింపు జరగకపో వడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి వెంటనే విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేపట్టాలని కోరుతున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జరిగిన వారు ఇప్పటికే క్లాసులకు హాజరవుతున్నారు.

బ్లూవేల్... మృత్యుక్రీడ...

బ్లూవేల్..చిన్న పిల్లల ప్రాణాలు తోడేస్తున్న మృత్యుక్రీడ. సోషల్ మీడియా ద్వారా ప్రపంచాన్ని వణికిస్తున్న బ్లూవేల్...10- 20 ఏళ్ల పిల్లలనే టార్గెట్ చేస్తోంది.ముందు చిన్న చిన్న టాస్క్ లు ఇవ్వడం..గేమ్ చివరి దశకు చేరగానే ఆత్మహత్యకు ప్రేరేపించడం ఈ గేమ్ అసలు ఉద్దేశం.. సరదాగా బ్లూవేల్ కు ఆకర్షితులైన వందలాది మంది విద్యార్థులు చివరకు తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.



ప్రపంచ దేశాలను వణికించిన బ్లూవేల్ గేమ్ సోషల్ మీడియా ద్వారా భారత్‌కు చేరింది. మన దేశంలోనూ ఈ మృత్యుక్రీడకు ఆకర్షితులైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ముంబై,మణిపూర్, కేరళ రాష్ట్రాలకు చెందిన పిల్లలు బ్లూవేల్ కు అడిక్టై చివరకు ప్రాణాలు తీసుకున్నారు. వ ౧౦ ౦ పై లో ని అంధేరీలో 14 ఏళ్ల విద్యార్థి బ్లూవేల్ మో జులోపడి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకూరు. మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో 13 ఏళ్ల విద్యార్థి స్కూల్ భవనం నుంచి దూసేందుకు ప్రయత్నించగా తోటి విద్యార్థులు చూసి కాపాడారు. ఎందుకిలా చేశావని ప్రశ్నించగా బ్లూవేల్ పేరు చెప్పాడు. ఇక షోలాపూర్‌లో మరో విద్యార్థి బ్లూవేల్ ఆదేశించిందని ఇంటినుంచి పారిపోయాడు. తాజాగ్ పశ్చిమ బెంగాల్ కు చెందిన అంకన్ డే అనే విద్యార్థి తలకు ప్లాస్టిక్ బ్లాగ్ చుట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

బ్లూవేల్ మృత్యుక్రీడ మన దేశంలో పుట్టింది కాదు..ఇది రష్యాలో పురుడుపోసుకుంది. 2013లో కొంటక్టే అనే సోషల్ నెట్ వర్కింగ్ సైట్ లో ప్రారంభమైంది. రష్యాకు చెందిన ఫిలిప్ బుడెకిన్ అనే 22ఏళ్ల సైకాలజి విద్యార్థి బ్లూవేల్ గేమ్‌ను సృష్టించాడు. ప్రారంభంలో ఈ గేమ్ అంత ప్రాచుర్యం లేకపోయిన 2015 నాటికి రష్యాలో విజృంభించసాగింది. బ్లూవేల్ ప్రభావంతో 2015లో మొదటి

బ్లూవేల్ ఎక్కడ పుట్టింది

ఆత్మహత్య వెలుగుచూసింది. ఆ తర్వాత ఆత్మహత్యల సంఖ్య పెరిగిపోవడంతో దీనిపై ఓ జర్నలిస్ట్ కథనం రాశాడు. బ్లూవేల్ సృష్టించి అమాయకుల ఆత్మహత్యలకు కారణమౌతున్న ఫిలిప్ ను పోలీసులు అరెస్ట్ చేసి సైబీరియా జైలుకు పంపారు. అయితే అరెస్టయిన తర్వాత కూడా ఫిలిప్ తాను చేసిన పనిని సమర్థించుకున్నాడు. సమాజాన్ని క్లీన్ చేయడమే తన ఉద్దేశమనివాదించాడు. మరణించిన వారంతా తమ ఇష్టప్రకారమే ఆత్మహత్యలు చేసుకున్నారని సమర్థించుకున్నాడు.

భారత్‌పై బ్లూవేల్ పంజా

రష్యాతో మొదలైన బ్లూవేల్ మృత్యుక్రీడ మెల్లమెల్లగా ఇతర దేశాలకు కూడా పాకింది. దుబయ్, బ్రిటన్,ఫ్రాన్స్,చిలీ, చైనా, అర్జెంటీనా, బ్రెజిల్, బల్గేరియా, కొలంబియా, అమెరికా దేశాలకు వ్యాపించిన బ్లూవేల్ ను ఆయా దేశాలు నిషేదించాయి. ఇటీవల భారత్‌పై పంజా విసురుతున్న బ్లూవేల్..పిల్లలను తన వైపు ఆకర్షించుకుని మెల్లమెల్లగా వారిని నిరాశ, నిస్పృహల్లోకి నెట్టేసి.. ఆత్మహత్యకు ప్రేరేపిస్తోంది.బ్లూవేల్ బారిన పడి ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నారు.

చెప్పి మరీ దూకేశాడు..

బ్లూవేల్ మృత్యుక్రీడ ప్రభావంతో ముంబైలోని అంధేరీ ప్రాంతంలో మన్ ప్రీత్ సహాన్ అనే 14 ఏళ్ల విద్యార్థి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తాను బ్లూవేల్ ఛాలెంజ్‌లో నెగ్గేందుకు బిల్డింగ్ పైనుంచి దూకేస్తున్నట్లు ఐదో అంతస్తు నుంచి కిందకుదూకి ప్రాణాలుకోల్పోయాడు. జూలై 31న స్కూల్ కు రావడం లేదని..బ్లూవేల్ చివరి టాస్క్ లో గెలిచేందుకు సిద్ధమైనట్లు స్నేహితులకు వాట్సాప్ మెసేజ్‌లు పెట్టాడు. అయితే సరదాకు చేస్తున్న పని అనుకని అంతా లైట్ తీసుకున్నారు. సీన్ కట్ చేస్తే మన్ ప్రీత్ అన్నంతపనే చేసే ఆత్మహత్య చేసుకున్నాడు. భవనం పైనుంచి దూకడం ఎలా అనే విషయాన్ని తెలుసుకునేందుకు మన్ ప్రీత్ చనిపోవడానికి ముందు రోజు గూగుల్‌లో సెర్చ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టుకుని ఆత్మహత్య

పశ్చిమ బెంగాల్ లోని మిడ్నాపూర్ జిల్లాకు చెందిన 15 ఏళ్ల విద్యార్థి బ్లూవేల్ కు అడిక్టై చివరకు ప్రాణాలు తీసుకున్నాడు.గేమ్ లో గెలవాలనే ఉద్దేశంతో తలపై నుంచి ప్లాస్టిక్ కవర్ తొడుక్కుని..దానిపైనుంచి నైలాన్ తాడు చుట్టుకున్నాడు. దీంతో కొద్దిసేపటికే ఊపిరాడక ప్రాణాలు వదిలాడు. స్కూల్ నుంచి ఇంటికొచ్చిన అంకన్ బాత్ రూం వెళ్లి ఎంతసేపటికీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టి చూశాడు. అప్పటికే మృత్యుక్రీడ బారిన పడి మృత్యు ఒడిలోకి చేరుకోవడంతో... తల్లిదండ్రులు గుండెలవిసేలా ఏడ్చారు.

స్కూల్ భవనం పై నుంచి దూక బోయి

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థి బ్లూవేల్ గేమ్ ఫైనల్ లో గెలవాలని కాంక్షతో స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకబోయాడు. ఇంతలో తోటి విద్యార్థులు అతన్ని కాపాడటంతో మృత్యు ఒడిలోంచి బయటపడ్డాడు. ఎందుకిలా చేశావని తల్లిదండ్రులు అడగ్గా...అంతా బ్లూవేల్ మాయ అని చెప్పుకొచ్చాడు. చివరి టాస్క్ పూర్తి చేయాలంటే ఏదేనా భవనం పైనుంచి దూకాలని బ్లూవేల్ ఆదేశించిందని చెప్పాడు.

బ్లూవేల్ ఆదేశించిందని ఇంట్లోంచి పారిపోయాడు..

మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన సుధీర్ అనే విద్యార్థి మృత్యుక్రీడ బారినపడి ఎన్నో రోజులు నిద్రలేని రాత్రులు గడిపాడు. టాస్క్ లో భాగంగా ఇళ్లు విడిచి పారిపోవాలని బ్లూవేల్ ఆదేశించడంతో ఇంట్లో చెప్పకుండా పారిపోయాడు. తాను ఇళ్లు వదిలిపోతున్నానని..వెతికే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని లేఖ కూడా రాసిపెట్టాడు.సుధీర్ తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా షోలాపూర్‌కు 150 కి.మీ దూరంలో సుధీర్‌ను గుర్తించారు. ఇలా ఎందుకు చేశావ్ అని అడిగితే బ్లూవేల్ టాస్క్ అని సుధీర్ చెప్పడం గమనార్హం.

బ్లూవేల్ కట్టడికి కేంద్రం చర్యలు

పిల్లలను టాస్క్ లతో ఆకట్టుకుంటూ ప్రాణాలు తీస్తున్న బ్లూవేల్ ఆటకట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ప్రమాదకర గేమ్‌కు సంబంధించిన అన్ని లింకులను తొలగించాలని ఇంటర్నెట్ దిగ్గజ సంస్థలను, సోషల్ నెట్ వర్కింగ్ సైట్లను ఆదేశించింది. ఆగస్టు 11న గూగుల్, మైక్రోసాఫ్ట్ యాహూ, ఫేస్ బుక్,వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ లకు కేంద్రం లేఖ రాసింది. సామాజిక మాధ్యమాల్లో నిర్లక్ష్యం వహించకుండా ఈ గేమ్ వ్యాప్తిని నిరోధించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.



కేరళలోని తిరువనంత పూర్‌కు చెందిన మనోజ్(16) గతేడాది బ్లూవేల్ గేమ్ ను డౌన్ లోడ్ చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ గేమ్‌కు ఆకర్షితుడై చెప్పిందల్లా చేస్తూ వచ్చాడు. మనోజ్ ప్రవర్తనలో మార్పును గమనించిన తల్లి... అనారోగ్యం వల్ల అలా

బ్లూవేల్ ఆదేశించిందని ఉరివేసుకున్నాడు..

ప్రవర్తిస్తున్నాడేమోనని వైద్యులకు చూపించింది. అయినా అతనిలో మార్పు రాలేదు..టాస్క్ లను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుని వచ్చినమనోజ్...చివరి చాలెంజ్‌లో నెగ్గేందుకు బుధవారం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

బ్లూవేల్ నుంచి మీ పిల్లలను ఇలా కాపాడుకోండి

- ✦ బ్లూవేల్ మృత్యుక్రీడ బారిన మీ పిల్లలు పడకూడదంటే ముందుగా వారికి స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం మానేయండి..
- ✦ ఒకవేళ స్మార్ట్ ఫోన్ ఇచ్చిన ఇంటర్ నెట్ కనెక్షన్ డిసేబుల్ చేసి..దానికి పాస్ వర్డ్ పెట్టండి..
- ✦ మీ పిల్లలు సోషల్ మీడియా గ్రూపులకు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి.
- ✦ స్కూల్ పరిసరాల్లో ఎవరిదగ్గరైనా, స్నేహితుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉంటే వారి తల్లిదండ్రులకు బ్లూవేల్ గురించి చెప్పి వారిని కూడా అప్రమత్తం చేయండి.
- ✦ హాస్టళ్లలో ఉండే పిల్లలకు స్మార్ట్ ఫోన్ అస్సలు ఇవ్వద్దు.. బ్లూవేల్ విషయాన్ని హాస్టల్స్ యాజమాన్యానికి వివరించి పిల్లలను స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచేలా ఆ దేశాలు జారీ చేయాలని సూచించండి.
- ✦ ఇంటర్ నెట్ సెంటర్ లలో గేమ్స్ ఆడేందుకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు మరింత జాగ్రత్తపడాలి.. పిల్లలను ఏదో రకంగా ఇంటర్ నెట్‌కు దూరంగా ఉంచేలా చేస్తే మంచింది.
- ✦ ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో తల్లిదండ్రుల యాక్టివిటీ కూడా తగ్గిస్తే మంచిది. ఎందుకంటే తల్లిదండ్రులు ఇంటర్ నెట్ వాడుతున్న సమయంలో పిల్లలు పాస్ వర్డ్ తెలుసుకుని పెద్దలకు తెలియకుండా బ్లూవేల్ బారినపడే అవకాశముంది.
- ✦ బ్లూవేల్ మృత్యుక్రీడ గురించి మీకు తెలిసిన వారందరికీ తెలియజేయండి.

స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా వాడే పిల్లలెతో బ్లూవేల్ గేమ్ మృత్యు క్రీడ ఆడుతుంది. ఇది ఓ సైకో గేమ్.50 రోజుల పాటు రోజుకో టాస్క్ ఇచ్చి ...ఆ టాస్క్ ను పూర్తి చేయాలని ఆదేశిస్తుంది. మొదట చిన్నచిన్న టాస్క్ లతో పిల్లలను తనవైపు తిప్పుకుని...ఆ తర్వాత అసలు ఆట మొదలుపెడుతుంది. టాస్క్ లు పూర్తిచేసినట్లు రుజువు చేస్తూ..ఫోటోలను అప్ లోడ్ చేయాలని ఆదేశిస్తూ.. పిల్లల భావోద్వేగాలను లొంగదీసుకుంటుంది. అసలు గేమ్ ప్రారంభమయ్యాక అందులోకి మెంటర్ ఎంటరౌతాడు. అప్పటి నుంచి అతడు ఆదేశించినట్లుగా పిల్లలు ఆడాల్సిందే. ఉదయం ఎవ్వరూ నిద్రలేవకముందే

అసలేంటీ బ్లూవేల్



లేవాలని...తరుచూ హర్రర్ సినిమాలు చూడాలని...చేతులపై బ్లేడ్ తోగానీ, కత్తితో గానీ ఏవైనా బొమ్మలు గీసుకోవాలని ...అర్థరాత్రివేళ భవనాలపైకి వెళ్లి ఒంటరిగా గడపాలని టాస్క్ లు ఇస్తాడు. మొత్తానికి పిల్లలను అడిక్ట్ చేసుకోవడమే బ్లూవేల్ ఉద్దేశం. పిల్లలు పూర్తిగా తన ఆధీనంలోకి వచ్చిన తర్వాత మెంటర్ హిప్నాటైజ్ చేస్తాడు. భవనాల అంచున నిలబడి ఫోటోలు దిగి అప్ లోడ్ చేయాలని...సరదాగా నగ్న చిత్రాలు దిగి షేర్ చేయాలని ఆదేశిస్తాడు. ఈ ఆదేశాలను టీనేజర్లు ఆటలో భాగమే అని సరదాగా ఆయా పనులు చేస్తుంటారు. గేమ్ చివరి దశకు వచ్చే సరికి పెద్ద టాస్క్ ఇస్తాడు. చివరి రోజు ఏదైన భవనం పైనుంచి దూకాలని..వంతెనపై నుంచి నదిలో దూకాలని ఆదేశిస్తాడు.మొత్తానికి ఆత్మహత్యతోనే గేమ్ ఓవర్ అవుతుందని మెంటర్ చెప్పడం పిల్లల ఆత్మహత్యకు కారణమౌతోంది.

లవ్ జిహాద్ కేసుపై ఎన్ఐఏ దర్యాప్తు



న్యూఢిల్లీ: కేరళలో ఒక హిందూ యువతి పెద్దల అభీష్టానికి వ్యతిరేకంగా మతం మార్చుకుని ముస్లిం యువకుడిని పెళ్ళి చేసుకున్న ఉదంతంపై సుప్రీం మాజీ జస్టిస్ రవీంద్రన్ పర్యవేక్షణలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణకు సుప్రీంకోర్టు ఆదేశించింది. అఖిల అశోకన్ అనే ఆ యువతి షఫిన్ జహాన్ అనే ముస్లిం యువకుడిని ప్రేమించి పెళ్ళి చేసుకుందనీ, అతడిని పెళ్ళి చేసుకోవడానికే మతం మార్చుకుందని కోర్టుకు ఎన్ఐఏ తెలియజేసింది లవ్ జిహాద్‌గా పేరొందిన ఈ ఉదంతంపై సమగ్ర దర్యాప్తు జరపాలన్న పిటిషనర్ అభ్యర్థనపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని కేరళ ప్రభుత్వం తెలియజేసింది. ఈ కేసుకు సంబంధించి ఎన్ఐఏ,కేరళ పోలీసులు సమర్పించిన సమాచారాన్ని పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం ఎన్ఐఏ చేత సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది. పర్యవేక్షణ కింద రిటైర్డ్ న్యాయమూర్తి రాధాకృష్ణన్ పేరును సుప్రీంకోర్టు బెంచ్ ముందుగా సూచించినప్పటికీ,ఇందుకు షఫిన్ జహాన్ విముఖత తెలుపడంతో మరో రిటైర్డ్ న్యాయమూర్తి రవీంద్రన్‌ని పర్యవేక్షకునిగా కోర్టు నియమించింది.

మోడీ విధానాలతో రెచ్చిపోతున్న పాక్

- ప్రధానిపై రాహుల్ విమర్శల దాడి • స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై వ్యంగ్యాస్త్రాలు • యూపీఏ పదేళ్ల కృషిని మోడీ నెల రోజుల్లోనే ధ్వంసం
- కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు ఎంతో చేసిన మన్మోహన్ సర్కారు



బెంగళూరు: జమ్ము-కాశ్మీర్ విషయంలో పాక్ దుశ్చర్యలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలే కారణమని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. బుధవారం బెంగళూరులో ఇందిర క్యాంటీన్లను ప్రారంభించిన అనంతరం బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు కాశ్మీర్ సమస్య తిట్లతోనో, బుల్లెట్లతోనో పరిష్కారం కాదంటూ ఎర్రకోటపై నుంచి ప్రధాని వ్యాఖ్యానించిన మరుసటి రోజే రాహుల్ మోడీ విమర్శల దాడికి దిగారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి స్థాపన కోసం పదేళ్లు తమ ప్రభుత్వ కష్టపడిందని, కానీ మోడీ ప్రభుత్వం ఒక్క నెలలోనే దాన్ని నాశనం చేసిందన్నారు. మొట్టమొదటి సారి పాకిస్థాన్‌కు రష్యా ఆయుధాలు అమ్ముతున్నదని, మోడీ ప్రభుత్వం స్నేహపూర్వక దేశాలతో అనేక సమస్యలను తీసుకువచ్చిందన్నారు. భారతీయుల ప్రతినిధిగా ఉన్న మోడీ, అసలైన ప్రధానిగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. జమ్ము-కాశ్మీర్‌లో విద్వేషం, ఆగ్రహ వాతావరణానికి మోడీయే కారణమని రాహుల్ ఆరోపించారు. మన్మోహన్‌సింగ్‌తో కలిసి జమ్ము-కాశ్మీర్‌లో శాంతిని స్థాపించేందుకు చిదంబరం, జైరాం రమేష్ వంటి నేతలతో కలిసి కృషిచేశామని, తమ పదేళ్ల కృషిని మోడీ ఒక్క నెలరోజుల్లో వృథా చేశారని రాహుల్ ధ్వజమెత్తారు. 2004 నాటికి వాజ్‌పేయి ప్రభుత్వహయాంలో కాశ్మీర్ అల్లర్లతో అట్టుడికిపోతున్నది. మన్మోహన్ ప్రధాని అయ్యాకపరిస్థితులు చక్కబడ్డాయని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించాం, ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకున్నాం, వేలాది మంది మహిళలు బ్యాంకు లావాదేవీలు నిర్వహింకోగలిగారు. ఇదంతా కాంగ్రెస్ చలవేనని రాహుల్ అన్నారు.


మోడీ ప్రసంగంపై రాహుల్ సెటైర్లు

కాంగ్రెస్ వత్తిడి వల్లే మహారాష్ట్ర, యూపీ రాష్ట్రాల్లో రైతుల రుణాలు మాఫీ చేసిందన్నారు. ప్రధాని దగ్గర చెప్పుకోవడానికి ఏమీ లేదన్నారు. దేశంలో నిరుద్యోగ శాతం గత 8 ఏళ్లలో అత్యధికంగా ఉందని, ఆ విషయాన్ని మోడీ తన ప్రసంగంలో చెప్పలేదన్నారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు, కానీ ఆ అంశాన్ని ప్రస్తావించలేదని విమర్శించారు.

మావాళ్లు భారత్‌లోకి వచ్చారా?

- తమకు సమాచారమే లేదని చైనా బుకాయింపు
- వాస్తవాధీన రేఖ వద్ద శాంతి అవశ్యమని డ్రాగన్ ప్రవచనాలు • లధఖ్ ఘటనపై స్పందనకు జైట్లీ మౌనం • భారత్, చైనాలు ప్రత్యక్షంగా చర్చలు జరపాలి: యూఎస్





న్యూ ఢిల్లీ బీజింగ్: 'అవునా... మావాళ్ళు భారత భూభాగంలోకి వచ్చారా? మాకు అస్సలు సమాచారమే లేదు.' ఇది మంగళవారం భారత్‌లోకి చొచ్చుకొచ్చిన విషయంపై పొగరుబోతు చైనా స్పందన. పైగా చైనా-భారత్ వాస్తవాధీన రేఖ వద్ద శాంతియుత వాతావరణం నెలకొల్పాలంటూ సరికొత్త ప్రవచాలను వల్లిస్తున్న డ్రాగన్ నిస్సిగ్గుగా తమకు లఢఖ్-పన్గాంగ్ సంఘటనపై సమాచారమే లేదంటూ బుధవారం బుకాయించింది. దాడికి విచారం వ్యక్తం చేయాల్సిన చైనా, ఈ విధంగా వ్యాఖ్యానించడంతో తన కపటనీతి పొరుగుదేశాలపై మరోసారి రుద్దేందుకు యత్నించింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (చైనా ఆర్మీ) మంగళవారం లఢఖ్-పన్గాంగ్ వద్దగల భారత భూభాగంలోకి చొరబాటుకు యత్నించి విఫలం కాగా, ఈ ఘటనలో ఇరు దేశాల భద్రతా బలగాలు తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హూ చున్‌యింగ్ ఈ విషయంపై బుధవారం వినూత్నరీతిలో స్పందించారు. ముందుగా మౌనంగా ఉండేందుకు యత్నించిన చున్‌యింగ్, తనకు ఈ ఘటన గురించి ఏమి తెలియదని సమాధానాన్ని దాటవేశారు. వాస్తవాధీన రేఖ వెంట శాంతిని నెలకొల్పేందుకు భారత్‌ను తాము పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ భారత సైన్యానికి విజ్ఞప్తి చేసింది. గొడవలకు చరమగీతం పాడాలని చైనా ఆక్షాంక్షిస్తున్నట్లు వెల్లడించింది. ఇది ఇరు దేశాల బాధ్యతని పేర్కొంది. అయితే, గత కొద్ది రోజులుగా ఇరు దేశాల మధ్య డొక్లామ్ సంబంధించిన విషయంలో ప్రతిష్టంభ నెలకొన్న విషయం తెలిసిందే.

లఢఖ్ ఘటనపై స్పందనకు భారత్ నిరాకరణ

లఢఖ్‌లో జరిగిన సైనికుల ఘర్షణపై స్పందించేందుకు భారత్ నిరాకరించింది. ఈ విషయంపై భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రకటన చేయాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించారు. ఇరు దేశాల భద్రతా బలగాల ఘర్షణపై ఆయన ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. ఇమేవి పెద్ద విషయంకాదని జైట్లీ కొట్టిపారేశారు.

భారత్, చైనా నేరుగా మంతనాలు జరపాలి: యూఎస్

డొక్లామ్ అంశంతో పాటు లఢఖ్ ఘర్షణతో నెలకొన్న ప్రతిష్టంభనకు ఇరు దేశాలు ఫుల్‌స్టాప్ పెట్టాలని అగ్రరాజ్యం అమెరికా అభిప్రాయపడింది. అప్పుడే, ఇరు దేశాల మధ్య ఏర్పడ్డ విబేధాలు తొలగుతాయని ప్రకటించింది. లఢఖ్ వాస్తవాధీన రేఖ వద్ద చైనా బలగాలు భారత సైన్యంపై దాడికి దిగిన నేపథ్యంలో అమెరికా ఈ విధంగా ప్రకటన చేయడం కొంతమేర ప్రాధాన్యత సంతరించుకుంది. బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన రెండు దేశాలు నేరుగా చర్చలు జరిపి దౌత్యసంబంధాలు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చింది.



బహ్రెయిన్ ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బహరేన్ లో ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యములో 71వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగాయి . ఇండియన్ అంబాసిడర్ అలోక్ కుమార్ సిన్హాపిలుపు మేరకు తెలంగాణ జాగృతి బహరేన్ శాఖ సభ్యులు జాగృతి అధ్యక్షులు బర్కుంట బాపురావు (బాబు), గల్ఫ్ దేశాల అధ్యక్షులు చెలం శెట్టి హరి ప్రసాద్ పాల్గొని అందరికి 71వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

ద్వేషం వద్దు... ప్రేమే ముద్దు..

- ఒబామా ట్వీట్‌కు రికార్డుస్థాయి క్రేజ్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష పదవి నుంచి బరాక్ ఒబామా వైదొలగి ఎనిమిది మాసాలు కావస్తున్నా,ఆయన పట్ల జనాదరణ ఏమాత్రం తగ్గలేదు. ఆయన ట్వీట్లకు ఎక్కువ మంది రీట్వీట్ చేయడమే ఇందుకు నిదర్శనం. వర్జీనియా రాష్ట్రంలోని చార్లెట్ విట్ నగరంలో జరిగిన దాడులను ఖండిస్తూ ఆయన చేసిన ట్వీట్‌పై ఎక్కువ మంది స్పందించారు. నల్లసూరీడు నెల్సన్ మండేలా రాసి లాంగ్ వాక్ టు ఫ్రీడమ్ అనే గ్రంథంలోని వాక్యాలను ఆయన తన ట్వీట్‌లో ఉదహరించడమే కాకుండా, మేరీల్యాండ్‌లో 2011లో తీసిన ఫొటోను మొదటి ట్వీట్‌లో పోస్ట్ చేశారు. రకరకాల వర్ణాలతో ఉన్న పిల్లలతో తాను దిగిన ఫొటోను కూడా పోస్టు చేశారు. చర్మం రంగు, నేపథ్యం, మతం పేరుతో ఎదుటి వారిని ద్వేషించడం కోసం ఎవరూ పుట్టలేదు. మనుషుల మధ్య ఉండాల్సింది విద్వేషం కాదని, ప్రేమని బోధిస్తున్న వాక్యాలను మూడు ట్వీట్లుగా పెట్టారు. దీనికి 29 లక్షల పైచిలుకు లైకులు వచ్చాయి. 11 లక్షలకు పైగా రీట్వీట్ చేశారు. ఒబామా ట్వీట్‌కు 45 వేల మందిపైగా జవాబిచ్చారు. ట్విటర్ చరిత్రలో అత్యధిక మంది ఇష్టపడిన ట్వీట్‌గా ఇది రికార్డుకెక్కింది. పాప్ స్టార్ అరియానా గ్రాండే ట్వీట్‌ను ఒబామా ట్వీట్ వెనక్కు నెట్టిందని ట్విటర్ అధికార ప్రతినిధి వెల్లడించారు. మే నెలలో మాంచెస్టర్‌లో మ్యూజిక్ కన్సర్ట్‌పై ఆత్మాహుతి దాడి జరిగినప్పుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ అరియానా గ్రాండే పెట్టిన ట్వీట్‌కు అప్పట్లో అత్యధిక లైకులు వచ్చాయి. దీనిపై 11 లక్షల మందిపైగా రీట్వీట్ చేశారు.45 వేల మంది పైగా జవాబిచ్చారు.

రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో భారీ చోరీ

- ప్రయాణికులకు డ్రగ్స్ ఇచ్చి రూ. 15 లక్షల దోపిడీ


న్యూ ఢిల్లీ: ముంబై-న్యూ ఢిల్లీ మధ్య నడిచే రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో కొందరు గుర్తు తెలియని దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. ఈ దొంగతనంలో సుమారు రూ. 15 లక్షల విలువ చేసే వస్తువులు (బంగారం, వెండి, నగదు) దుండగులు ఎత్తుకెళ్లినట్లు అధికారులు బుధవారం ఉదయం ప్రాథమికంగా నిర్ధారించారు. ముంబై నుంచి నిజాముద్దీన్ (ఢిల్లీలో ఉంది) మధ్య రాజస్థాన్ రాష్ట్రంలోని కోట వద్ద దుండగులు దొంగతనం చేసినట్లు ప్రయాణికులు వెల్లడిస్తున్నారు. అయితే, చోరి రాజస్థాన్‌లో కోటా వద్ద జరిగిందా? లేక ఢిల్లీలోని నిజాముద్దీన్ స్టేషన్‌లో జరిగిందా? అన్న విషయంపై కొంతమేర సంశయం నెలకొంది. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించాల్సి ఉంది. ఎక్స్‌ప్రెస్ రైలులోకి కొందరు దుండగులు ప్రవేశించి డ్రగ్స్ ఇచ్చారని, అనంతరం చోరికి పాల్పడ్డారన్నారు.

ఫెడరలిజానికి కేంద్రం తూట్లు

- మోడీ సర్కార్ తీరుపై ఏచూరి ఆగ్రహం


న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రసంగాన్ని ఆలిండియా రేడియో, ప్రసార భారతిలో ప్రసారం చేయక పోవడం తీవ్ర దుమారాన్ని రేపింది. పైపెచ్చు ప్రసంగంలోని కొన్ని అంశాలను మార్చుకోవాలంటూ ప్రసార భారతి సూచించడం వివాదాన్ని రాజేసింది. ఈ చర్యపై సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య వేడుకలకు ముందే దూరదర్శన్ సీఎం ప్రసంగాన్ని రికార్డు చేసి ప్రసారం చేయకపోగా, ప్రసంగాన్ని మార్చుకోవాలనడం ఇందిరాగాంధీ కాలం నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల కన్నా దారుణమని మండిపడ్డారు.

ప్రపంచ ఓడ యాత్రకు భారత నేవీ అధికారి



ముంబై: ప్రఖ్యాత 'గోల్డెన్ గ్లోబ్ రేస్' సంస్థ నిర్వహించనున్న ప్రపంచ ఓడ యాత్రకు అభిలాష్ టామీ అనే భారత నేవీ అధికారిఎంపికయ్యారు. ఇదివరకు పలు ఓడ యాత్రలో పాల్గొన్న అభిలాష్, ఆసియా ఖండం నుంచి ఆయన ఒక్కరే ఎంపిక కావడం పట్ల భారత నేవీ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత యాభై సంవత్సరాల క్రితం (సరిగ్గా 1968లో) ప్రపంచవ్యాప్తంగా జీజీబీ యాత్రకు తొమ్మిది మందిని ఎంపిక చేసినట్లు సంస్థ నిర్వాహకులు వెల్లడించారు. అయితే, అందులో కేవలం ఒక సభ్యుడు మాత్రమే సముద్ర యానం చేసి యావత్ ప్రపంచాన్ని చుట్టేసి వచ్చారు. మిగతా వారంతా ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొని యాత్రను మధ్యలోనే ఆపేశారు. ఇంకొందరు ఆత్మహత్యకు కూడా పాల్పడ్డారు. ఎన్నో ఒడిదొడుకులు ఉన్నందువల్ల అటువంటి పోటీ మళ్ళీ ఏ సంస్థ నిర్వహించేందుకు సాహసం చేయలేదు. అయితే, ఆ పోటీ జరిపి యాభై సంవత్సరాలైన సందర్భంగా మరోసారి జీజీబీ సంస్థ నిర్వహించాలని నిర్ణయించింది. ఆ జీజీబీ సంస్థ పోటీలో పాల్గొనేందుకు సభ్యులను ఎంపిక చేసింది. అందులో భారత్ తరపున అభిలాష్ ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. పోటీలో భాగంగా పార్టిసిపెంట్స్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 30,000 కిలో మీటర్లు సముద్రయానం చేయాల్సి ఉంటుందని సంస్థ తెలిపింది. ఈ పోటీ 2018 జూన్ 30వ తేదీన ప్రారంభమవుతుందని వెల్లడించారు. యాత్ర హిందూ మహాసముద్రం, ఆస్ట్రేలియా తీర ప్రాంతం, దక్షిణ అమెరికా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం గుండా సాగుతుంది.

కొండచరియలు విరిగిపడి
600 మంది సజీవ సమాధి



ఫ్రీటౌన్ : ఆఫ్రికా దేశం సియోర్రా ప్రకృతి ప్రకోపానికి కకావికలమైంది రాకాసి వరదలతో సియోర్రా రాజధాని ఫ్రీటౌన్ లో 600 మంది ప్రాణాలు కోల్పోగా...వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కొండచరియలు విరిగిపడటంతో ఇంకా 600మంది జాడ తెలియలేదు. దీంతో రంగంలోకి దిగిన సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పిలుపుతో సియోర్రాకు ఆపన్నహస్తం అందించేందుకు ప్రపంచ దేశాలు ముందుకువచ్చాయి. సియోర్రా బాధితులను ఆదుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ ప్రకటించింది. బాధితులకు అత్యావసరమైన ఆహార పదార్థాలు, బట్టలు సరఫరా చేసేందుకు ఐక్యరాజ్య సమితి ఏర్పాట్లు చేసింది. రాకాసి వరదలతో తుడిచిపెట్టుకుపోయిన తమ దేశాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సియోర్రా అధ్యక్షుడు ఎర్నెస్ట్ బాయ్ కొరోమా ప్రపంచదేశాలను అర్థించారు. వరదల కారణంగా ఫ్రీటౌన్‌లో 3000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.



లంక అభిమానులతో విరాట్, అనుష్క

కాండీ: లంకపై టెస్టు సిరీస్‌లో భారత జట్టు తిరుగులేని విజయాలు సాధించిన తర్వాత విరామాన్ని కోహ్లి బృందం తమదైన శైలిలో గడుపుతోంది. మంగళవారం నాడు ఓ హోటల్‌లో విరాట్ తన స్నేహితురాలు అనుష్కతో కలిసి లంక అభిమానులతో సందడి చేశాడు. వీరితో పాటు కోచ్ రవిశాస్త్రి కూడా ఉన్నాడు. అభిమానులు ఈ ముగ్గురితో కలిసి ఫొటోలు దిగారు. ఈ ఫొటోలను విరాట్ ఫ్యాన్ క్లబ్ సోషల్ మీడియాలో పెట్టింది.

వాళ్లకు చుక్కలు చూపిస్తా..



కాండీ: లంక అంటేనే రెచ్చిపోయే భారత వన్డే జట్టు ఓపెనర్ రోహిత్ శర్మ రానున్న వన్డేల్లో వారికి మరోసారి చుక్కలు చూపిస్తానని అన్నాడు. కోల్‌కతలో 2014లో జరిగిన వన్డేలో శ్రీలంకపై చెలరేగి 264 పరుగుల ప్రపంచ రికార్డు స్కోరు సాధించిన సంగతి ఇంకా లంక ఆటగాళ్ల మది నుంచి చెరిగిపోయి ఉండదు. వారిపై ఆ రికార్డును కొనసాగించాలని రోహిత్ కృతనిశ్చయంతో ఉన్నాడు. లంకకు పీడకలగా మిగులుతానని వైస్ కెప్టెన్ రోహిత్ అంటున్నాడు. గాయం నుంచి కోలుకుని తిరిగి ఆటలోకి అడుగుపెట్టిన రోహిత్‌కు ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడానికి లంక కంటే మంచి ప్రత్యర్థి ఉండరు. ''నన్ను వైస్ కెప్టెన్‌గా నియమించడం గౌరవంగా భావిస్తున్నాను. పదేళ్ల క్రితం భారత్ తరపున ఆడాలనుకునే వాడిని. దాని గురించి ఇప్పుడు ఎక్కువగా ఆలోచించడం లేదు. ఈ మధురక్షణాలను ఆస్వాదిస్తున్నాను. గత కొన్నేళ్లు అద్భుతంగా సాగుతున్నాయి. అదే ఒరవడిని కొనసాగించాలనుకుంటున్నాను'' అని చెప్పాడు.

అద్భుతమైన సీజన్‌తో పాటు ఐపీఎల్‌లో ముంబయికి మూడో టైటిల్ గెలిపించి పెట్టిన రోహిత్‌ను సెలెక్టర్లు కోహ్లి డిప్యూటీగా నియమించారు. ''వైఎస్ కెప్టెన్ అయినా నాలో ఎలాంటి మార్పు లేదు. అక్కడ ఐపీఎల్‌లో కెప్టెన్‌ను. ఇక్కడ తెరవెనుక పాత్ర పోషించాలి. ఐపీఎల్‌లో నేనే ముందుంటాను'' అని రోహిత్ అన్నాడు.



ప్రపంచకప్‌కు జట్టు ఎంపికలో ఫిట్‌నెస్‌కే తొలి ప్రాధాన్యమని భారత జట్టు చీఫ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. 2019 ప్రపంచకప్ బరిలో అత్యుత్తమ ఫీల్డింగ్ జట్టును దించాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పాడు. ఫిట్‌నెస్ ఉన్నవాళ్లే జట్టులోకి ఎంపికవుతారని, అలాంటి వాళ్లే ముందుకు దూసుకుపోగలుగుతారని అన్నాడు. ప్రస్తుతానికి ఫిట్‌నెస్‌కే ప్రాధాన్యమని విస్పష్టంగా చెప్పాడు. జట్టు అన్ని అంశాల్లోనే సరిగా ఉండేట్టు చూడడం కోచ్ బాధ్యత అన్నాడు. మైదానంలో అత్యుత్తమ ఫలితాలివ్వడం కెప్టెన్ విధి అని చెప్పాడు. కెప్టెనే జట్టును ముందుండి నడిపించేది. ఇతర విషయాలకు మితిమీరిన ప్రాధాన్యం ఇవ్వడం అనవసరమన్నాడు. రవిశాస్త్రి ఇంకా ఏమన్నాడంటే..

ఫిట్‌నెస్ ఉంటేనే...

• ...ప్రపంచకప్‌కు వస్తారు • అత్యుత్తమ ఫీల్డింగ్ జట్టుతో వెళ్తాం

ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగుతాం. ఐతే టెస్టుల్లో కూడా అద్భుత ఫలితాలు సాధించాల్సిందే. ఇపుడు జట్టు ముందు రెండు లక్ష్యాలున్నాయి. ఈ రెండు లక్ష్యాల విషయంలోనూ ఆటగాళ్లలో ఒకే విధమైన ఉత్సాహం, జోరు ఉండాలి. రెండు లక్ష్యాల సాధన కోసం భిన్నమైన స్థాయిల్లో సమాయత్తం కావాలి. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మాదిరిగా అత్యుత్తమ టెస్టు క్రికెట్ ఆడుతూ, ఇతర ఫార్మాట్లలోనూ మెరుగ్గా రాణించాలి. ప్రతి నాలుగేళ్లకు ప్రపంచకప్ వస్తుంది. అభిమానుల ఆశల్ని దృష్టిలో ఉంచుకొని దాని ప్రాధాన్యతను అర్థంచేసుకున్నాం. ఐతే జట్టుకు అసలైన పరీక్ష టెస్టు క్రికెట్‌లోనే ఎదురవుతుంది. రానున్న ఏడాదిలో టీమ్‌ఇండియా ఎన్నో టెస్టులు ఆడబోతోంది.

క్రమశిక్షణే కారణం: జట్టులో తిరుగులేని క్రమశిక్షణ ఉండబట్టే లంకలో తొలిసారి క్లీన్‌స్వీప్ చేయగలిగారు. రెండో టెస్టులో పాండ్య ఒక్కడే రెండో నో బాల్స్ వేశాడు. మూడో మ్యాచ్‌లో షమి ఒకే ఒక నోబాల్ విసిరాడు. ఇవి మినహా ఎక్కడా తప్పులు చేయలేదు. కానీ రెండు మూడు క్యాచ్‌లు విడిచిపెట్టారు. అక్కడే మెరుగుపడాలి. క్యాచ్‌లు జారవిడిచే అలవాటును విడిచిపెట్టాలి. అందుకు తీవ్రంగా ప్రాక్టీసు చేయాలి.

కుర్రాళ్లలో తిరుగులేని ప్రతిభ: జట్టులోని కుర్రాళ్లు ఫీల్డింగ్ కోచ్ భరత్ అరుణ్‌కు చాలా కాలం నుంచి తెలుసు. కుల్‌దీప్‌ను అండర్ 16 స్థాయి నుంచి భరత్ గమనిస్తున్నాడు. మరికొంత మంది కుర్రాళ్ల గురించి కూడా అతనికి బాగా తెలుసు. దీనివల్ల చాలా ఉపయోగాలున్నాయి. కుల్‌దీప్, బుమ్రా, అక్షర్‌లలో ప్రతిభకు కొదవలేదు. వీరంతా అరుణ్‌తో కలిసి పనిచేసిన వాళ్లే.

పాండ్య తేడా చూపించాడు: హార్దిక్ పాండ్య బంతితో, బ్యాట్‌తో తన ప్రత్యేకత చాటాడు. అతనింకా టెస్టులకు కొత్తే. కానీ తాను ఎంత త్వరగా నేర్చుకుంటాడో చెప్పాడు. కోహ్లి చెప్పినట్టు లంకతో సిరీస్‌లో దొరికిన ఆణిముత్యం పాండ్య. ఇద్దరే పేసర్లను తీసుకున్నపుడు పాండ్య జట్టులో సమతూకం తీసుకురాగలడు. షమి, యాదవ్ నిర్విరామంగా బౌలింగ్ చేస్తున్నారు. పేస్‌కు అనుకూలించని పిచ్‌పై తీవ్రంగా శ్రమిస్తున్నారు. 145 కిలోమీటర్ల వేగం తగ్గకుండా బౌలింగ్ చేస్తున్నారు.

ఇది విరాట్ జట్టు: నేను ఎప్పుడూ చెప్పేది ఇదే. విరాట్ బాధ్యతలు తీసుకోకముందు అది ధోనీసేన. అతను కొందరు కుర్రాళ్లను తీర్చిదిద్దాడు. వారిపుడు రాణిస్తున్నారు. జట్టుకు నాయకుడు కెప్టెనే. దానికి కొనసాగింపుగా కోచ్ పాత్ర ఉంటుంది. జట్టు అన్ని అంశాల్లోనే సరిగా ఉండేట్టు చూడడం కోచ్ బాధ్యత. మైదానంలో అత్యుత్తమ ఫలితాలివ్వడం కెప్టెన్ విధి. గతంలో పని చేసినపుడు కూడా ఇదే సూత్రాన్ని పాటించాను. కానీ నేను కాని మరొకరు కాని ఇంతకన్నా చేసేది ఏమీ ఉండదు. కెప్టెనే జట్టును ముందుండి నడిపించేది. ఇతర విషయాలకు మితిమీరిన ప్రాధాన్యం ఇవ్వడం అనవసరం. ఆటగాళ్ల మధ్య విశ్వాసం, నమ్మకం ఉండేట్టు చూడడం నా బాధ్యత.

సాహా అద్భుతం: కీపింగ్, బ్యాటింగ్, క్యాచింగ్‌లలో సాహా అద్భుత ప్రదర్శన ఇస్తున్నాడు. కొన్నేళ్లుగా అతను దేశవాళీ క్రికెట్లో నిలకడగా రాణిస్తున్నాడు. అతను తీవ్రంగా శ్రమిస్తాడు. అతనిలో విశ్వాసం మెండు. టెస్టుల్లో ధోని లోటును తీరుస్తున్నాడు. ధోనీ నీడనుంచి బాగా ఎదిగాడు. లంకతో సిరీస్‌లో ఇలాంటి పిచ్‌పై అతని కీపింగ్‌ను చూస్తే ప్రపంచంలో అతనే అత్యుత్తమ కీపర్ అనాలి.

జట్టులోకి థిసారా, మిలింద

• లంక కెప్టెన్‌గా ఉపుల్ తరంగ

కొలంబో: భారత్‌తో జరిగే ఐదు వన్డేల సిరీస్ కోసం లంక జట్టు ఆల్‌రౌండర్లు థిసారా పెరెరా, మిలింద సిరివర్ధనలకు మళ్లీ పిలుపునిచ్చింది. టెస్టుల్లో ఆడిన ఎడమ చేతివాటం స్పిన్నర్ మిలింద పుష్పకుమార, ఎడమచేతి వాటం సీమర్ విశ్వ ఫెర్నాండోలను కూడా వన్డే జట్టులోకి తీసుకున్నారు. వీరిద్దరు ఇంతవరకు ఒక్క వన్డే కూడా ఆడలేదు. జట్టుకు ఉపుల్ తరంగ సారథ్యం వహిస్తాడు. గాయం కారణంగా పేసర్ నువాన్ ప్రదీప్, అసెలె గుణరత్నే జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. అభిమానులు జట్టుకు మద్దతివ్వాలని కెప్టెన్ తరంగ కోరాడు. ''ప్రతి జట్టుకు కష్టకాలం ఉంటుంది. ఎంత గొప్ప దేశమైనా ఎప్పుడో ఒకపుడు అన్ని జట్లకు ఈ అనుభవం తప్పదు. జట్టు ఆత్మవిశ్వాసం ఇనుమడించాలంటే అభిమానుల మద్దతు చాలా అవసరం'' అని తరంగ అన్నాడు. ''మేం దేశం కోసం ఆడతాం. దేశానికి, దేశ ప్రజలకు గౌరవం తేవడమే మా లక్ష్యం. అందుకే మాకు మద్దతివ్వాలని అభిమానుల్ని కోరుతున్నాను'' అని చెప్పాడు. వన్డే సిరీస్ 20న ఆరంభమవుతుంది.


మిలింద


థిసారా

జట్టు: ఉపుల్ తరంగ (కెప్టెన్), ఏంజెలో మాథ్యూస్, నిరోషన్ డిక్వెల, గుణతిలక, కుశాల్ మెండిస్, చమర కపుగెదర, మిలింద సిరివర్ధన, మిలింద పుష్పకుమార, అకిల ధనంజయ, లక్షన్ సందకన్, థిసారా పెరెరా, వనిందు హసరంగ, లసిత్ మలింగ, చమీర, విశ్వ ఫెర్నాండో.



బంతి తలకు తగిలి క్లబ్ క్రికెటర్ దుర్మరణం

లాహోర్: క్రికెట్లో మరో విషాదకర సంఘటన. బ్యాటింగ్ చేస్తుండగా బంతికి తలకు తగిలి పాకిస్థాన్‌లో ఓ క్లబ్ క్రికెటర్ దుర్మరణం పాలయ్యాడు. జుబైర్ అహ్మద్‌సోమవారం ఖైబర్ ఫక్తున్‌ఖవా రాష్ట్రంలోని మర్దన్ జిల్లాలో ఓ క్లబ్ మ్యాచ్‌లో ఆడుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. జుబైర్ ఫకర్ జమాన్ అకాడమీ ఆటగాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతను తలకు హెల్మెట్ ధరించలేదని తెలిసింది. జుబైర్ మృతికి ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డీన్‌జోన్స్ ట్వీటర్లో సంతాపం వ్యక్తంచేశాడు.

మైదానంలో మర్డర్లు..

జెంటిల్మన్ గేమ్‌గా పేరున్న క్రికెట్లో జుబైర్ ఘటన వంటి విషాదాలు గతంలోనూ చోటు చేసుకున్నాయి. భారత ఆటగాళ్లు రమణ్ లాంబా, అంకిత్ కేసరి సైతం మైదానంలో చోటు చేసుకున్న దుర్ఘటన వల్లే ప్రాణాలు కోల్పోయారు.

1998లో 38 ఏళ్ల లాంబా ఢాకాలో ఓ క్లబ్ తరఫున మ్యాచ్ ఆడుతుండగా బంతి తలకు బలంగా తగిలి మైదానంలోనే కుప్పకూలిపోయాడు. వికెట్‌కు దగ్గరగా ఫీల్డింగ్ చేస్తున్న లాంబా తలకు మెహ్రాబ్ హుస్సేన్ కొట్టిన బంతి బలంగా తాకింది. లాంబాను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు కోమాలో ఉన్న అతను మెదడుకు తీవ్ర గాయాల కారణంగా తుది శ్వాస విడిచాడు.


లాంబా

అంకిత్ కేసరి (2015): 20 ఏళ్ల అంకిత్ కేసరి దురదృష్టం వశాత్తు మైదానంలో తగిలిన గాయంతో అకాలమరణం పాలయ్యాడు. కోల్‌కత సాల్ట్‌లేక్ మైదానంలో సహచరుడు సౌరభ్ మండల్‌తో అనూహ్యంగా ఢీకొనడంతో తలకు బలమైన గాయం తగిలి ఆసుపత్రి పాలయ్యాడు. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఓడాడు. గుండె పోటుతో తుది శ్వాస విడిచాడు.


అంకిత్

ఫిల్ హ్యూస్ (2014): ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ 25 ఏళ్ల ఫిల్ హ్యూస్ కూడా బంతి తలకు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. ఆసీస్ స్థానిక జట్ల మ్యాచ్లో ఓ బౌలర్ వేసిన ప్రమాదకర బౌన్సర్ తలకు బలంగా తాకడంతో అతని కపాలం పగిలింది. ఫిల్‌కు రెండు రోజుల పాటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేసినప్పటికీ వైద్యులు అతణ్ని బతికించలేకపోయారు.


హ్యూస్

డారెన్ రాండల్ (2013): దక్షిణాఫ్రికాకు బ్యాట్స్‌మన్ రాండల్ దేశవాళీ మ్యాచ్‌లో బంతిని పుల్ చేయబోయి ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. బంతి తలకు తగలండతో 32 ఏళ్ల రాండల్ అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించినా అప్పటికే ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు నిర్ధరించారు.

అల్కిన్ జెన్కిన్స్ (2009): మైదానంలో సంభవించిన మరో విషాదకర సంఘటనలో 72 ఏళ్ల ఇంగ్లిష్ అంపైర్ ప్రాణాలు విడిచాడు. ఫీల్డర్ విసిరిన బంతి తగలడంతో ఆయనను విమానంలో ఆసుపత్రికి తరలించినప్పటికీ కొద్ది సేపట్లోనే తుది శ్వాస విడిచాడు.

జార్జ్‌సమ్మర్స్ (1870): క్రికెట్ మైదానంలో తొలిసారి విషాదకర సంఘటన 1870లో చోటుచేసుకుంది. ఆ సంఘటనలో 25 ఏళ్ల ఇంగ్లిష్ బ్యాట్స్‌మన్ సమ్మర్స్ ప్రాణాలు కోల్పోయాడు. నాటింగ్‌హామ్ తరపున బ్యాటింగ్ చేస్తున్న సమ్మర్స్ తలకు బౌలర్ జాన్ ప్లట్ వేసిన షార్ట్‌పిచ్ బంతి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ఆ ఘటన తర్వాత అతను కోలుకుని రైలులో తిరిగి వెళ్లిపోయాడు. కానీ గాయం తిరగదోడి నాలుగు రోజుల తర్వాత తుది శ్వాస విడిచాడు.



ఆనంద్, కాస్పరోవ్ గేమ్ డ్రా

సెయింట్ లూయిస్ (యుఎస్): రిటైర్మెంట్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ చెస్‌లోకి అడుగుపెట్టిన మాజీ ప్రపంచ ఛాంపియన్ గారీ కాస్పరోవ్ (రష్యా)తో ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ టోర్నీలో విశ్వనాథన్ ఆనంద్ గేమ్ డ్రాగా ముగిసింది. చెస్ అభిమానుల్లో ఎనలేని ఆసక్తిని రేకెత్తించిన ఈ గేమ్‌ను ఆనంద్ డ్రా చేయగలిగాడు. ర్యాపిడ్ చెస్‌లో ఓ రౌండ్లో విజయం సాధించిన ఆనంద్ ఆరో రౌండ్‌ను కాస్పరోవ్‌తో డ్రా చేసుకున్నాడు. అంతకుముందు కాస్పరోవ్ తొలి ఓటమిని చవిచూశాడు. మొదటి రోజు మూడు డ్రాలతో గట్టెక్కిన కాస్పరోవ్.. రష్యాకే చెందిన ఇయాన్ నెపొమ్నియాట్షి చేతిలో ఓడాడు.

ఖన్నా, అమితాబ్‌లను తప్పించండి

న్యూఢిల్లీ: లోథా కమిటీ సంస్కరణ లకు అనుగుణంగా పని చేయని అధ్యక్షుడు సీకే ఖన్నా, కార్యదర్శి అమితాబ్ చౌదరి సహా బీసీసీఐ కార్యవర్గ సభ్యులను తొలగించాలని సుప్రీంకోర్టును బోర్డు పరిపాలక కమిటీ (సీఓఏ) కోరింది. ఈ మేరకు కమిటీ ఐదో స్టేటస్ నివేదిను సుప్రీంకు సమర్పించింది. కోశాధికారి అనిరుధ్ చౌదరిని కూడా తొలగించాలని సీనియర్ క్రికెటర్ డయానా ఎడుల్జీ, వినోద్ రాయ్‌లతో కూడిన కమిటీ ఆ నివేదికలో విన్నవించింది. ఎన్నికలు అయ్యేంతవరకు పరిపాలన, నిర్వహణను సీఈఓ రాహుల్ జోహ్రి నేతృత్వంలోని ప్రొఫెషనల్ బృందానికి అప్పగించాలని వారు కోరారు. లోథా సంస్కరణలను అమలు చేయడంలో విఫలమైన అధ్యక్షుడు అనురాగ్ ఠాకుర్, కార్యదర్శి అజయ్ షిర్కేలను తొలగించినట్లే ఖన్నా, అమితాబ్, అనిరుధ్‌లను తప్పించాలన్నారు.



స్టీలర్స్ 25.. తలైవాస్ 25

• టైటాన్స్‌కు పరాజయ పరంపర

అహ్మదాబాద్: ప్రొ కబడ్డీ అంతర్ జోనల్ పోరులో హర్యానా స్టీలర్స్, తమిళ్ తలైవాస్ మ్యాచ్ టైగా ముగిసింది. బుధవారం హోరాహోరీగా సాగిన ఈ పోరులో రెండు జట్లూ 25-25 స్కోరుతో నిలిచాయి. ఫామ్ పుణికిపుచ్చుకున్న తలైవాస్ గెలుపును కైవసం చేసుకునేట్టే కనిపించింది. ప్రపంజన్ తలైవాస్‌కు ఏడు ర్యాపిడ్ పాయింట్లు సాధించిపెట్టగా.. సురేందర్ నాడా కూడా హర్యానాకు ఏడు పాయింట్లు స్కోర్ చేశాడు. తొలి అర్థం ముగిసేసరికి తలైవాస్ 17-14 ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్థంలో పోరు మరింత హోరాహోరీగా సాగింది. రెండు జట్లు సమంగా స్కోరు చేస్తూ వెళ్లాయి. మ్యాచ్ మొత్తం తలైవాస్ కొద్దిపాటి ఆధిక్యాన్ని కొనసాగించినా.. చివర్లో స్టీలర్స్ పుంజుకుని ఓ దశలో 22-22తో సమంగా నిలిచింది. ఆట మరో రెండు నిమిషాల్లో ముగుస్తుందనగా ఆశిష్ స్టీలర్స్‌ను 25-24తో ఆధిక్యంలో నిలిపాడు. చివరి నిమిషంలో డాంగ్ జియోన్ స్కోరు చేసి తలైవాస్‌ను 25-25తో నిలిపాడు. దీంతో మ్యాచ్ టైగా ముగిసింది. మరో వైపు తెలుగు టైటాన్స్ పరాజయ పరంపర కొనసాగుతోంది. గుజరాత్ ఫార్చ్యూన్స్ చేతిలో 19-29 తేడాతో ఓటమి చవిచూసింది. టైటాన్స్‌కిది ఆరో పరాజయం. ఎనిమిది మ్యాచ్‌లాడిన టైటాన్స్ ఓ గెలుపు, ఓ డ్రా, ఆరు పరాజయాలతో 12 పాయింట్లతో జోన్‌లో నాలుగో స్థానంలో నిలిచింది.

ఐదో వన్డేలో భారత్ యూత్ గెలుపు

టాంటన్ (ఇంగ్లాండ్): ఇంగ్లాండ్ యూత్ జట్టుతో వన్డే సిరీస్‌లో భారత యువ జట్టు మరో విజయాన్ని నమోదు చేసింది. బుధవారం జరిగిన ఐదో వన్డేలో భారత్ ఒక వికెట్ తేడాతో గెలిచింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ యూత్ 9 వికెట్లకు 222 పరుగులు చేసింది. బ్రూక్ ఒక్కడే 49 పరుగులతో రాణించాడు. తక్కిన బ్యాట్స్‌మెన్ పెద్దగా పరుగులు చేయలేదు. భారత బౌలర్లలో చచర్ 63 పరుగులిచ్చి నాలుగు వికెట్లు దక్కించుకున్నాడు. తర్వాత భారత్ 49.2 ఓవర్లలో 9 వికెట్లకు 226 పరుగులు చేసి జయకేతనం ఎగురవేసింది. షా (52) అర్థసెంచరీ సాధించగా, దేశాయ్ 44 పరుగులు చేశాడు.

Printed & Published by MOOTHA GOUTAM on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.